అహల్యాబాయి

చిలకమర్తి లక్ష్మీనరసింహముగారిచే

రచింపఁబడినది.



ప్రకాశకులు:

కొండపల్లి వీరవెంకయ్యా అండ్ సన్సు.

శ్రీ సత్యనారాయణ బుక్ డిపో,

రాజమండ్రి.

[వెల రు. 1-0-0

నవలలు

	రూ	అ
బంగారు భరిణె 1 భా	1	0
డిటో 2 ,,	1	0
ఘుడి గాడి 1 భా	1	0
డిటో 2 ,,	1	0
శిరఃమాశ్ర 1 భా	1	0
డిటో 2 ,,	1	0
డిటో 3 ,,	1	0
మంత్రదగ్ధ 1 భా	1	0
డిటో 2 ,,	1	0
యమదూత	1	0
భయంకర నాగపిశాచి	0	12
ప్రతాపదౌర్జన్యము	0	12
పరిశోధన	0	12
అర్ధరాత్రిపువింత 3 హత్యలు	1	0
దురాశ 1 భా	1	0
డిటో 2 ,,	1	0
దొంగల నాయకుడు 1 భా	1	0
మోహపిశాచము 1 ,,	0	12
డిటో 2 ,,	0	12
కాలసర్పము 1 ,,	[illegible]	12
డిటో 2 ,,	0	12
విషవ్యాపారము	1	0
తల్లావఝ్ఝుల శివశంకర శాస్త్రిగారి చారిత్రాత్మక నవలలు.		
తేజఃసింగు	1	0
రఘునాథజీ	1	0
రాజద్రోహి	1	0
పలభ్రలరాణి	1	0
కొవ్వలి లక్ష్మీనరసింహారావుగారి నవలలు.		
కనుసుకావాలి	0	6
ఫ్లవర్ గరల్	0	6
సంసారనౌక	0	6

నెం 2 లిక్కుటుపాత్ర	
వెయ్యినాటుపదహార్లు	[illegible]
మాఆవిడ	0
బ్రతుకుబరువు	0
పెంకిపిల్ల	0
అనాథశరణాలయము	0
డాక్టరామ్	0
ఏదితప్పు?	0
బర్మాలేడి	0
కన్యాశుల్కము	0
లక్ష్మీభావు	0
జాలీబాడి	0
టాకీయాక్టరు	0
మేజువాణి	0
ఆడబడుచు	0
అమ్మాజి	0
నాబావ	0
మాటనరసము	0
దేశసేవ	0
నాస్నేహము	0
గళ్ళచీర	0
సవతిపోరు	0
గంగ	0
యామున	0
సరస్వతి	0
ఇంతి	0
చామంతి	0
పూబంతి	0
హరిదాసి	0
ఆరాధన	0
పంతులమ్మ	0
రాత్రిరాణి	0

శ్రీ సత్యనారాయణ బుక్ డిపో, రాజమండ్రి.

అహల్యాబాయి



[1898 సం॥రమున చింతామణీ ప్రథమబహుమానము నందినది]

చిలకమర్తి లక్ష్మీనరసింహముగారిచే

రచియింపబడినది





పబ్లిషర్సు :

కొండపల్లి వీరవెంకయ్య అండ్ సన్సు

శ్రీ సత్యనారాయణ బుక్ డిపో

రాజమండ్రి

వెల 1—0—0

రాజమండ్రి
శ్రీ కొండపల్లి ముద్రాక్షరశాలయందు
ముద్రింపబడినది

అహల్యాబాయి



మొదటి ప్రకరణము

మహారాష్ట్రదేశమునకుఁ గస్తూరితిలకమువలె నలరు శ్రీ పునహా నగరము భయంకరశాసనుం డగు శ్రీ పీష్వామాధవరాయుని పాలనమునం దుండుటచేఁ జోరకిరాతభీతి లేక యా నగరవాసులందఱు హాయిగా గుండెలపైఁ జేతులు వైచికొని నిద్రించుచుండిరి.

ఆహాహా! రాత్రి సకలజంతుసంతతికి నపారనిద్రాసుఖము నొసంగు మహోపకారిణి యయ్యు మదప్రవేశితులకును, విచారవివశులకును, పాపకర్ములకును గంటికిఁ గూర్కు రానీయక నాలుగుజాముల కాలమును నపకారిణియై యుండును గదా! అయినను సర్వోపకారమ్ములను దనకడుపున నిడుకొని కన్నతల్లివలెఁ గాపాడునట్టిది రాత్రియే గనుక దురాచారులకే గాక మహాత్ములకుఁ గూడ నది యుపకారి యగును. ఆనాఁటిరాత్రి నగర మంతయుఁ గాలపురుషుఁడు వైచినసమ్మోహనాస్త్రములచేత బద్ధమై పరవశత్వంబు నొందెనేమో యనునట్లు ప్రాణంబులు పరమేశ్వరునకును, నర్థంబులు రాజసేవకులకును, సంరక్షణార్థ మప్పగించి నిద్రించుచుండెను. వేయికన్నులతో సర్వేశ్వరుండు రక్షింపఁ దమపని యేమున్నదనియో, నియమితకార్యంబుల మఱచిరో, యవిలంఘనీయ మగు నిద్రాదేవి కెదురాడ నేరకయో, రాజభటులుఁ గూడ నక్కడక్కడ నిద్రించుచుండిరి. తమపనియం దత్యంతశ్రద్ధాళువులు కొందఱు భటులు గస్తీ తిరుగుచు నడుమనడుమ నిద్రవచ్చినప్పుడు స్తంభమునకో గోడకో చేరఁబడి కునికిపాట్లు పడుచు

పట్టిన్టు బాధేయు చుండెను. ఉన్మాదమును గలిగించును ఆన్నియు నొకటి నొకటి నొకటి క్రమముగ వాడిపోయెను. ఆ రాత్రి యొక బాలిక నీకమూలు పెట్టినది మొదలు కొలువులూ తమ పెంటితలుపుల దెఱచుచు మూయుచు పాటివారికి దండ ప్రయోగమ్ము చాటువారల కగపడు నట్లు తొంగితొంగి చూచుచుండెను. జాము రాత్రి యైనంతరువాత నొకమూ అల్లు మూడి శిక్షలోనికి నా వలె నని సూక్ష్మముతో నడు గిచి నిద్రలు బాలవారి లాచానే సేకు చుండెను. అందుచేత నామె చొగున లోనికింజని తలుపు మూసెను. మతిరెండుసారు లల్లు గృహము వెడలి పోవ ప్రయత్నించెను. నొకమూరు తల్లి మేల్కని యామె స్థితిని గూర్చి పరీక్షించి యామెను బంధకొరగ జేసెను. రెండవమారు తన చిన్నతమ్ముడు నిద్రలో దుస్స్వప్నము గని యేడ్చుటచే నాతని నూఱడింపవలసి వచ్చెను. రెండుజాముల రాత్రి యైనవెనుక ద్వారము వెడలి యాసుందరి వచ్చువప్పటికి దనకెదురుగ నరుగుపై నిద్రించు రాజభటుడు: "పోకు పోకు జాగ్రత్త" యని పలువరించెను. రహస్య కృత్యములు జేయువారు ప్రపంచమునందలి యున్నియుశబ్దములు దమ విషయమే యనుకొందురు గాన నామె యామాటలకు వెఱచి యిలు వెడల సాహసింప దయ్యెను. తుద కీకష్ట రేయియంతయు నిదుర లేకయే నిష్కారణముగా శ్రమపడి యింకను దనకు దగుసమయము లభింప దనుకొనుచుండ జాముకోడి 'కొక్కొరో' యని కూసి యామెకు మఱింత విచారమును గలిగించెను. అయినను నామె తనప్రయత్నమును మానక కడపటిసారి తలుపుదెఱచి చూడ వీధి నిర్మానుష్యమైయుండెను. ఇంట నందఱు దెల్లవాఱుజాముని వీచు మందమారుతములు తమ్ము సోకుటచే గాఢనిద్రం జెందుచుండిరి. అది తగినయదనని మది నెంచి యాసుందరి మార్గ మెఱుగుటకు దన రెండుకన్నులందక్క తక్కిన శరీరాంగములనెల్లగప్పు మేలిముసుంగు ధరించుకొని గృహావర

ణముదాఁటి యూరావలఁబడి రెండుకోసుల ప్రక్కలనుండుచుండినట్లు తనగమ నంబు నతివేగమై యుండునట్లు నడచి తాను నిర్ణయించుకొనిన స్థానమునకుం జనుచుండెను. అప్పుడు చీఁకటి పూర్ణముగ నున్నను నాకాశ మను పాలవెల్లిపై విలాసార్థము గట్టిన పానకపుబుడ్డివలెఁ దోఁచిన వేఁగుఁజుక్క మినుకుమినుకు మను వెలుతురు నిచ్చుటచేతను ఛాళధళ్య మగు మేలిమినుఁగు తన మొలబంగారుపటచేతను నామె కీరములు, కలకల శాంతము సాగుచుండెను. ఇట్లు కొంతదూర మాయింతి నడచినపిదప నెవ్వరో మనుష్య సంచారము వచ్చుచుండు టచేఁ గొంతతడ వొక తుప్పమాటుఁ గూరుచుండి మరలఁ దన ప్రయా ణము సాగించెఁ గొంత నడచి నాలుగుసందుల మొగగ్గల దన గమ్య స్థానమునకు దారి యెఱుంగక నిలుచుండెను. అప్పుడు తనయుం దిరువది యైదు సంవత్సరముల యీడు గల మనుష్యుఁడు నడచిపోవుటఁ జూచి రెంటరిగ దీర్ఘాలోచన మొనర్చుచు శిరమున వెల్లపాగయు, వెల్ల దేహమునఁ దెల్లయంగరఖాయును దాల్చి మెల్లఁగాఁ బోవు నొక లేఁబ్రా యపువానిఁ గనుంగొని చకచక వాని వైపునకు నడచి చల్లఁగ వాని వీఁపునఁ జేయివైచెను. అడిగినకు నిర్జనమ్ము మగు వీధిని బోవు నీ పురుషుఁ డీ చల్లని హస్తస్పర్శముచే నులికిపడి వెనుగిచూచి యెదుట నబ్బురపాటుంగున నుసలు చెలుంగు తెఱంగున మెఱుగునగవం జూచి యాశ్చర్యపడి యామెతోఁ మెల్లఁగ, "నీ వెవ్వరిదానవు నాతో నేమి పనియున్నది?" యని యడిగెను. ఆమెయు మృదూక్తులతో, "నా పేరెందుకు? భవానీదేవి దేవాలయమునకు దారి నీ వెఱిఁగినచోఁ జెప్పుము, నేనటకుఁ బోవలయు"నని ప్రత్యుత్తర మొసంగ నాతఁడు "నీయెదుట నాచెట్లచాటున నొక మేడయున్నది. ఆమేడ కావలిదే భవానీదేవాలయ"మని చెప్పి, యట్టిసమయంబునఁ జీఁకటియని శంకిం పక, దురాచారులకు వెఱవక, కావలివాండ్రకు జంకక యతి సాహస

ముత్తో నొంటరిగఁ బనులను సేయుచున్న యామెను నొకనాఁడు నొప్పి కొనుచు నాయెదుటఁ గన్నులు నిగిడ్చి నిలువఁబడెను. ఆమాటలు వినఁ బడినతోడనే యున్నంతలంత యాదేవళమునందుండి నడచుచుండెను. అనుచుండి యాలయమునకు ఈశ్వరినిమిత్త మేకవిధముగ నచ్చుచున్నదో తెలియఁ గోరి మనతెలివరి యామె వెంటబడి యామెచేఁ గనుఁగొనఁ బడకుండ నడచుచుండెను. ఆమె యాలయమునఁ జేరి మహాసియున్న కవాటములు గుడిలోఁ ద్రోసి లోనికిఁ జని జేగంటమ్రోగ గుడిలోఁ బ్రవే శించి దుద్దరుండనాయ నిలిచెను. గర్భాలయమునఁ బ్రతిమ యచ్చట మూర్తియై యుండెను. నామె మహాత్మ్యము నెరిఁగి నొకసారి నేల సాష్టాంగ నమస్కారము నొనర్చి తనమొగము మీఁదకు గన్నులెత్తి మోడ్చి కొంచెము సేపు వెక్కి వెక్కి యేడువసాగెను. ఈవిధముగ వెంటవచ్చిన యాబ్రాహ్మ ణుఁడు బాలికస్థితిఁ దొంటి కంటె నక్కజముగ తెల్లబోయి యామెను జూచుచు నొకమూల నామెచే లక్షింపఁబడకుండ దాఁగియుండెను. ఊరడించువారు లేనందున దుఃఖము వెంటనే యుపశమించెను. బాలిక తేలికయగు హృదయముతో నచ్చోటనుండి యిట్లనెను. "జగన్మాతా! భవానీ! జగన్మాత! తండ్రి లేనిబిడ్డను నన్ను కాపాడుట నీకు ధర్మము కాదా? ఇపుడు నామనస్సున కిష్టము లేని యీకార్యము జేయుటకంటె నన్ను జంపివైవరాదా? ఈకార్యమునుండి తొలఁగునటుల నన్ను నీవు తోడుచునట్లు చేయుము? తల్లీ! నామనోరథము నెఱవేఱదేని నాకు విషమే గతి. ఆమాట నీకే దక్కఁగలదు. నాసాహసము నీవెఱుంగ నిది కాదుగదా!" యని పరిపరివిధముల నమస్కారములొనర్చి ప్రార్థించి తెల్లవాఱుచుండుటచేఁ దన్నెవ్వరైనఁ గన్గొందురేమో యని మరల గృహమునకుఁ జనవారు మేల్కొనకమున్నె యరుగవలెనని లేచెను. లేచుచుండగా, "నీమనోరథము నెఱవేఱును భయపడకుము" మని

గనుక యమునాబాయి మనోరథము రామా దేవ్యాలయము నిమిత్తమైనట్లున్నను. అందుచే సఫలీకృతమనోరథ యయ్యెదనని యమునా సంపూర్ణాశాసనాను కలిగి గుడి వెనుకటి నదిశాఖలు వచ్చునప్పటి కావల నాలుగయిదుగురు సక్కల యనుకూలమాలూగను సుందరం గలిసికొని వచ్చుట ప్రారంభించెను. తన రహస్యములు వాతంచాలకిరాదు సరియా యని యమునా దిగులుగొని యాతని సహాయము లేక నాయనయును కాక బదులుగా యొకచో నా హస్తమును బట్టుకొని, "సౌందర్యవంతియును సంపూర్ణకామిగ నీనొక్కదానవే. ఇక నీ మనసారా నాతో దేవుని ప్రార్థించుమన్నావు. నావంటి నిస్సహాయుల దయను చూపుము" అని యమునావాయి మొద్దుబెట్టుకొన యత్నించుచుండ నామెను సహాయముగ బలము గలవాడగుటచే స్త్రీసామాన్య మాగునద్ధైర్యము పిడికిట చేయి విదల్చుకొని తను తెలియజేసి కోవముతో నాతనిం గనిపించెను. కాని యాతండామెను మరల బట్టుకొని, "ఓ యోగ్యురాలా, నీ వెక్కడికి తరుగంగలవు రా!" యని లాగ దొడంగెను. ఇదుమనస్స్కయ యగుతాన నిరోపమయమగున నొంటరిగా వచ్చినందుకు విచారించి, విచారించినం గార్యము లేదని యంతిగతిక్రిశే యనునాథనాసమూలం దలంచి హా! జగన్నాథా! యని గద్గదస్వరముతో నఱచెను. అయిలఱ్ప్రాగుడియరుగుపై నిద్రించుచు నక్కడ మేల్కొనిన గాంచిన యొక సన్యాసి విని "దురాత్మా! యొవండవురా!, నీ" వని దగ్గఱకు వచ్చెను. వెంటనే యుద్దురాత్ముండు కిక్కజలము చూపి యదృశ్యుం డయ్యెను. సన్యాసి యామె నూరార్చి యిట్టొంటరిగా రాంగూడ దని చెప్పి యింటి దనుక సాయము జని యెను. ఆమె యిల్లు చేరి తనవారెఱుంగకుండ నల్లన మంచముపైం బవ్వళించెను.

రెండవ ప్రకరణము.

హోల్కరు రాజ్యమునకు రాజధాని యగు నిందూరునగరము నకు నేడు క్రోసులదూరమున మూహూ యను పట్టణము కలదు. నిత్య కళ్యాణప్రద మగు పచ్చని యుపవనము నావృత మైయుండుటచే నుద్యాన వన మందలి మేడలాగు ముద్దులు మూటఁ గట్టుచు నుండుటయే కాక వ్యాధిగ్రస్తులకు నిరామయత నొసంగు నారోగ్యస్థానమై యలరు చుండును. దానికి మూఁడు క్రోసుల దూరమున వింధ్యపర్వతసంబంధము లగు కొండలచే నావరింపఁబడి యొక గూడెము కోనమునున్న పల్లె వలె సురక్షితమై యుండెను. ఆపల్లె కులవృత్తివలన జీవించు గొల్లలకు నివాసస్థానమై వారికిఁ గామితసౌఖ్యప్రదాయిని యయియుండెను. ఆ గొల్లలచే భగవదవతార మని పూజింపఁ బడుచు మూహూనగర వాసులచే నాగతానాగతవేది యగు మహర్షి యని యన్పఁబడు నొక వృద్ధుఁ డుండెను. ముడుతలుపడిన మొగమును, నాకులన్నియుఁ బండి రాలిన పనస క్రొమ్మాడ చెట్టువలె నున్ననయి వెండ్రుకలు లేక యున్న శిరస్సును, నాతఁడు కాలము దాటిన వాఁడని వేనోళ్ళఁ జాటుచున్నను నాతని యద్భుతదార్ఢ్యమును, దంతపటిమయుఁ జెవుల పాటవము, గమన వేగమును, నతఁ డెంత యాయువుగలవాఁడా యని సందియము గొలుపును. కొంచెము రేజీకటి తప్ప నేత్రరోగముఁ గూడ, పగటివేళ నిద్రయును లేదు. కనులయెదుట బంధుగణ మెల్ల నశించుటయుఁ దనకుఁ జిరాయువు గలుగు టయుఁ జూచి యావృద్ధుఁడు తన ముప్పెట్లు గడచు నని చింతించు టప్పు డప్పుడు కలదుగాని మూఢభక్తి గల గొల్లలు మహానుభావుఁ డని వాని కఖిలోపచారములు చేయుచుందురు. దిక్కు లేనివారికి దేవుఁడే దిక్కు నైనఁ జూపును గదా! గొల్లలందఱు మహర్షులు వసియింపఁదగు పర్ణ శాలవలె నొక కుటీరమును నిర్మించి యం దాతని నుంచిరి. శతవత్సర

పూర్ణుఁ డయ్యెను. మనోబలము చెడనివాఁ డగుటచే రాజకార్యములం దుఁగూడ సతతవిచారాలోచన మనోగ్రాహ్యము. పూర్వకాలపుసంగతుల నెఱుఁగఁ గోరినవారును, గ్రొత్తపనులం దభిప్రాయ మిచ్చు నేరుపే మనో లేనో యనుసందేహము గలవారును నీవృద్ధునికడకు వచ్చి యావ్యా ప్రకారము వర్తింతురు. ఒకనాఁడు సాయంకాలమున గడియరాత్రి యైన తరువాత నొకయువకుఁడు సత్యఋషి నామ ప్రసిద్ధికెక్కిన వృద్ధునియొద్దకుఁ బాదచారియై వచ్చుచుండెను. నుంగురులు తిరిగి తుమ్మెద ఱెక్కలతో నెనసెక్కుచున్నయు బిరానముల సౌరును, వెడఁదనుదుటను సోయగమును, చెవులనస్పృశించుచో వేఁబగల కనులతీరును జక్కనివా టిలోఁ జక్కనివాఁడని యతనికి బిరుదునామము గలుగుటకుఁ గారణములయ్యెను. యౌవనమంగసౌష్ఠవమునకుఁ బరిపూర్ణము నొసఁగె విద్యాగురు సౌష్ఠవమును బూర్ణము చేసెను. చిన్నతనమునుండియు సాముకసరతులు చేయుటచే దండలుతిరిగిన భుజములును విశాలవక్షమును, మూర్తిని స్తోత్రపాత్రముగఁ జేసినట్టి విద్యవలనఁ శాంతము, సుశ్రద్ధయుఁ గీర్తిని సుజనస్తోత్రపాత్రముగఁ జేసెను. బలమునకుఁ గార్యములయం దలి చలనము నాతనికి వన్నెదెచ్చెను. చుట్టుజరీగల మొత్తనిలపాగాయుఁ బచ్చపట్టంగరఖాయుఁ, తెల్లని మసుపుదోవతియు, వల్లెవాటుగఁ గద్ద యుత్తరీయమును నవీనాలంకారముల నమూర్తము చేసెను. అతనిప్ర కాఁడు సత్యఋషి కుటీరమును బ్రాపించి తలుపుద్రోసి ప్రత్యుత్త రము రానందున నచట నిలువఁబడి యుండెను. వృద్ధుఁడు లోపలనెవరి తోడనో గుసగుసలాడుచున్నట్లు శబ్దము వినవచ్చెను. ఆమాటలు వినఁ బడకమున్నే శ్యామసుందరుఁడు మఱల తలుపుద్రోయుటచే ఋషి తనమిత్రుఁ డెవ్వరో వచ్చినారని లోపలనున్న మనుష్యుని వెడలి పొమ్మని చెప్పి తలుపుదీసెను. అంతట వృద్ధుఁడు శ్యామసుంద రుని రమ్మనిపిలువ నాతఁడు కుటీరము వెడలి యున్నంగు ప్రైపొగా చను చున్న యతిదీర్ఘకాయుని మహాసత్త్వుని జేరిచూచుచు వెంటనే లోన

లీక్షిం జసఁడెమ్మున్నదు. అప్పురుషుఁ డెవ్వండై యుండునా యని యో-
చించి శ్యామసుందరుఁడు లోపలికిం జని తెరచియుంచిన చినుఁగులతో
నేల వైవఁబడియున్న ప్రాఁతకంబళముపై వృద్ధుఁ డొసంగిన యూతిథ్య
మునకు వందనించి కూరుచుండెను. తరువాత వారొకరితో నొక రిట్లు
మాట్లాడిరి.

ఋషి—నాయనా! నీ వెవ్వరిచే పంపఁబడి నాకడకు వచ్చి
నావు? నీపేరు శ్యామసుందరదత్తు కదా?

శ్యామ— ఔను. రాధాకాంతరావుగారు మీదర్శనము చేసి
రాయన చెప్పిన పనిచేసిన యంశమునుగూర్చి మీ రాలోచించితి
రేమోయని తెలిసికొని రమ్మనిరి.

ఋషి—(తలయూఁచి) ఆ. నేనావిషయమై యోచించినాను.
తుదసగ్గుట కష్టసాధ్యము.

శ్యామ—కష్టమైనను నేమి? నారధనము దినము మేము వారి
పక్షమున గష్టపడుచున్నాము. క్రమ కేనియు వంశయుంచము.

ఋషి—మీ రెంతకృతజ్ఞతతోఁ బనిచేసినను నామె స్త్రీ కదా.
పురుషులపై గత్తవహించి తుద సగ్గుట యసాధ్యము. నేనిట్లు వెన్ని
చూచినాను. ఆమె జస్వంతరావు చెప్పినట్లు ఘనుల యుంచిది.

అని యూరకుండు తనయభిప్రాయము వెల్లడింపు దత్తునకు ముఖ
వికాసము రవ్వంత మందమగుటఁ గనిపెట్టి ఋషి యాతనికి ధైర్యము
కలుగునట్లు మరల "నయినను దైవము మనపక్షమున నున్నాఁడు.
హోల్కరువంశమును మొదటినుండియు నెఱిఁగిన నేను మనరాణి
గెలుచునట్లు నాయాశీర్వచన మొసంగెద"నని పొచ్చరించెను.

శ్యామ—అయ్యా! మీరు రాణిగారి పూర్వుల నెఱుఁగు
దురా?" మీవయసెంత?

ఋషి—నావయసెంత యున్నదో నేనెఱుఁగను. సంగతులను
బట్టి తెలిసికొనుము.

శ్యామ—మీకు శివాజీమహారాజు నెఱుఁగుదురా ?

ఋషి—సరి సరి. నాకర్మము కాల, నేను శివాజీ నెఱుఁగక పోవలెనా? ఆతఁడు మృతినొందునప్పటికి నేను పండ్రెండేండ్లవాఁడను.

శ్యామ—శంభాజీ సాహూమొదలగు రాజులను చక్కఁగ నెఱుఁగుదురని నేఁ దలంచుచున్నాను.

ఋషి—బాగున్నది. వారలు నిన్నటివారు గాఁడటయ్యా? నాకనులముందఱఁ బుట్టి, నాకనులయెదుటనే మృతినొందినవారు.

శ్యామ—ఔరంగజేబును మీరు ప్రత్యక్షముగా నెప్పుడైనఁ జూచినారా ?

ఋషి—అలంఘీరును జూచితిగాక. కాని యడుగుచున్నావా? అలంఘీరుసేనలలో యుద్ధముచేసినవాఁ డెవరు? నేను గాదా?

శ్యామ—పీష్వాబాలాజివిశ్వనాథులఁ గూర్చి మిమ్మడుగ నక్కఱ లేదు. వారందఱు మీకు లెక్క లేదు.

ఋషి—నిన్నటివాండ్ర సంగతి నన్నడిగెద వేమి? పూర్వాంశములలో నే మయిన నడుగవలసినయెడల నడుగుము.

శ్యామ—మల్హారురావు హోల్కారుగారిబాల్యము మీరు చక్కఁగా నెఱుఁగుదురు కాఁబోలు.

ఋషి—మల్హారురావు గాదు ఆయనతండ్రియు నాకును మిగుల స్నేహితులు.

శ్యామ—అట్టయిన నన్నూఱుసంవత్సరములయామధ్య మీ రెఱుఁగని యంశములు లేవు. మీరు జాంబవంతునికన్న నేమాత్రమో కొంచెము పెద్దగాఁ గనుపించుచున్నారు.

ఋషి—ఎన్ని యెఱిఁగిన నేమి? ఎంతవయస్సున్న నేమి? ఈ మెకు సాహాయ్య మొనర్పఁ గలిగితి నేని నాజన్మము ధన్యతఁ గాంచును. కృతజ్ఞులౌ మనుజులు లేరు గనుక యామె విరహాంధ మయిన స్థితిలో లేదు.

శ్యామ—(తొందరతో) ఎవరుకృతజ్ఞులు కారు ?

ఋషి—ఎవరును గారు. రాణోజీ. దాంతురావు గోమాజీ దక్కోజీ తుక్కోజీపవా శివ్వోరుడు కృతజ్ఞులు గారు. రాధాకాంతరావు గూడ మంచివాఁడని చెప్పవచ్చును.

రాధాకాంతరావువిషయములో ఋషి పలికిన సందిగ్ధవచనములు శ్యామసుందరుని మనసునకుఁ గొంత వ్యాకులపాటు గలిగించె నదివఱకు దాను గన్నులారఁ జూచుచుండినదానికి నేఁడు చెవులార విన్నదానికిఁ గల వ్యత్యాసమునకుఁ గారణ మూహింపఁజాలకుండెను. మూర్ఛనొందినవాని ముఖవైఖరి నవలోకించి ఋషి యేమో మరలఁ బలుకఁ బ్రయత్నించుచుఁ దన పెదవులఁ గదుపుచుండ నంతలోఁ గుటీరపు వాకిట "అయ్యో! అయ్యో! నిన్నటిదిన మిద్దరు వచ్చిపోవుచున్నారు. రక్షింపుఁడు రక్షింపుఁడు. కటకటా! ఆమెది కూడ బాగుగా మగుడ సాహస పాలగుచున్నది. రండి రండి" యని యొకఁడో యెలుంగ లార్చుచుఁ బలుకసాగెను. కరుణార్ద్రహృదయుఁడగు శ్యామసుందరుఁడు యోగితో సంభాషణము మాని యోగియుంట గోడపై నున్న చిలుకకొయ్యకుఁ దగుల్పఁబడినవిల్లును నమ్ములంగొని ముఖలోనున్న చిన్నకైజారు నూడఁ బెఱికి యాస్థలమువంకఁ బోయెను. ఋషి యాత్ర వాదిని నీయునాపురుషునిబిలిచి యాపదనొందినవా రెవ్వరని యడిగెను గాని వాఁడు పేరు చెప్పకయే దత్తుకు వెంబడించి పోయెను. అపుడు ఋషి తనలో "నేఁడిసహనమునకో కేపో యాపద వచ్చునని తెలిసినది. ఈయదృష్టహీనుఁడు వాఁడై యుండునేమో గద" యని వితర్కించుకొని యెద్దియుందోఁచక అటునిటుఁ దిరుగులాడుచు నెందుచేతనో యాస్థానమునకుమాత్ర మరుగక తామరాకులలోని నీరుఁదిరుగ వట తట బరితపించుచుండెను

మూఁడవ ప్రకరణము

రాణోజీహోల్కరున కప్పటికి నేఁబదిసంవత్సరములకంటె నొకటి రెండెక్కువ యుండునే కాని తక్కువ లేవు. ఈప్రాయమందు మలహారు రావుహోల్కరునకుఁ దనయుఁ డొకఁడు పుట్టెను దుస్తు సందించు స్వీచసేవక కోటిలో నివాఁడై యున్న ప్రభువు ననుగ్రహమునకుఁ బాత్రుఁడై సైన్యమున నొక సరదారుఁ డయ్యెను. తెలివి తేటలు గలవాఁ డగుటచే నతి త్వరితముగా రాజ్యాంగమునకున్న ముఖ్యోద్యోగస్థులలో నొక్కఁడై మలహారురావు చనిపోవునప్పటికిఁ బ్రధానవర్గములో నొక్కఁడయ్యెను. ఇతఁడు సత్కులీనుఁడును, సదాచారుఁడును గానాంశీలుఁడును మిగుల ప్రజ్ఞ గలవాఁడు. అందు యుక్తులకుఁ బెట్టినది పేరు. వీని గుణనిధిని జెప్పి మఱియొకరిని జెప్పవలయును. అతఁడు సౌందర్యము లేనివాఁడని యెవ్వరు చెప్పుటకంటె వాని యాకారము వర్ణింప నక్కఱ లేదు. ప్రథమకళత్రము వియోగ మొందుటచే మరల వివాహమాడఁ బ్రయత్నించి తనప్రియమిత్రుఁడగు మారివారపాండ్యాజీసహాయమున సౌందర్యరాశి యగు నొకకన్యం గైకొనె. మఱికొన్ని రాజకార్యవిషయములకు నుత్తరములు సంగ్రహించుకొని యిందూరునగరమునకు వచ్చుచుండెను. ఆరాత్రి యెట్లయిన మహాపురమునఁ జేరవలయునని నిశ్చయించి ప్రొద్దుపోయిన పిదపఁ గూడ బయలువెడలుచున్నాఁడు తాను వచ్చునప్పటికి వంటకములఁ జేయించి సిద్ధముగనుంచుమని దుండిరావు నంపెను. పల్లకి యందుఁ బరుండి నిదురించుచుండఁగ నుందఱి మార్గ మార్చ్యుండి చలువలించుక తెలిసి చూచునప్పటికిఁ గొండలును మహావృక్షములును నిర్మలమైన యాకాశమును ... ఓంకారనాదములతో బోయలు పల్లకి మోయుచుండ దవ్వు లటరాఁగా రాణోజీపల్కు గడచు గడియకు సకిలించుచు నలసి మోయలేక తన్ను మోయుచున్న గుఱ్ఱము

నెక్కి యిక్కట్టుల నిచ్చు రాయుచుపాణులగు భటులు గొల్వ బడలిక తోఁ బయన మొనర్చుచుండెను. మార్గక్రమముచేఁ జెట్టు చెదరి బిసిగి యున్న దానాందరిపల్లకికి సరిగా మధ్యమధ్య నొకసారి తన గుఱ్ఱ మును నడిపించుచును "కమలా నీవు మిగుల శ్రమపడినట్లున్నావు వచ్చి నంతదూరము కానక్కరలేదు కావలసినయెడ నాదగ్గరనున్న రొట్టెలు రాల్గు తిను" మని యోదార్పుమాటలు పలుకులు పలికి సముగులు చైన్య మని భోజనమును హెచ్చరించును గాణోజీ రొంపుకడిచులగ్రాత్రికి బుసీ వసించు ప్రదేశమునకు సమీపమునగా వచ్చెను. అది కృష్ణపక్షమున కారంభమగుటచే నాకాశమున చంద్రోదయము రెండుగడియలు కగుచుండెను. తూర్పున వెల్లడుపులు బాబిదిక్కులు కీలుముంగాణబడెను.

అట్లు పయనము చేయు నామనుష్యుల మొదాటఁ జెవులు బ్రద్దలగు నట్లు మిక్కిలి ఘణిల్లు ఘణిల్లుమని అంకెవైచుచు నొక వృషభము కాలిడెక్కలతో నేలఁ ద్రవ్వి దుమ్ము రేఁపుచు భయంకరాకారముతో దారి కడ్డముగా నిలిచియుండెను. మార్గమునకు దాయొద్దు పెద్దువలెఁ దోలఁగనందునఁ దానిని పోఁపుటకు నెవ్వరు బెదరిపోవుచుని గాణోజీ తన సేవకులలో నొకని యాజ్ఞాపించెను. మందబుద్ధియు మోటుచేఁ అవయు గలయాసేవకుఁడు ద్విపాదపశువు గనుక నాపశువును బెదరగొట్టుట కుపాయ మేదియు లేక తనపైనున్న యెఱ్ఱగుడ్డవిప్పి హాతుం హూ త్రని యాగుడ్డ దానిపై వైచుచు నొసగు, ఆపశు వదివఱ కొక గాలిదున్నపోతు తోఁ బోరాడి దానిచే గాయములు తగుల నొచ్చి కడునోపముతోఁ నుండెను. అంతలో గుఱ్ఱమొకసారి సకిలించెను. బోయలు లోంకారము క్రువ చేసిరి. ఎఱ్ఱగుడ్డఁజూపుటచే బెదరి బోయల యోంకారముచేఁ గలవలపడి గుఱ్ఱపుసకిలింపుల సహింపనోపక వాలపోతు మార్గస్థులగువారలకు భయంక లగునట్లు అంకెవైచి రభసంబున వారిపైఁబడెను. దీనికంతకుఁ గారణుఁ డైన మూర్ఖసేవకుఁడు దానిబారినుండి తప్పించుకొని యారిపోయెను.

ఆ ఘనధ్వని వినఁగనే పరుగిడుచున్న ప్రాణోజీవిపై నాజంతువు దుమికి మెడఁబట్టుకొనెను. ఎదురులేక సగముచచ్చిన యశ్వము క్రిందఁబడి దానిని నేలఁగూలఁద్రోయ ప్రాణభయముతోఁగూడ నాతఁడును నేలఁగూలెను. కూలిన తోడనే యాతఁడు లేచి బ్రతుకు నిశ్చయముకలవాఁడై గుఱ్ఱముమీఁద నుండి యాతనిమీఁదికి దుమికి యా పులిగోళ్ళకుఁ దన దేహమొల్లఁగక నూడిపోవునటుల పాఱిగకన్న గోళ్ళతో నొత్తిన గుండెలమీఁదను డొక్కలోను, సదసద్విచారములేనిదై గ్రుచ్చి తన యిచ్చవచ్చినట్లు గాయములుచేసి వడిలు క్రొన్నెత్తురులోఁ దడిసిపోవ వలువ కరించు చుండెను. సేవకులిరువురును భయమునఁ బిక్కటిలి యేమియుఁ జేయలేక యుం డిరి. దాని వాఁడిచేతులనుండి నేలవ్రాలి వెనుకకుఁ దిరిగి మూర్ఛ పడుచుండిరి. బోయలు మొగము కల్లకి వచ్చుట విడిచి పల్లెవారు పలువిధములఁ బలాయితులైరి. ఒకని మేనమున వచ్చుటఁ గ్రిందఁబడిన నాయకుఁడును, బల్లకిలోనున్న సుందరియును దక్క నెవ్వరులేరైరి. పాఱిపోయిన సేవకులలో నొకఁడు తన స్వామిపై జాలిగలిగి ఋషి కుటీరముదగ్గఱకువచ్చి యా ఘోరవార్త నచటివారికిఁ దెలుపుటయు శార్దూలసుందరదత్తు సహాయార్థము బయలుదేఱుటయు మీరందఱు నెఱుఁగుదురుగదా!

శార్దూలసుందరుఁడు కడువేగముగ నడచివచ్చెను. ఈలోన నా స్త్రీ వసియున్న ప్రాణోజీవి, తన నాయకుని స్థితి జూచి కదలి మొదలి పోవ టకు సంగమములాడక కొయ్యయయ్యెను. బోయలు పల్లకిదింపుటయు, ప్రాణోజీవిపై నద్దుపడుటయు నామె యెఱుఁగును గాని తరువాత నేమి జరిగెనో యెఱుఁగదు. వంచుకొన్నదేహముతో ముడుచుకొన్నదై యుండెను. చూచెను కన్నులు మూసికొనియుండెను. ఇట్లామె మహాభీతితోనుండ నామొద్దు కోపాగ్ని చల్లారకపోవుటచేఁ గాంగోలు చెంగున నా పల్లకి మీఁదఁ బడి గోళ్ళతో గుభిల్లు గుభిల్లుమని యాపల్లకిం బొడుచుచు తన మహాబలముచే దానినడ్డముగాఁ బడఁద్రోసి దానిపైనెక్కి తన్ను

పగులఁగొట్టుచుండెను. ఆ వారిమట్టి స్వారక మెఱుఁగక యొకటియాగ్ర
మొక్కకేకవైచి యుగ్రిల్లి యుండఁ బడియుండెను. దత్తు తత్తరపడుచు
వచ్చిదూరమున నామె కేక విని యతిత్వరితముగ వచ్చి మనోధైర్య
మును జిక్కఁబట్టి విల్లునుపయోగింపనెంచి యుండ దవమాసప్రజ్ఞగల
మహారాష్ట్రుఁ డగుటచే వరుసగా రెండుబాణములు దానిమొగమున
నాటనేసెను. వెంటనే యది రోషముచేఁ బైఁబడ నుంకింప నతఁడు
మఱిరెండు బాణములను రెంటికన్నులమీఁదఁ గీలింప 'యబ్బా'యని
నేలఁబడెను. వెంటనే యాసేవకుఁడు వచ్చి తనకత్తితో దానిని నఱికి
తన యుపకారమునకుఁ బూరతఁ జూపెను. అపుడు దత్తు పల్లకి యథాప్రకార
ముగాఁ బెట్టించి తలుపులఁదెఱచి యామె మాటలాడనేరని పోఁత
పసిఁడిబొమ్మయై, నిలుకడగన్న మెఱుపుదీఁగయై మన్మథరాజ్యలక్ష్మియై,
పడుచువాండ్ర బాధించు హృదయశల్యమై నిశ్చేష్టురాలగు నయ్యువతిం
జూచి యామెను లెమ్మనిపిలువ నామె పలుకదయ్యె. ఆమెకు తెప్పఁ
దీయుటకుఁ దనకు సహాయము చేయుమని సేవకునడుగ "స్వద
పోయినదానిని లేపెద వేమి? ఆమెను బండుకొననిమ్ము. నీవిటు రా"
యని వానిఁ మందలించెను. కొంచెము చల్లనీరు తెమ్మని సేవకునంపి
తాను నమ్మగువను పందిటఁబట్టి కూరుచుండఁబెట్టి పరవశుఁడై నామెను
దానుగూడఁ బట్టుకొనియుండెను. ఆమె జీవచ్ఛవమై మాటయుఁ
గదలికయు లేక మొటుటుంచిన ట్టులుండెను. మేనెల్లఁ జెమటచెమ్మటలు
గ్రమ్మి కణములుగాఁ బరిణమించి మొగమున ముత్యాలు పెట్టినట్లు
వింతవిన్నాణము నొసంగెను. విలాసార్థ మామె కొప్పున గ్రుచ్చిన
మల్లెపువ్వులు నలుదెసలఁ జాఱి యామెవలె వసివాడియుండెను.
కృత్తుపులయి పెద్దవగుపిఱుఁదల స్పృశియించి విడుదవెండ్రుకలు మొగ
మన్నసరతేయుఁ గ్రమ్మినట్లు చీఁకటులఁ బడుటచే నామెవదనము భుజఙ్గా
ముతోఁగూడ గ్రహణకాలచంద్రునివలె నుండెను. ఇమ్మాటలచేఁ గరఁగి
మొగమంతయు వ్యాపించినకుంకుమపుబొట్టు ముఖారవిందమున కొక్క-

యారుణ్యమును దెచ్చి సంధ్యారాగములో నున్న చంద్రమండలము లాగు వన్నె పెట్టెను. బెదరిన లేడికన్నులవలెఁ జలించు నేత్రములును, భయమువలన వడఁకు గాత్రమును, సందర్శిమనఁగున మనశ్చంచలితయు దొండపండునకు బంధువగు మోవియు నాకొమ్మయందమునకు క్రొంతయం దము నీయ నొకతెఱఁగు స్థితియం దుండియు నామె మోహినీదేవి వలె నుండెను. సుందరాంగు లెట్టియవస్థలో నున్నను స్తోత్రపాత్రలె కద! శ్యామసుందరదత్తు కమలాబాయి మొగమువంకఁ గొంతకాలముఁ గన్నులారప్పుడీల సూపా తెలిసూరమో నాఁటి వెలమాఱు తెప్ప వాల్పక చూచి యామెను సముచితోపచారములఁ జేసెను. ఇంతలో సేవకుఁడు నీరుఁ దెచ్చుటయుఁ జల్లనియాజల మామె మొగమునఁ గొట్టి నామె కొంతసేదఁదేఱి కొంచెము నిద్రాణి మతిల సామ్మసిలి తిరిగి కొంతియుదకము గ్రోలి కనువిచ్చె. కనువిచ్చి యాసుందరి భువనసుందరవిగ్రహుఁడగు శ్యామసుందరుఁ గనుఁగొని సిగ్గునఁ దల వంచి పరపురుషుని మొగముఁ జూచుట కిష్టము లేక మెల్లగా లేఁచి యావలకుఁ జరిగి క్రిందఁబడిన యుత్తరీయము మేలిముసుఁగుగా నైచికొని యాతఁ డెవ్వఁడని యాలోచించుచుఁ బ్రభువెట్లుండె నని సేవకునడిగెను. అంతటను శ్యామసుందరుఁడు రాణోజీ యొద్దకుఁబోయి శరీరమునిండ గాయములఁ బొంది యాతఁడు జీవించుట యసాధ్యమని యెంచియుఁ దగుచికిత్స జేయుఁదలఁచి మెల్లగఁ దానును సేవకుఁడును వాని నెత్తి పల్లకిలోఁ బరుండఁబెట్టిరి. అప్పుడు రాణోజీ 'నాభార్య నా భార్య' యని మెల్లగా నన "నీ భార్య సురక్షితముగా నున్నది. భయ ములే" దని దత్తు ప్రత్యుత్తర మొసంగి రెండుగుడ్డలు చుట్టచేసి యా గాయములకుఁ గట్టుకట్టెను. ఆరెండుమాటలుగాక యెన్నిసారులు పిలిచినను రాణోజీ పలుకక తనలోఁ దాను పలుమాఱు పలువరింపఁ దొడంగె. సేవకునివలనఁ దన ప్రభువింకను సురక్షితుఁ డని యెఱిఁగి కమలాబాయి "ఇంకను జీవించియున్నాఁడా! దైవమునకు నాపై నింత

కోపముండదు నాకు సుగతి కొట్టగును. ఎద్దు నాకుఁ బూర్ణముగ నుపకారము చేయలేదు. నన్నుఁ జంపినను మేలుగానుండును" అని తనలో విచారించెను. ఇంతలో బోయలు తిరిగివచ్చుటచే రాణోజీని పల్లకిలో మోయించి గూడెమునుండి బండి తెప్పించి కమల నందుఁ గూర్చుండబెట్టి వారినందఱిని మాహూనగరమునకు శ్యామసుందరదత్తు తీసికొని పోయెను.

నాల్గవ ప్రకరణము

మాహూగ్రామమున మురళీధరదాసను నొకమనుష్యుఁడు సుందరియు గుణవతియు నగు ఆనందాబాయి యను భార్యతోఁ గాపురము సేయుచుండెను. అతఁడు పిల్లలుగలవాఁడును బీదవాఁడునై ననుఁ గొంచెము వ్రాఁత నేర్చినవాఁ డగుటచే సాజాదుమల్లను మార్వాడీ వర్తకునియొద్ద లెక్కలు వ్రాయుచు స్వల్పజీతమును గ్రహించుచు మిగుల గౌరవముకలిగి కాలక్షేపము సేయుచుండెను. ఆనందబాయి యిప్పటికి నిరువదివత్సరములు వయస్సుగలదై మగనికంటె మూఁడుసంవత్సరములు చిన్నదై యుండెను. మురళీధరదాసు పొడుగుగనుండును గాని ఒక్క పలుచని పసిఁడివన్నెగల శరీరముతోఁ నందగాఁడని పేరొందినవాఁడే. రమారమి జాముర్రాత్రి యగునప్పటికి శరీరమెఱుఁగక పడియున్న రాణోజీ, దిక్కులేక భయవివశురాలైన కమలాబాయిని వెంటఁబెట్టుకొని శ్యామసుందరదత్తు మాహూనగరముఁ బ్రవేశించి మురళీధరదాసు గృహమునకు రమ్మని బోయల కానతిచ్చి తాను ముందుగా నాగృహమువైపు జనెను. భోజనము చేసి భగవద్గీత చదువుకొనుచున్న మురళీధరునియెదుట శ్యామసుందరుఁడు నిలువ నతఁ డమితానందము నొంది భార్యను బిలిచి "మనదత్తు వచ్చినాఁడు. మనద" త్తని యఱచెను. ఆనందబాయి చాలాకాలము

క్రిందటఁ జూచుటచే నత్తఁడు చేరరగ్గఱ "యేమిరా నాయనా! యింతకాల ము జాగు చేసితివా" ని తలపైఁ జేయి వైచి నిమిరెను. "అక్కయ్యా! నారాకకేమిగాని శ్రీరాణి యహల్యాబాయిగారి కొలువులో గొప్ప యుద్యోగిగాను రాణోజీ వచ్చుటకు సిద్ధముగానున్నాఁడు ఆతనితో భాగ్యమును నీకు వచ్చినది. వారివిషయమై మన నాతిథ్యాగ్రత్త పుచ్చుకొన వలెనని జరిగిన వృత్తాంతమునంతయుఁ దన బావమఱఁదు సోదరికిని దెలియ బఱచెను. అంతలో నానకనుల యొక్క సబండియు బల్లకియు వచ్చినం దున నిస్పృహుండగు రాణోజీని మెల్లమెల్లగఁ జేతులమీఁద వైచికొని లోపలికిఁ దెచ్చి యొకగదిలో నొకకఱుపుమీఁద బండుకొనఁబెట్టఁ బావను రాణోజీ మూర్ఛఁబోవుటచే గాని బాధయిదియని చెప్పనేరక పిలిచినఁ బలుకక ప్రక్కపైఁ బొర్లుకొనసాగెను. వారారాత్రి యొక్క ప్రాణవైద్యుని రప్పించి యాతనిఁ జూపఁగా నాతఁడు పెదవివిఱిచి, "రోగి బ్రతుకుట దుర్లభ" మని చెప్పెను. ఆనందబాయి కమలాబాయిని మిగుల గౌరవముగ లోనికిఁదెచ్చి కొంచెము గిలిపఱచి దుఃఖభార మున నాత్మహత్యఁ జేసికొనునేమోయని కనుఱెప్పవలెఁ గాపా డుచు నామె నొక నిమిషమును విడువక సమయమునందు నామెయుండ మున కాశ్చర్యమును నందుచు "కాకిముక్కునకు దొండపండు గట్టినట్లు ముదివానికీ పన్ను దానిని దలిదండ్రు లెట్లిచ్చిరో కదా? ఆముసలివానితో నైన నింతవఱకుఁ గుట్టుమ బెట్టుకొని యిఁకకాలముపాటు కాపురము చేయనీక దైవమామెకు ఘోరవైధవ్యము దెచ్చిపెట్టఁ గాఁబోలును. ఈరూప మడవిఁగాచిన వెన్నెలయగునా?" అని విచారపడుచు నామెపైఁ జేయివైచి యుండుకొనెను. రాణోజీస్థితిఁజూచి మురళీధరదా సతని తమ్ముఁడగు దౌలతరావునకు నొకమనుష్యునిచే వర్తమాన మం పెను. ముందు రాణోజీకి వంటచేయుటకుఁ బంపబడిన ధుండిరావు గంజాయిదు కాటమున దిట్టుఁడగు గంజాయిఁ ద్రాగి మెలఁకువలేక యుండు కొనియుండెను. మార్గమున నద్దును బెదరించి లక్ష్మణుఁడు దక్షిణమునకు

గంగాబాయి కిఁ జోయి దూండిని లేపి జరిగిన వృత్తాంతమును జెప్పి పంపెను. దూండిరా వచ్చుటకిచ్చి తనయుని మానునకు సహాయమును మొద్దిగను నొప్పఁ జాలక యూతని నాధారముగఁ జేసికొని తాను తన్నిపుడున్న గతులన్నియు వ్యర్థములయ్యెనని చింతించుచు నిద్రపోవలేక రెండు కునుకులు తీసికొనెను. ఉదయమున నానందబాయి కొంచెము కన్నులు తెఱచినంతనే పలువిధములగు తలంపులు మనస్సున ముల్లడిఁగొనుటచే తెప్పరిల్లుటలేక నిట్టూర్పు విడుచుచుఁ గమల లేచికూర్చుండి కన్నులనుండి ముక్తాఫలములవలెఁ గ్రిందుకొనియున్న బాష్పములు పమిటకొంగుచేఁ దుడిచికొనుచు మిగుల దుఃఖించును. "అమ్మా! నీ వెంతకఠినురాలవు. నీవు నాకుఁ జేసిన యీ ద్రోహమునకు పూనికప్పినను మాటల నీ దగ్గఱకు రాను. అంతమాత్రముచేతనే మిక్కిలి వచ్చిన విచ్చుటనే శరీరసమర్పణముఁ జేసెదను. దైవమా! నాకేల మరణము గలుగఁజేయవు? ఆయమ్మ సన్నల త్రుమ్మనిపోవలె? ఈయునవని యెట్లయినను నేను దురదృష్టవంతురాలనే" యని వగచుచుండెను. అంతలో నానందబాయి మేలుకొని ప్రక్కలో నామె లేకుండుటకుఁ గలవలపడి లేచి ద్వారమునఁ గూర్చుండిన యాకన్నియం జూచి తనయజాగ్రత్తవలన నపాయము వచ్చుటకి రానందుకు సంతోషించెను గాని యప్పుడప్పుడె త్రొందరతోఁ దన కన్నీళ్ళగపడకుండఁ గమల తుడుచుకొనినను నామె దుఃఖించుచున్నట్లు లానంద తెలిసికొని మితిమీరిన జాలిచే నామెదగ్గఱగ బసి స్త్రీయగుటచే స్వాభావికలక్షణము పోకుండఁ దానుగూడఁ గంటఁ దడిపెట్టుకొని, "అమ్మా! యేల వాపోవుదు? నీముఖసౌందర్యమును నీవిలాసమును జూడఁగా మఱియొక యుపద్రవము జరగఁగూడదని నాకుఁ దోఁచుచున్నది. అయినను విలపించుటకుఁ గార్యమేమి? నీభర్తప్రాణముల విషయమై కాక మఱి యేవిషయమైనను నాతమ్ముఁడు నీకుఁ గావలసిన సాయముఁ జేయును. అతఁడు మంచివా"డని యూఱడించెను. కమల యప్పుడు తనవెనుకటియవస్థయెల్ల మనసుఁ దట్టుటచే నేడ్చెను. తాను

రొమ్ములోఁ దల పెట్టుకొని గట్టిగ రోదనముసేయుచు, "అమ్మా! నీవు మా తల్లివంటిదానవు. నీతమ్ముఁడు మిగులమంచివాఁడు. అన్నివిధములనంతటి వానిఁజూచి రోయుచుఁగను. ప్రాణములు నిలిపిన మహాత్ముఁడతఁడు కాఁడా? ఎన్నఁటికైన నాకతఁడే దిక్కని నమ్మికొనియుంటి"నని పలికెను. ఇంత లో శ్యామసుందరదత్తు తలుపుఁదెఱచి గదిలోపల కరుదెంచుటను వారి సంభాషణమంతయు విని కమల యాతనిఁజూచి చటుక్కున లేచి గోడను జేరి నిలచి సిగ్గునఁ దలవంచి పదాంగుళముతో నేల వ్రాయుచుండెను. ఆమెవైపు చూచుచు నిగిడింటి దత్తు చిఱునగవుతో, "అక్కయ్యా! రాణోజీగారికి రవ్వంత నిలబాటు చేసితినని తోఁచుచున్నది. కుదురవచ్చు నని నాకాశ కల" దని తనరాకచే వారిసంభాషణ యాగినదనియుఁ గమల సిగ్గున నిలువ వలసి వచ్చిన దనియుఁ దా నాగదివిడిచి వీధిలో నికిం జని యేమియుఁదోఁచక యిటునటు పచారు చేయుచుండెను.

అప్పుడు రెండుజాముల రాత్రికంటె నధికముగఁ బ్రొద్దుపోవుటచే వీధులలో నెవరును లేరైరి. పిండియారఁబోసినటుల వెన్నెల ధవళధవళమై వ్యాపించియుండ నున్నతసౌధములొక్కయెడ నింటికావల నున్న దేవాలయములొక్కయెడ నీడలు వీధిలోనికి వ్యాపించి యపూర్వమైనసౌందర్యము నొలికించుచుండెను. ఆ వెన్నెల కెరటములలో మునిఁగి యానందము నొందుచు శ్యామసుందరుఁ డాసాయంకాలము తనహృదయము నపహరించినదొంగను బలుమాఱు దలఁచుకొని మనస్తాపము నొందసాగెను. "ఆహాహా! ఏమి యాకమలసౌందర్యము? ఆమెసార్థకనామము నిజముగ లక్ష్మియె. వేయిజన్మములకైన నే నీమెను మఱువఁజాలను. ఈమె నాయది. ఎంతవెఱ్ఱివాఁడను. పరధన మైనయామెను నాసొత్తనుటకంటె వెఱ్ఱియేమున్నది? ఈరాణోజీ చావక బ్రదుకునా? ఛీ ఛీ! మోహపాశమునఁదగిలి పాప మనక మట్టుఁదుఃఖములోనున్న యామెభర్తృమరణమును గోరుచున్న నాహృదయము వజ్రమా యేమి!

ఉఠాజీ జీవి పదపోయినమాత్రమున నా కామె లభించుట యెట్లు? ఆమె పతివ్రతగదా! అయినను పరమేశ్వరుండు ఘటనాఘటనాసమర్థుఁడు గదా" యని మెల్లమెల్లన లోనికిం జనెను. అంతకుఁ డికిఁ బనివాళ్లు పెళ్ళి దూరమున నున్న యిందూరు నగరమునకు మనుష్యుడు పోయి దౌలతరావును వెంటబెట్టుకొని తెల్లవారునప్పటికి వచ్చెను. దౌలతరావు శవమువలె పడియున్న సోదరుని జూచి విలపించి రాణోజీని బొమముడిఁ గూరముగ నిందించి జననిజనకులను సహోదరుని బ్రయాణమును జేసి పల్లకిలో నుంచి దుండిరావును సేవకులు వెంట రా బయలుదేరెను. కమల హృదయము మన్నంకర్ బాయి యొద్దనుండి బయలుదేర నొప్పకయుండ్లె చింతిల్లుచుండెను. శ్యామసుందరుఁడు జామెను నాగసంపుటముఁ గను దూర మరిగి. కమలావియోగంబున పిచ్చివాఁడై దౌలతరావుచే పిడ్డుకొని యింటికిఁ జనెను. కొంతదూరము మిక్కిలి మౌనముగా సాగిన తరువాత రాణోజీ మిగుల హాయాసమొంది పల్లకిఁ జెట్టుక్రింద దింపెను. దౌలతరావు గుండెలు బాదుకొని యేడ్వనారంభించెను. కమల నిశ్చేష్టమయ్యెను. పల్లకిలో నున్న రాణోజీ పల్లకిలోనే మృతినొందెను.

అయిదవ ప్రకరణము.

రాణోజీవల్లూరునకు దౌలతరావు తమ్ముఁడు. వయసున నీతను రాణోజీకిఁ దమ్ముఁడైనను గుణములయందు దలనికి దౌలతరా వన్న యనియు రూపమున వచ్చెనుగ నన్నగారినోటనుండి యూడిపడినట్లు లుండెనని యుఁ జెప్పఁదగును. అభిమానము చేత నతని భార్యయును, బంధువర్గము చేత నతని స్నేహితులును, నీలమేఘశ్యాముఁ డని వర్ణింతురు గాని యది లేదు నిజముగ నూలకాకివలె కడునల్లనై యుండు మనుమాటలైన లేని వికారాకారుఁడు. దుబ్బులవలెఁ దెగపెరిగిన మీసముల నలుపునకు వాని

మొగముయొక్క నలుపును, గవాచియు ఛేదమునందు. అతని చక్కఁ దన మంగలిటీత్రో సమగ్రమును బొందని వాఁడు జెడిగిన బొట్టు మపుతోఁడను. శరీరముయొక్క విపరీతపుటావృతోఁడను, గొంచెము దీర్ఘమగు ముక్కుతోఁడను, జూచువారికి నవ్వుబుట్టించుచుండును. అన్నట్టుఁ గుయుక్తులలో సహాయమై యిరువురును గొప్పయుద్యోగములు సంపాదించి, మహోల్కారు సంస్థానమున మంచివారని పేరు సంపాదింపకపోయినను దేశమున దుర్మార్గములకయినను పేరు వహించిరి. అట్లుండియు నంత పెఱకుఁ దము యేలికకు మయమే ద్రోహమును దలఁచినట్లు లేదు.

ఇట్లు రాణోజీ తనపాలిటి మృత్యుదేవతయై వచ్చినప్పుడు చే గాయములు దగిలినందునఁ బల్లకిలోనుంచి స్మృతితప్పిన దౌలతిరావు శవమునందే యుంచి జాము ప్రొద్దెక్కునప్పుడు కమలాబాయితో నిందూరునగరముఁ బ్రవేశించెను. శవమును దనగృహమునకుఁ గొనిపోక స్మశానమునకు దీసికొనిపోయి కమల సంటికంపి. తన భార్య కప్పగింపుమని దుండిరావు నంపి బంధుజనులను రుద్రభూమికి రమ్మని వర్తమాన మంపి వారు వచ్చినతరువాత తనసోదరులకు యథావిధిగ నగ్నిసంస్కారముఁ జేసెను. అక్కడకువచ్చిన కులస్థులందరును, "మనుష్యులు కాలము తప్పినతరువాత వివాహము చేయఁగూడదనియుఁ దైవవశమునకు నెవ్వరేమి చేయఁగలరనియు, నంత సుందరికి వివాహమైననెల కీవైధవ్యము వచ్చుట యెంతో యన్యాయ మనియు, నామె కీదురవస్థకే యీశ్వరుఁడు పెండ్లి సంకల్పించె"ననియు బహువిధముల జాలినొందిరి. దౌలతిరావు భార్యయగు దుర్గాబాయి పెద్దపెట్టున నేడ్చుచు వీధిగుమ్మమునద్దఱ యెదురుగవచ్చి తోడికోడలిని, కౌఁగిలించుకొని రోదనము చేసి, "అమ్మా! తోడికోడలా నీవని కట్టుకొని వానిమీద యొక్క నాఁడు నెలయైనను గాపురము చేయవైతివి. నీ వెంత దురదృష్టవంతురాలవో, యెభోగ మనుభవింపకమునుపే పసుపుకుంకుమనైన మనసు దీఱఁ బెట్టుకొనకముందె, యింక ముద్దుముచ్చట దీరకముందె పెండ్లి

మైన నెలకే యీలాగైతివిగదా! అహల్యా! మొదటిపర్యాయమే నిన్ని వార్తలోఁ జూడవలసివచ్చెఁగదా తల్లీ! నీవింకను వచ్చినతరువాత నిద్దఱమ్మను నాఁప్రొద్దు సేయవలె ననుకొన్నాను గాని యింతవఱకు వచ్చునని యెఱుఁగను తల్లీ" యని పరిపరివిధంబుల సంగలార్చి కమ లయుఁ గొంతసేపు దుఃఖింప నామె నోదార్చి తానూరకుండెను కమల యెందుచేతనో ధైర్యము చిక్కఁబట్టి యంతవిస్తారముగాఁ బొగలుట మాని గుండె రాయిచేసికొనెను. అగ్నిసంస్కారములఁ జేసి దాలత రావు కర్మ నారంభించి రెండుదివసములు గడచినవెనుక దుండిరావును బిల్చి, కమలనుగూర్చి కొన్నిసంగతు లడుగఁదలచి యిట్లనియె.

దాల—ఓరీ! దుండీ! మాయింటి కెంతదుర్దశ వచ్చినది? నాకు కుడిహస్తము పడిపోయినదిగదా, యింక నాబ్రతుకేల?

దుండి—అవును. దైవవశమున కేమిచేయఁగలము? మీ కేమి మాఁజేండ్ల దామె మీవదినగారిమాట దలఁచిన నాగుండెలు తాళుట లేదు.

దాల—ఆహాహా! ఏమి యామెయందము! దైవము నిక్కలి యదౌర్భాగ్యపుఁబని చేసినాఁడు. ఇంతటియందగత్తెను నేనెందును జూచి యెఱుఁగను. ఇటువంటికస్త్రీ యెంత యదృష్టవంతునకు భార్యయగును!

దుండి—(కొంచెమాలోచించి సందేహముతో) ఆమె యొక్కడి కరుగఁగలదు. పాపము! ఇఁక నీవేదిక్కు నిన్ను గనిపెట్టుకొని యుండును గనుక నీవామె సుఖముఁ జూడుము.

దాల—మఱేమి ఆమె నాదగ్గఱ నుండునా? పుట్టినింటి కరుగునేమో! అయితే యీమెను మాయన్నగారు వివాహ మాడినారా?

దుండి—వివాహమైనప్పుడు నేనక్కడ లేనుగాని పెండ్లియైనదని మీయన్నగారు నాతోఁజెప్పినారు. త్రోవలోఁ దన్నడిగినవారందఱితోడ నీమె తనభార్యయనియే చెప్పెను. పెండ్లి యగుటకు సందేహము లేదు.

దౌల — అయినదా? నేను కాలేదనుకొన్నాను. సరే. ఇఁక విచారమే లేదు.

దుంఢి — విచారమెందుకు? నాదగ్గర దాఁచక నీమనసున నున్నది చెప్పు. నీ కేమైన నాశ కలదా? మనకు లాభించునెడలఁ బెండ్లి కాలేదని చెప్పుదము.

దౌల — మిత్రుఁడా! నీవు నాకేమయిన సహాయముఁ జేసి జేని యీ కమలను నాయన్న పెండ్లి యాడ లేదని నేను వివాహమాడవలయునని యున్నది. నీవు నన్ను మఱియొకలా గెంచవద్దు.

దుంఢి — నీకుఁ బ్రియము సేయుటకంటె నాకుఁ గర్తవ్యమే మున్నది? ఆమెను నయమున భయమున లొంగఁదీసి నీకు వివాహముఁ జేయింతు. ఈపదిదినముల కర్మ ముగిసినదాఁక నోరెత్తఁబోకు.

అని వారు మాటలాడుకొనుచుండఁ దుర్గాబాయి లోపలినుండి వచ్చి కమలాబాయి దురవస్థకుఁ గొంచెము విచారించి, యామెయెట్లు తిని, దమ్మునకును వర్తమానము నంపుమని భర్తతో జెప్పెను. సాధారణముగ నేమి కారణముచేతనో కాని దుంఢిరావునకు దుర్గయనినచో నొకవిధమైన భయము గలదు. అందుచే నామె వచ్చినతోడనే లేచి యతఁడు మెల్లఁగా బోయెను. తరువాత దౌలతరావు కమలపుట్టినింటికి వర్తమానము నంపుటకు సమ్మతించి తనమనోరథమును భార్యకు నెఱిఁగింపఁగోరి యామెయొద్ద భయముగలవాఁ డగుటచే రవంత సంశయించి యూరకుండెను. దుర్గాబాయి సద్వంశమునఁ బుట్టి సద్గుణములుగల యొకసుందరి. సదాచారుఁడు గాని భర్త సద్గుణపుంజమగు భార్యకు జడియుట స్వభావమే యగుటచేత దౌలతరావున కామె పిఱికిమందయినను నీమూర్ఖుఁడు చీవాట్లకు వెఱవక యప్పుడప్పుడు తన మనోరథముల నామెకుం దెలిపి యామెచే మందలింపఁబడువాఁడుక గూడ కలదు. దౌలతరావు దుర్గను జూచి సంశయము నెల్ల విడిచి యిట్లనియెను.

దౌల—పిల్లలు లేనివారి బ్రతుకు వ్యర్థముగా కదా! మాయన్నకు బిడ్డలు లేకపోవుటచేత నేనే కర్మ చేయవలసివచ్చినది. నాకుఁ బిల్లలు లేరు. ఈపల్యా-రూపవంతి మీయింటిలో నాకనమే కాఁబోలును.

దుర్గ—(ఈమాటలు విని సిగ్గునఁ దలవంచుకొని) "మీ రెవరి నైనఁ బెంచుకొనుఁ" డని ప్రత్యుత్తరమిచ్చెను.

దౌల—పెంచుకొనినవారికి మువ్వెగడచుట యరుదు. అంత కన్న తెగించి మరియొకదానిని బెండ్లియాడుట యుత్తమము. నీకిష్ట మయినచో నట్లు చేసెద.

దుర్గ—నాకిష్టమయినది. కాని మీ కీవయసునఁ బిల్ల నిచ్చు వారెవరు?

దౌల—ఇచ్చెడువారెవరు? పిల్ల సిద్ధముగనే యున్నది. నీ దయయుండినచో—నది—

ఈమాట లతనినోటినుండి రాఁగానే దుర్గ వెలవెలబోయి చూడ సాగి, యెవరి పిల్ల యెవరని యడిగెను. అప్పుడు దౌలతురావు లేచి భార్యచేతులు రెండును బట్టుకొని, "నేనొకమాట చెప్పెదను కోపపడక వినుము. కమలను నాకిచ్చి వివాహము చేయు"మని యింకనేమో చెప్పఁ బోవుచుండ దెబ్బదిన్న పామువలె బుస్సని లేచి దుర్గ కోపావేశముచేఁ బెదవులు తడఁబడ నిట్లనెను "ఛీఛీ! నీవంటి కఠినచిత్తుని బాపకర్ముని నే నెందుం గనలేదు. అన్నగారిచితి తిన్నగఁ జల్లారనైనలేదు. అప్పుడే పుత్రైను దుఃఖములోనున్న మాయనభార్య నోదార్చుటకుమారామెను బెండ్లియాడెదనని చెప్పుటకు నోరెట్లు వచ్చెను. విధవయని సంకోచము లేదు. అన్నపెండ్లాము తల్లివంటిదిగదా యనుగౌరవము లేదు. నీముఖముఁ జూచినవారికి పంచమహాపాతకములు జుట్టుకొనును" అని యామె నిందసేయుచుండ దౌలతరావు మెల్లఁగ నామెతో "ఆమె నిజముగ విధవయైనచో నాదితప్పు. మాయన్న యామెను బెండ్లియాడలేదఁట" యనెను.

దుర్గ—ఈమాయమాట లెవరు నీతోఁ జెప్పినారు? దండిగా వా యేమి? వానియమ్మకడుపు మాడ వానికి మరణము రాను. ఆ లాశీలాదేవికి వానిమీఁద దయ. దిక్కుమాలినవాఁడే నాకొంపదీయుచున్నది. ఊరిలో సాటివారు విన్న నేమందురు? ఆమెనుఁ బెండ్లిగాకున్న వైధవ్య మనుభవించుట కానిదు ముచ్చటా?

అని పలుక గోపాలరావు భార్యను గోపింపవలదని ప్రతిమాలి, "నీకు సవతి వచ్చునను రోషముచే నిట్లనుచున్నావు. కోపపడక నా ముద్దు చెల్లించు"మని వేడెను. అప్పలుకులు దుర్గ కలుకఁ బెట్టింప "నాతో మీరు మాటలాడవద్దు. నా పనిమీఁద నే నుగ్రముద"నని చేయి విదలించుకొని లోపలికిం బోయెను. తనకు సవతి వచ్చునను నీర్ష్యచేతను, విధవను వరించుటచేఁ గలుగు స్వకులత్వము భరింపలేకయు దుర్గ మిగుల కోపము విచారము నొంది తనభర్తకును దనకుఁ జరిగిన ప్రసంగమంతయుఁ బూసగ్రుచ్చినట్లు కమలకుం దెలిపి జాగ్రత్తగనుండుమని చెప్పి యామెకు నేవస్త్రము గావలసినఁ దాను జేసెదనని వాగ్దానముఁ జేసి యంతటితోఁ దృప్తి గలుగమిఁ దమయింటిప్రక్కగునున్న రాధాకాంతరావు భార్యయగు రోహిణీబాయియొద్దకుఁ బోయి యావార్త యామెకుఁ జెప్పి, రాధాకాంతునితోఁ జెప్పి సాయముఁ జేయుమని కట్టుదిట్టము చేసి వచ్చెను. దుర్గాబాయి గోపాలరావుయొక్క దురుద్దేశములను వెల్లడించిన నిముసమున కమల మిగుల భయపడుచుఁ దోఁడేలు నోటనుండి విడిపింపఁబడి పులినోటఁబడినది గదాయని దుఃఖింపనారంభించెను. మఱునాఁడు రాధాకాంతరాయలు భార్యచే విని దీనురాలగు స్త్రీకి మానహాని రాకుండ గాపాడవలెనని నిశ్చయించి "కమలతో మాటలాడి ర"మ్మని రోహిణి నంపెను. రోహిణియు దుర్గయు నన్నివిధములఁ దరచితరచి యామె వివాహమును గూర్చియు స్థితిని గూర్చియుఁ దెలియఁగోరి యనేకప్రశ్నలడిగిరిగాని యామె తిన్నఁగాఁ బ్రత్యుత్తర మీయక "నాకర్మము నేననుభవింపక తప్పదు. కలమర్మ

ణామె యొక్క మరణము నా మొగమున వ్రాసియున్నది. నాకు సంతాన హాని కలుగకుండ మీరు మాత్రము చూచుకొనుఁ"డని యుత్తరము చెప్పెను. ఆమాటలఁబట్టి యామెకు మృతుఁడైన భర్తపై గాఢానురాగము గలదనియు, నందుచే నామె ప్రాణత్యాగము జేసికొనునని యు నిశ్చయించి రోహిణి మొదలగు జాగరూకతతో నుండుమని గుర్తు బోధచేసి మానహాని సంభవించునెడలఁ దనయింటి కామెనంపుమని నొక్కి పలుమారు చెప్పి యుంటికి నేగెను. ఆవేళ మధ్యాహ్నమున రాధా కాంతరావు దౌలతరావునకు నట్టి దుష్కార్యముఁ జేయవలదని హితో పదేశము చేసెను. ఆహిత వచనమునకు విషమయోగ మగుటచేత దౌలత రావు మండిపడి వృద్ధుఁడగు రాధాకాంతుని వినరాని మాటలనెను. రాధాకాంతుఁడును వానిమాటలకుఁ దలవంచికొని యామెవిషయమున నెంతకష్టమైన జేయ నిశ్చయించెను. దౌలతరా వామెను దన్నుఁ వివాహమాడుటకు నిశ్చయించెను. కమల మానహాని సంభవించునని మృతినొంద నిశ్చయించుకొనెను.

ఆ ఱ వ ప్ర క ర ణ ము

మహారాష్ట్ర ప్రభువులలో హోల్కరు కుటుంబము మిగుల గౌరవమునకుఁ బాత్రమైనది. ఈహోల్కరువంశమును స్థాపనము జేసిన శూరుఁడు మలహారురావుహోల్కరు. ఈతఁడు క్రీ.శ. 1683 వ వత్సరమున జనియించి, మొదట పేష్వాలయొద్ద సిపాయిగ శౌర్యబలాతిశయముచేత వాసికెక్కిన యోధవీరుఁడై తనప్రభువులకు ననుగ్రహపాత్రుఁ డయ్యెను. అందుచే బీష్వాయగు బాలాజీరా వితనికి మాళవదేశమున జాగీరు లిచ్చి తనకు లోఁబడి యుండునట్లొక చిన్నరాజుగ నొనర్చెను. తరువాత మలహారురావు మరికొంత రాజ్యము సంపాదించి మా

శివదేశమున నున్న యిందూరునగరమును రాజధానిగఁ జేసికొని పేరున
కుమార్తెను పిప్పాళు లోఁబడినట్లుండి మాటలచేతను నవ్వుతెప్పు
డంపు స్వల్పబహుమానములచేతను, దమలోఁగుబాటును దెలియఁ
జేయుచు, నిజముగ సర్వతంత్రస్వతంత్రుఁడై యథేచ్ఛగ రాజ్యముఁ
జేయుచుండెను. కులమున నీచుఁడగుగొల్లవాఁ డయ్యు బాహుబుద్ధి
బలములఁ గొప్పవాఁడై మలహారురావు, కొలఁదికాలమున నొకనాఁడం
తరా జగుటయె కాక యెల్లవిధముల నైశ్వర్యశాలి యయ్యెను. కాని
యాతని యుత్సాహవృత్తములను మూలమున మట్టించినట్లు భగవంతుఁ
డాతని కుమారరత్న మగు ఖండేరావును స్వర్గలోకమునకు కొత్తుకొని
పోయెను. ఖండేరావు మృతినొందునప్పటికి, శతవృద్ధుఁడై కాటికిఁ
గాళ్ళుచాపుకొని యున్నతండ్రియు మాలిరా వను నొక మగశిశువును,
గుణవతియు, విద్యావతియు నగు నహల్యాబాయి యను భార్యయు,
గుణములకాభరణము నగు ముక్తాబాయి యను కూఁతురు నుండిరి. మల
హారురావు మనుమని మాటిమాటికిని జూచికొని పుత్త్రుని మరచి నిండు
జవ్వనమున భర్తృహీన యయ్యెఁ బాతివ్రత్యము ప్రధానము చేసికొని
యొంటిపూఁట భుజించుచు, నేలఁబండుకొనుచుఁ బుణ్యకార్యములఁ
జేయుటచేఁ గాలము బుచ్చుచు వివేకురాలగు కోడలిం జూచుకొని
దుఃఖము దిగమ్రింగి యెట్టకే రాజ్యభారము కొంతకాలము మోసెను.
తదనంతరము కొన్ని దినములకు మలహారురావు కాలధర్మము నొంద
మనుమఁడగు మాలిరావునకు మంత్రులాదటఁ బట్టము గట్టిరి. కాని
యచిరకాలమునకే వానికిఁ గాల మాసన్న మగుటచే నతఁడును దండ్రి
తాతల దర్శింపఁ బోయి హోల్కారువంశము నంతటితో నస్తమించు
నట్లు మగపురుగు లేకుండఁ జేసెను. భర్తయు, మామయుఁ గుమారుఁడు
నించుమించుగ నొకమారు కాలధర్మము నొందుటయు, హోల్కారు
వంశము నశించుటయు, ఇందూరురాజ్యలక్ష్మి తనవలె ననాథయగు
టయు, బంధులు రాజ్యహీనులై యుండుటయుఁ జూచి యహల్య యబల
యయ్యు దుఃఖసముద్రమున మునిఁగియు విధిలేక ప్రజారక్షణార్థమై

రాజ్యముఁ బూనెను ఇది యామె మంత్రులలో ననేకుల కిష్టము లేదు. ఇష్టము లేకున్నను, దేశ మరాజకమై పరరాజుల పాలగుటఁ గన్నులారఁ జూడలేక యహల్యాబాయి యంతటిసాహసముఁ బూనవలసి వచ్చెను.

రాణోజీవల్లాకారు మృతినొందిన నాల్గవనాఁడు మాహూరాపురము నుండి శ్యామసుందరదత్తు రాధాకాంతరావుగృహమునకు వచ్చి యుపకిం దనకు జరిగినముచ్చటలను, రాణోజీ మరణవిధమును, దనసహాయము నతఁడు దెల్పెను. శ్యామసుందరదత్తుయొక్క తండ్రియగు పరమేశ్వరదత్తు రాధాకాంతరాయునకుఁ దనకు ప్రాణమిత్రుఁడైనందునఁ దనమిత్రుని కుమారుని బాగుచేయవలెనని రాధాకాంతుఁడు శ్యామసుందరున కప్పుటికి స్వల్పకాలము క్రిందట నెలకు ముప్పదిరూకలజీతము గలయుద్యోగమును జెప్పించి యతనికి నెవ్వరు బంధువు లచ్చట లేమిఁ దనయింటనె భోజన మిడుచు వాని నభివృద్ధికి దెచ్చుచుండెను. రాధాకాంతరావు చనిపోయిన మల్హారురావునకు గుండెకాయ యనఁదగు బహిఃప్రాణమనియు ప్రజలు చెప్పుకొనుటయే గాక వారాతనియందు దమితగౌరవముంచి యతనియాజ్ఞానువర్తులై యుండిరి. రాధాకాంతుఁడు డెబ్బది సంవత్సరములకన్న నెక్కుడువయసు గలవాఁడు. అయినను దేహపటుత్వము చెడక దార్ఢ్యము గలిగి యుండెను. జీవించియున్నప్పుడు మల్హారురావునకును, నతఁడును మాలిరావును మృతినొందిన వెనుక నహల్యాబాయికిని రాధాకాంతుఁడు తన ప్రాణముల గూడ ధారవోయునంతటి భక్తిగలిగి నిష్కపటియై వర్తించెను. శ్యామసుందరదత్తు రాధాకాంతుని యెడలను గృతజ్ఞతను జూపుచు రాణియందు నట్టిభావముంచి పనిచేయసాగెను.

వచ్చిననాఁటిరాత్రి రాధాకాంతరావు శ్యామసుందరుని వెంటబెట్టుకొని శ్రీయహల్యాబాయిరాణిగారిని దర్శించుటకుఁ బోయి వాకిట నిల్చి తమరాక నెఱుంగఁజేయుమని లోనికిఁ బ్రతిహారి నంపెను. లోపలికి

గమ్మని రాణీగారి సెలవైనదని సేవకుడువచ్చి తెలుప నంతఃపురమున నొకగదిలోనికి వారిం గొనిపోయెను. ఆగదిలో ముత్యాలజాలరువలె పడునట్లు వేయఁబడిన తెల్లతెరచాటున నల్లని బక్కపలుచనియుఁగనయు నామెకుఁ గొంత వెనుకగఁ బదునాలుగు వత్సరముల యీడుగలజవ్వని యొకర్తెయుఁ గుర్చీలపైఁ గూర్చుండిరి. రాధాకాంతరావునకు శ్యామసుందరుఁడును తెరసమీపమునకుఁ జని యానల్లని స్త్రీకి నమస్కారము గావించి తమకై వేయఁబడిన పీఠములపై సుఖోపవిష్టులైరి. దత్తు అదివరకెన్నఁడు నహల్యాబాయిని జూచి యెఱుఁగఁడు. కాఁబట్టి సౌందర్యవతిగాక నల్లని శరీరకాంతి గలిగి సామాన్యస్త్రీవలె సాధారణవస్త్రములు గట్టుకొని యాభరణములనైన దాల్పక కృశించియున్న యీయంగనను దనయేలిక యగు రాణిగఁ గొంత సేపటివఱకుఁ దలంపక రాణి యెంతో వైభవముతో నుండుననియు నిఁక ముందు వచ్చుననియు నెదురుచూడసాగెను. అట్లు వీరిరువురు లోనికరిగి కూర్చుండిన వెనుకఁ గ్రొత్తవాఁడగు దత్తునిఁజూచి పడుచుకన్నెయగు ముక్తాబాయి దగ్గఱనున్న గదిలోనికిఁ జనెను. అప్పు డహల్యాబాయి తెరఁదీయించి దత్తును, రాధాకాంతుని దేఱిపాఱ జూచి, "నీవు మాతో మాటాడిన దీబాలునివిషయమేనా" యని యడిగెను.

రాధా—చిత్తము. ఈకుఱ్ఱవాఁడే. పలినవారు నాయం దెట్టి భావముంచినారో యీబాలునియందుఁగూడ నట్టిభావముంచఁదగును.

అని రాధాకాంతరాయులు మెల్లగ నుడువుచుండ రాణికనుల కొలకులనుండి వేఁడికన్నీళ్ళబిందువులు జారనారంభించెను. అంత యాకస్మిక దుఃఖమునకుఁ గారణ మేమని వీ రాలోచించుచుఁ గొంతసేపటికి గద్గదస్వరముతో రాధాకాంతరా విట్లనియె "అమ్మా! యేమిది? యిట్లు మీరుండుటకుఁ గారణ మున్నను ధైర్యమూనక విధిలేదు."

అహల్యాబాయియు నామాటలు విని యూరట లేక యాబాలుని మొంగ మచ్చుచుఁగ నాటినవలె నున్నది. "హా! మాలిరావు

బాలుడా! నీవు రణము చేసినేనిదా? నేని విశ్వాసహీనులగు మంత్రి శత్రువుల నాశ్రయించుట? హా! తండ్రీ! ఏ స్థితికిఁ జేసిపోతివా?" అని యామె విచారించుచుండ లోపలగదిలోనుండి ముక్తాఫలములవలె బాష్పబిందువులు చెక్కులమీఁదినుండి జార ముక్తాబాయి బేలయై రోదనము జేయసాగెను. రాధాకాంతుఁడు వారివిలాపముచే హృదయము గరఁగ దవ్వంతివంతఁ దానుగూడ నొంది యనుచితమగు నాకార్యము మానుట పురుషలక్షణ మని కన్నీరు దుడుచుకొని, "అమ్మా! యేలిన వారు విలపింప ధైర్యము జెప్పువారెవరు? మాలిరావు మీగర్భమున చిచ్చుపెట్టిపోయెను. ఇది యాజన్మాంతమునకు బోవునదియు మఱచి వచ్చునదియుఁగాదు. ధైర్యము దెచ్చుకొన్నను మీరే సుఖించెదరు మీరే. ప్రజలు మీబిడ్డలు. ఆకుమారుఁడు పోయిన మేమున్నవార" మని యూరార్చ కొంతకొంత సేదదేరెను. తరువాతివారిట్లుమాటాడిరి.

అహ—నేను నీవుచెప్పినట్లు ప్రజలనే బిడ్డలుగ నమ్ముకొంటిని గాని వారు నాయందు విశ్వాసము లేక రాజ్యమునకు శత్రువులుగ గొండఱున్నారు.

రాధా—అమ్మా! అంత పాతకర్ములు, సదృష్టహీనులెవ్వరు?

అహ—నేను వీరియందును గంగాధరజస్వంతరావునందు నా యాసలన్నియు నిల్పియుంటిని గాని నాయాస—

రాధా—(తొందరతో) అమ్మా! నావిషయమై మీకు సందేహామేల? ఇదిగో మీపాదములు సాక్షి. నేను నాప్రాణమునకైనను లెక్కసేయను. నావిశ్వాసము మీకు విశదము.

అహ—నేను నీవిషయమును చెప్పలేదు. గంగాధరజస్వంతరావును గూర్చి నిన్న నతఁడు నాదగ్గఱకువచ్చి కుమారుని బెంచుకొమ్మని నాకనేకవిధముల నుపదేశమొసఁగి నేను రాజ్యము బరిపాలించుట ప్రజలకిష్టము లేదని కఠినముగాఁ బలికెను. పురోహితుఁడును మంత్రియు నా

నుపకారము సేయుమని తలంచితి గాని యిట్లగునని యెన్నఁ డెంచలేదు ఈ మాటలు వినఁబడ ముక్తాబాయికి మనస్సు మనస్సులో లేక, “జస్వంతరావునకు మా యమ్మగారికిని వివాదము లేక యుండవలెను నాకోరికె. దైవమా! నీవు వీరికి సఖ్యము గలుగఁ జేయుము” అని తన మనస్సునఁ బ్రార్థన జేసెను. రాధాకాంతరావు గంగాధరుని విషయమై మొదటినుండియు సందేహము నొందుచుండుటచే నతని యనుమానము రాణి తెలిపినసంగతులచే దృఢపరుపఁబడెను. దత్తు రాణిమాటలకు నర్థము స్పష్టముగా నెఱుఁగక సత్ప్రవర్తనమునకు నిధివలెఁ గనఁబడు చుండు జస్వంతరావు దుర్మార్గమునకు నొడఁబడునా యని వితర్కింప సాగెను. తరువాత నీక్రిందిసంభాషణ జరిగెను.

అహా—ఇంకను విశేషము లేమి? గాణోజీ పాపము పోయినాఁడఁట. దౌలతరావునకుఁ జాలకష్టము సంభవించినది.

రాధా—అతనికే కాదు. చచ్చినవాఁడు చచ్చుచు నతఁడొక పిల్లగొంతుక కోసినాఁడు. వివాహ మాడి యిప్పటికి నెలకాలేదు పాప మాభార్యగూడ నిక్కడికి వచ్చినది. ఆమె యతిసౌందర్యవంతురాలు.

దత్తు—అతి దుర్మార్గుఁడగు దౌలతరావు పాప మామెను బాధించుచున్నాఁడఁట.

అహా—ఏమీ! నాపాలనారంభమందుఁ బతివ్రతలకు బాధ కలుగునా? అట్లయిన నామీఁద నతని కాగ్రహము వచ్చినను వచ్చుఁ గాక. దౌలతరావును నేను దండించి యామెకష్టమును మాన్పెదను. ఆకష్ట మెట్టిదో నాకుఁ దెలియఁజేయుఁడు.

రాధా—వదినగారిని దాను పెండ్లియాడునఁట. ఇది మంచిది గాదని మావంటివారు తెలుప నామెకు వివాహము కాలేదని చెప్పెను. ఆమె వివాహ మైనదని వైధవ్య మనుభవింప సిద్ధముగ నున్నది. అయినను దమ రిందు జోక్యము గలుగఁజేసికొనవద్దు. అతఁడు దుష్టుఁడు. అతఁడు శత్రుగణములోఁ జేరిన మనకు నష్టము కలదు.

అహ—అతఁడు శత్రుపక్షమునఁ జేరినను సరే, నా రాజ్యము పోయినను సరే ఇంత పాతకస్థుని నేను జూచుచు సైరింపఁజాలను. సాధుబాధ నివారింపకున్న నా రాజ్య మెందుకు ?

దత్తు—(తనలో) ఆహాహా! యేమి యీమె ధర్మగుణము! ధర్మదేవత యీమెగా నవతరించియుండును. దేవుఁడీమెను రక్షించుగాక.

రాఘా—అమ్మా! అట్లయిన జశ్వంతరావు మొదలగువారిలో నెవ్వరు చేరినారు? ఏమి ప్రతిక్రియ మనము చేయవలయును ?

అహ—జశ్వంతరావుతో దౌలతరావు చేరును. ఇంక నెవరు చేరుదురో తెలియదు. మీరు నాయందు గాఢానురాగులగుదురేని నేను గెలువఁగలను. నేను శౌర్యము ప్రధానముగాఁ గల మహారాష్ట్ర స్త్రీనని నమ్ముచున్నాను.

రాఘా—అమ్మా! మీపాదములు సాక్షులుగా శ్రీ విశ్వేశ్వరుఁడు సాక్షిగ, నేను నా జన్మాంతము దాక, మీయెడ విశ్వాసము గలిగియుండెద. ఆత్మారాయా! దత్తూ! నీవుఁగూడఁ బ్రతిజ్ఞఁ జేయుము.

దత్తు—అఖిలదేవతలు సాక్షులుగ నేను మీయాజ్ఞ నెఱవేర్తునని, యిట్లు ప్రమాణము చేయుచున్నాను.

ఇట్లు వారు పలుక నహల్య సంతోషించి వారి నారాత్రికి వీడ్కొల్పిన దయ్యెను.

ఏడవ ప్రకరణము

గంగాధర జశ్వంతరావు నలుబదియేండ్లలోపు వయస్సుగలవాఁడు బుద్ధిచేతను, బాహుబలముచేతను నతఁడు తలంచిన కార్యములెల్ల నిర్వహింపఁగల సమర్థుఁడు. మలహారరావు హోల్కరు కాలమునుండియు నతఁడు పురోహితుఁడును మంత్రియునై వైదికలౌకిక కార్యముల నమా

ఘనముగ నిర్వర్తింపుచు రాజమందిరమునకు మూలస్తంభమై యుండి, యాతఁడు మృతినొందిన తన నాటి నధికారమునంతయు దనచేత నుంచుకొనవలెనని దురాశ జనియించినందున రాజ్యము నహల్యాబాయి వహించినఁ దనయాటలు సాగవని యామెను కుమారస్వీకారము జేసికొమ్మని బలవంతపెట్టసాగెను. కుమారుని బెంచుకొన్నయెడల నాతఁడు యుక్తవయస్కుఁడగువఱకు రాజ్యము మంత్రుల చేతులలో నుండుననియు, నందుచే దురాశాపీడితులగు వారిమూలమున దేశమునకుఁ గీడు రాఁగలదనియు, విశేషించి తనకు బుద్ధులు మాటఁగట్టినమాత్ర యుండఁగా నామెను రాజ్యమొసఁగక శిశువు నెవనినో తెచ్చి వానికీరాజ్యమును గట్టిపెట్టుట యనుచితమనియు నెంచి యామె పెంచుకొనదయ్యెను. అందుచే గంగాధరుఁడాగ్రహించి తనలో నింకఁ గొందఱిని చేర్చుకొని రాణిపైఁ గక్షవహించెను.

వెనుకటి ప్రకరణమునఁ జెప్పఁబడిన సంగతులు జరిగిన మఱునాఁడు రాత్రి గంగాధర జశ్వంతరావు భోజనము చేసి తనమిత్రుల నిమిత్త మెదురుచూచుచుండెను. అంతలో హంపూరపాంద్యాజీ యను బ్రాహ్మణుఁడు తనయొక్క స్థూలదేహము దీపపువెలుతురులోఁ బెద్ద నీడను వ్యాపింపఁజేయుచు వచ్చి, అయ్యా! గోవిందాజీరావు దౌలతరావు మొదలగువారు సిద్ధముగ నున్నారు. వారిని బక్కకి రమ్మని నేను జెప్పి వచ్చితిని. వారు త్వరలో రాఁగలరు. మీభోజనమైనదా? యని యడిగెను. "ఆహా! నేను సిద్ధముగ నుంటిని కాని రఘునాథరావేమనుచున్నాఁడు? నేను జెప్పినట్లు నీవు చేసితివా?" అని పాంద్యాజీతోఁ బ్రత్యుత్తరమిచ్చి కొన్ని ప్రశ్నలు వైచెను.

హరి—ఈకార్యము రఘునాథరావునకు కష్టమే. నీవెపుడు రమ్మనిన నపుడె దండెత్తివచ్చి యహల్యాబాయిని సింహాసనమునుండి లాగును.

జశ్వం—నిజముగా నాకట్లు వాగ్దానము చేసినాఁడా?

హరి—అతనికి నేను గుండెకాయవంటి వాఁడను నిజము పలుకుదును గాని యబద్ధము పలుకఁడు నీవు కొంతరాజ్యము వానికిచ్చుటకు సమ్మతింతువేని నిన్ను హోల్కరుగ జేయునట్లుకూడ నేను జక్కఁజేసినాను.

జస్వం—ఆహాహా! వాఁడు నీకంటెఁ బిగుసుమ్రుత్తుఁడు లేఁడు నన్ను హోల్కరుగఁ జేసినతరువాత నేనతనికి సగము రాజ్యము నిచ్చుట యాశ్చర్యమా కష్టమా? కాని నేను హోల్కరుననుగావలెనను పట్టింపు లేదు. ఈయాఁడుదానిపాలనములో నుండకపోయినఁ జాలును. అహల్యను జూడ నారొమ్ముడులు మండును గాని ముక్తాబాయిఁ గను గొన్న నాహృదయము జాలినొందును.

అని జస్వంతరావును హరిహారపాండ్యాజీయును ముచ్చటించు సమయమున సేవకసమేతుఁడై గోమాజీరావు గుమ్మము దాటివచ్చెను. అంతట జస్వంతరావు మాటలాడవలదని పదముపైనిడుచుఁడని హరిహారునకు గనుసన్న జేసి ముందుగా "ఓహో! కొత్వాలుగారు గాఁబోలును! మమ్ము జెఱసాలలో నుంచుటకు వచ్చినారా యేమి! అయినచో నెవ్వ"రని పరిహాసముగఁ బలికెను. గోమాజీరావు నవ్వుచు "మీరు రాణిపైఁ గుట్రలు గావింపుచుండ వారిసొమ్ముదిను వారము మేము రాకుందుమా? అయితే దౌలతరావు రాలేదా? ఈతఁడు నాస్నేహితుఁడు ఈతని కాఁపురము వాసితగ్రామము. మనకార్యమున కనుకూలుఁడు. ఇతని పేరు సఖారా"మని చెప్పునంతలో బ్యాఘ్రసమేతుఁ డగుకలివలె దౌలతరావు దుండిరావుతోఁగూడ గృహము నలంకరించెను. జస్వంతరావు వారిని గూడ సన్మానించి యుండఁదలఁచి మేడమీఁదికి గొనిపోయెను. అందఱు నొకరినొకరు తెలిసినవారేకాని సఖారాము నెవ్వరు నెఱుఁగరు. అతఁడు వచ్చి గోమాజీకిఁ గుడిప్రక్కను గూర్చుండెను. అతని యెదుట తమరహస్యములను మాటలాడుకొన నందఱు సందేహించిరి. కాని గోమాజీరాయని ప్రోత్సాహముచే నివారితసంశయులై మాటగట్టుకొని వచ్చినరహస్యములను విప్పిరి. అప్పుడు వారందఱు నీక్రిందివిధమున మాటలాడిరి.

జనస్వాం—స్నేహితులారా! మనమిచ్చటఁ జేరిన దెందుకనిమిత్తమో మీ రెఱుఁగుదురు. మనస్వామియైన మల్హారురావుగారు చనిపోవుటయు వారికిఁ గుమారులును మనుమలును లేకపోవుటయు మనకెంత విచారమును శ్రమను గలిగించినవి. అదియుఁగాక, వంశనాశనమయ్యెనని విచారపడుచుంటిని మన రాణిగారికిఁ బుత్రస్వీకారముఁ జేయవలెనని నేను ప్రయత్నము సేయుచుండఁ మన రా.శ్రీ—రాణియుఁ గొడుకు నోరా దుటలేదు—అహల్యాబాయి నన్నుపైన ధికారముఁ జేయవలెనని కోరుచున్నదని స్పష్టముగఁ జెప్పినది. అదిగాక నన్నుఁ బెద్దమనుష్యమాట లాడినది.

గోపా—ఆహాహా! ఎంతస్వాతంత్ర్యము, ఆఁడుది రాజ్యము చేయుటకూడ వచ్చినది!

దౌల—ఆమెకు మామగారిచావు కొడుకుచావు వరుసగనైనది. ఎంతకఠినురాలు గాకున్న గుమారునిఁ గడతేర్చి మూఁడుమాసములు కాలేదు. ఇంతలోనే రాజ్యమేలఁదలంచునా?

జనస్వాం—కొడుకు చచ్చెనని విచారముగాని, ప్రజలు తన్నేమందురో యనులజ్జగాని యామెను బాధించుటలేదు. రాజ్యకాంక్ష దుఃఖమును లజ్జనుగూడ మఱపించునుగదా!

దుంత్—కర్తవ్యాంశమును వేగమె విచారించుట మంచిది.

జనస్వాం—ఇపుడు నేఁ జెప్పఁదలఁచిన దేమన్న మనమందఱము పరువుగల మహారాష్ట్రులము. శివాజీకాలమునుండియు మనవారు ప్రాణములకంటె మానమెక్కువగ నెంచినవారు. నేను వర్ణింపనక్కఱ లేదు. ఇంతింత బలవంతులమై యింతింత బుద్ధిమంతులమై కటకటా! తుదకు పనికిమాలినయాఁడుదానిచేఁ బరిపాలింపఁబడవలసినంతటి దురదృష్టవంతులమైతిమి. ఈయాఁడుదాని ప్రభుత్వమున మనకున్న గౌరవము నిలుచునా? మీ రీమెచే నేలఁబడుట కిచ్ఛగలవారా? మీకు మానము లేదా? శూరులు కారా? మహారాష్ట్రులకుఁ బుట్టలేదా? మీరు మహా

రాష్ట్రీయులగుదురేని యామెను రాజ్యవిహీనురాలుగఁ జేసి ప్రతిదినము మనవారిమీఁ దెత్తినను విఘ్నము గావింపుఁడు. ఇది మీకు సమ్మతమేనా?

దౌల—సమ్మతమని కాని యడుగుచున్నావా? అందుచేతనే పాలనములో రెండు సంవత్సరము లున్నందుకే సిగ్గుపడి తల వొట్టగోఁ బెట్టుకొనుచున్నాము. నీ వెట్లు చెప్పిన నట్లు చేసెదము. ఈ ప్రయత్నము భంగము చేయుటకు దేశములో నున్న భిల్లులను సహాయము జేసికొని మనము దేశము కొల్లగొందుము. అప్పు డామె లొంగును.

జస్వం—ఆమెమీఁదఁ గోపముచే నిష్కారణముగ నిందరాధు లగు ప్రజలను క్షోభపెట్టుట మంచిదికాదు. మనమెంత కొట్టుకొన్నను దేశమున కధిపత్యము రాఁగూడదు ప్రజలసుఖమును చెడరాదు.

గోమా—నే నదివఱకే దీనినిగూర్చి కొంత యాలోచించితిని. ఉదయపురమహారాణి వారికి వర్తమానము పంపి మనదేశముపై దండెత్తు మని ప్రోత్సాహపెట్టి యుద్ధమునకుఁ దగుసహాయము చేయుట యుక్తము. శేతాళసింగుతో నే నదివఱ కామాట తెలిపెట్టితిని.

జస్వం—రాజపుత్రు లసాధ్యులు. తీసికొనివచ్చుట యెుకాని మరల వదల్చుకొనుట మన తాతతరమునగాను. అందుచే వారిని పిలువవలదు. ఒకరిని పిలుచుటయే యుక్తమైన శ్రీరఘునాథరావును రప్పించెదము

దౌల—కొంచె మది బాగున్నది. (అని దుండిరావుచెవిలో) ఈజస్వంతరావు పిల్లగ రఘునాథరావును రప్పించి తన మనోరథసిద్ధికై ప్రయత్నించుచున్నాఁడు. మనము భిల్లులను వదలఁగూడదు.

దుండి—అయ్యా యింకొకసంగతి. మనోరహస్యముల నెఱుఁగుటకు రాధాకాంతుఁడును, వానితో నున్న శ్యామసుందరదత్తుఁడు, దమ తలన్ను ధారపోయుచున్నారఁట. వారు మనలను బట్టుకొందురఁట. జాగ్రత్త.

దౌల — చెప్పుట మఱచితిని. అతఁడిప్పుడు శ్యామసుందరుఁడు తెగనీలుగుచున్నవాఁడు. ఓయీ! గోమాజీ! యేదో వంకబెట్టి వానిని గడతేర్చుట మాయకుఁ జాలును. నీవు కొత్వాలువుగదా. ఏమైనను జేయఁగలవు.

గోమా — వాఁడెక్కడ నక్కికూర్చి ప్రేలుచున్నాఁడేఁటి. వాని విషయమై యేమని చేయుమన్నను చేయుదును. ఇఁక మన మరుగుదము లెండు.

జస్వం — మీరు నాదలుసుల కియ్యకొనిరి గనుక నేనామెతోఁ బ్రత్యక్షముగ వచించెద. ఆమెదగ్గఱ నాకుద్యోగము వద్దనియుఁ గొడుకును బెంచుకొనకయున్న నామెకు మానము ప్రాణము ధనము లేదనియు నామెకు నే నుత్తరము వ్రాసెద.

గోమా — నామాట నీ వంగీకరించుము. నేను కొత్వాలు పనిలోనుండియే సమస్తసహాయములుఁ జేసెదను. ఉండుముగా నుద్యోగము మానుటెందుకు?

జస్వం — ఇంతటి ధైర్యమేనా నీది? ఓయీ దౌలతురావు! నీవు మీయన్న భార్యను వివాహమాడెదవని విన్నాను. ఆపనిమాత్రము వద్దు. అట్లయిన నీపైఁ బ్రజలకు నమ్మకముండదు.

దౌల — నీ కేమి తెలియును? యెట్లో సాధించవచ్చును. అప్పుడే ప్రొద్దైనదా. మనమందఱము ఇండ్లకుఁ బోదము రండు.

అని యందఱును లేచి యుచితప్రకారమున సెలవుగైకొని పోయిరి. సఖారాము దేవళములో విగ్రహమువలెఁ గూర్చుండి నేకొంతమాటయు మాటాడలేదని జస్వంతురావు సందేహముగలిగియుఁ గారణ మడుగఁడయ్యెను. అందఱును గృహము వెడలిరి. గోమాజీరావు సఖారామును వెంటఁబెట్టుకొని కొంతదవ్వరిగి యచ్చట నతని చెవిలో మెల్లగా "ఓయీ! స్వలాభపరాయణులు దురాత్ములు నగు

వీరిని నమ్ముకొని నాయుద్యోగము పోఁగొట్టుకొందునా ? ఎటుబోయి యెటువచ్చునో. దాలరావు జస్వంతరావులు తమతమ మనోరథముల నెఱవేర్పఁదలంచి యీమొత్తు లెత్తిరి." అని నే నెఱుఁగనా ? 'ప్రభుత్వమును రాణాగారిని వచ్చి నింబపురమునకుఁ గైకొమ్మని చెప్పుము. ఇంక నీవరుగుము' అని నొక్కి పలికి వానిని తాను స్వగృహమున కరిగెను.

ఎనిమిదవ ప్రకరణము

"నేను మీముఖ్యమంత్రులలోనివాఁడనని మీ రెంచుకొనుట లేదు. అట్లు మీ రెంచుకొనినపక్షమున నాయాలోచనమునకు మీరు చెవియొగ్గి యుందురు. పుత్రస్వీకారముఁ జేసికొని నిర్మూలమయిన హోల్కారువంశమును నిలుపుమని హితోపదేశము నొనర్చితిని. కాని నే నగ్గుచేయలేదు. అయినను నామాటలు విషభోజనమువలె మీకు రుచింపవయ్యె. మతిలేని వృద్ధజంబుకములయొక్క మాటలను జెతుకులమంటుకలె వేగిరపాటు గలకదుమువాని కారకూతలను, నమ్ముకొని వారు మిమ్ముద్ధరింపఁగలరని చిరకాలమునుండి రాజ్యమునకు మీకు నమితోపకార మొనర్చిన మావంటివారిని నిరాకరించితిరి. వారు మిమ్ము ద్రోహము చేసినపుడే మీరు పశ్చాత్తాపమునొంది మరల మమ్మాదరింపఁ గలరు. ఇంక నేను మీవాఁడనని నాయందాశ యుంచుకొనవద్దు నేను మీకును మీరాష్ట్రమునకును విష్టుఁడనని మీరెంచినారు. గనుక నే నట్లేయుందును. తుకూజీని పెంచుకొనిరేని మీయొద్ద సేనాపత్యోద్యోగము చేయుదును. ఇవి త్రికరణశుద్ధిగ నేను వ్రాసిన మాటలు. ఇందు కల్పనము లేదు" అని యున్న లేఖను జనుపుకొనుము మహారాణి యహల్యాబాయి తనగదిలో నొకపీఠముపైఁ గూర్చుండి పదుమపదుము యుక్త్యాబాయి బాబును గూర్చి యనుగు ప్రశ్నలకుఁ బరాకుగ ప్రత్యుత్తరమిచ్చుచుఁ

కర్తవ్యము నూహింపుచు రాధాకాంతునినిమిత్త మెదురుచూచు చుండెను. అంతలో రాధాకాంతుఁ డరుదెంచి యథోచితముగఁ దన రాణికి నమస్కరించి యుచితాసనమునఁ గూర్చుండెను. ముక్తాబాయి చిన్నతనము నందే రాధాకాంతుని యందుఁ బితృభావముంచి గౌర వించుటచే నతని యొద్ద ఘోషాపద్ధతి నూక్కలేక యధేచ్ఛముగ మాటలాడును. మహారాణి యంతట రాధాకాంతుని మొగము వైపు జూచి “యీ చమత్కారహారము నీ వెఱుఁగవు కాఁబోలును. ఈచీటి చదువు కొ”మ్మని యామె యుత్తరము నతనిపై వైచెను. అతఁడా యుత్తరము నామూలాగ్రముగఁ జదువుకొని విస్మయముతో నొకనిమిషము గుండె కొట్టుకొని “అమ్మా! జనార్దనరా వెంతవాఁ డయ్యెను. ఇంతవాఁ డగునని నే నెన్నఁడు నెఱుఁగను. అమ్మా! వ్యవహారము శ్రుతిమించి రాగమునఁ బడినది. మనము జాగ్రత్తగ నుండవలె”నని చెప్పెను. అప్పుడు రాణీదేవి “ఇటువంటి తుచ్ఛులు వేయిపన్నుగడలు పన్నినను నేను బెదరను. వారికి వినాశకాల మాసన్నమగుటచే పిట్టబుద్ధులు పుట్టినవి. వారు నాకు లోఁబడకున్నను వారి ప్రాణములు నాఖడ్గమునకు లోఁబడకమానవు. కాని మనకు నెవ్వరు కృతజ్ఞతనుండరో వారినందఱఁ బేర్కొను”మని ప్రత్యుత్తర మిచ్చెను. రాధాకాంతరా వాకలుకుల నాలకించి రాణిమనోధైర్యమున కబ్బి “శివనానా మన శత్రువు. అతని నింబపురమం దుంచుటలో మీరు మంచిపని చేసినారు. గోపాజీ రావు కొత్వాలుకూడ మంచివాఁడనియె తోఁచుచున్నది. తుకాజీ హోల్కారు కుక్కవంటి విశ్వాసము గలవాఁడు. కాని నీచుఁడగుటచే నతనికి గొప్ప యుద్యోగ మీయఁదగదని యుగ్గడించుచుండ నతని మాటకడ్డమువచ్చి రాణి “వంశము చేత నీచుఁడైనను గుణముల చేతను రాజభక్తిచేతను యతి తుకాజీ యుత్తముఁడు. అందుచేత నతనికి సైన్యాధిపత్య మొసఁగితిని. గోపాజీరావు సంగతి నిశ్చయముగఁ జెప్పఁజాలను. నీ వాతనిఁగూర్చి వాకబు చేయుచుండుము. కాని వీని

గించె నాకు నెక్కువ విచారమును కొట్టినది. ముక్తాబాయి కలఁతపడి యున్నది. ఆమె తమ్ముని నిమిత్తము బెంగపెట్టుకొనినది. మనోవ్యాధికి మందు లేదుగదా! దీని కేమియుపాయము చేయవలెనో తెలుపుఁగ"నని పలికెను. అప్పలుకులు విని రాధాకాంతరావు రాణితో నిట్లనియెను. "ఆమె నిజముగ బెంగపెట్టుకొన్నది. మనసు తమ్మునిమీఁద కరుగ కుండ నిరంతరము నామె కుత్సాహజనకము లగు పలుకులు చెప్పువా రుండవలయు. అట్లు చేయుటకు మీకుఁ దీరిక లేదు. నా దగ్గఱ నొక దాసి యున్నది. ఆమె బహు చమత్కారకథలు నేర్చును. ఎప్పుడు వారి కైన నామె మొగము చూడ సకలదుఃఖములు పోవును. ఆమెను నే నిక్కడ కంపెదను. ముక్తాబాయి నామెకు జతచేయుఁడు. అంతట నామె దేహమునఁగల రుగ్మత నశించును. ఇంక నే సెలవు గైకొని పోయివచ్చెదను. కాని యడుగ మఱచినాఁడ. దౌలతరావు విషయమై యేమిచేసినారు? స్త్రీరాజ్య మేలుచుండ స్త్రీకి మానగౌరవము దక్క కున్నచో నింకఁ జెప్పనది యేమి? అన్నియు ముగిసిన వెనుక మీరు కనుఁగొన్న నేమిలాభము? ఆమె ప్రాణత్యాగమునఁ జేసికొనకమునుపే, యామె పాతివ్రత్యము చెడకమునుపే మీరు ప్రయత్నము చేయవలెను." అను రాధాకాంతుని కఠినోక్తులచే రాణికి రోషము, జాలియుఁ గల్గి నందున నామె "ఓయీ! నేను జీవించియుండ కమలాబాయికి మాన భంగమగునా! దౌలతరావును బిలిపించి యిప్పుడే దండించెద. ఇదివఱకే రమ్మని వానికి వర్తమానము బంపితిని. ఎంతకష్టమునకైన నోర్చి యామెను రక్షింతు. నీవింకఁ బొమ్ము. దౌలతరావు వచ్చువేళ యైనది" అని పలికెను. రాధాకాంతుఁడు దండము పంతసించి సెలవు గైకొని స్వగృహమున కరిగి కమలాబాయిస్థితి కనుఁగొనుమనియు నామెతోఁ గొన్ని రహస్యములు చెప్పుమనియుఁ దనభార్య నంపి యామె విషయమై జాగ్రత్తగ నుండెను.

రాధాకాంతరా వరిగిన యొకగడియలోపున దాలిగాఁడు తన యేలికదర్శనమునకు వచ్చి గుమ్మమునందుండి తనరాకఁ దెలియఁబఱచెను. లోపలికి రమ్మని సెలవగుటతోడనే మొగమున లేని గాంభీర్యమును దెచ్చిపెట్టుకొని మనసులో, నొకవేళ సహాయ మేదైనఁ గలుగునేమో యని ప్రాణసంరక్షణార్థమై తెచ్చిపెట్టుకొన్న కయిజారు గనబడకుండఁ జేసి లోనికరిగి రాణికభివందనముచేసి సాష్టాంగనమస్కారమొనర్చి నిలువఁబడెను. రాణి నాలుగు నిమిషములు వానిమొగముఁజూచి కూర్చుండుమనెను. తరువాత వారి యుభయులకు నీక్రింది సంభాషణ జరిగెను.

అహ—పాపము మీయన్నగారు పోయినందుకు మాకు జాల విచారముగ నున్నది? ఈవేళకు నాలుగునెలలు కాదా? నీకుఁ బెద్ద కష్టము వచ్చినది.

దాల—(తలవంచి) ఏమి చేయఁగలము. కాలవశము.

అహ—ఆతనిభార్య యెక్కడ నున్నది క్రొత్తగాఁ బెండ్లియైన దఁట కాదా?

దాల—ఇక్కడనే యున్నది. పెండ్లి కాలేదని చెప్పుచున్నారు.

అహ—ఛీ! ఏమిమాటలు, నాదగ్గఱకూడ నబద్ధమాడనేల? నీవామెను బలవంతముగా వివాహమాడ యత్నించుచున్నావఁట; నారాజ్యములో నీవు గూడ దౌర్జన్యము చేయఁదగునా. ఇటువంటివానిని క్షమియింపను. అన్నభార్యను బెండ్లియాడుటకు నీకు సిగ్గు లేదా?

దాల—అమ్మా! నే నామెవిషయమై యట్టి దుష్కార్యము దలపెట్టలేదు. కిట్టనివారు చెప్పినయబద్ధములు నమ్మి మీరు నన్ను శిక్షింపఁ దలంచుచున్నారు. నేనట్టివాని ననుకొనుచున్నారా? అన్నభార్య తల్లి కాదా? పెండ్లికాలేదని నేను స్వీకరింపఁ దలఁచితిని. పెండ్లియైనమాట నిజమైన నాకామె వద్దు.

అహ—సరే. బసవంతరావు మాపైన నలుక వహించినాఁడఁట నీవు కారణమని వింటిని? ఇక నీవంటివా రెందఱో—

దా — రామరామ! నే నాకను మెఱుంగను. మీపాదములతోడు, శ్రీవిశ్వేశ్వరస్వామివారితోడు. సెలవైన జస్వంతరావునుబట్టి యిచ్చెదను.

అహ — కేవల ప్రాణముల కాసపడవద్దని జస్వంతరావుతోఁ జెప్పుము. మీ రందఱు జచ్చినట్లు భావించుకొనుము. ఇఁక నీవు పో.

అని యహల్యాబాయి దాలతరావు నంపెను. దాలతరావు నోటికివచ్చినన్ని యసత్యములాడి రాణియాగ్రహమునకుఁ బాత్రుఁడు కాకుండఁ బులినోటఁ బడి తప్పించుకొనిన మేఁకవలె సంతసించుచుఁ బోయెను. అట్లు దాలతరా వింటికి వచ్చునప్పటికి భార్య దుర్గాబాయి గృహమునందు లేనందున నిదెసందని కామబాధావివశుఁడై కమలాబాయియొక్క కమలములవంటి పాదములపైఁ బడి తన్ను వివాహము చేసికొమ్మని యామెను బహువిధములఁ బ్రార్థించెను. కమల భయసంభ్రమములతో వడఁకుచు నాతనిఁ దనపాదములతోఁ దన్ని యాడరానిమాటలాడి యనేకవిధముల నిందించి రోదనముచేసెను. మన్మథబాణములచే దేహము చిల్లిసిడ ములుకులవంటి యామెపలుకు లంతకనిఁ జేయవయ్యెను. సిగ్గతవి నీవలికే విడుచుటచే నగ్గు నాని కగపడదయ్యెను. అందుచే నాతఁడు వడఁకుచున్న యామె న్నలాతని గట్టిగఁ బట్టుకొని సందిటఁ జేర్చి యాలింగన సౌఖ్యముకొఱకు యత్నించుచుండ నామె బెదరిన మార్జాలమువలె నోటితెల్ల రక్కఁ బూనసాగెను. ఆమె బరుకులు నాతియంగములనుండి రక్తము స్రవింపఁ జేసి తుంకు మలందుకొన్న పెండ్లికుమారుని శిలాసనము పట్టు కొనఁగెను. అంతలో దుర్గవచ్చి తలుపు గొట్టినందునఁ గమల యామెకు దలుపు దీసెను. దాలతరావు చేసిన చర్యలను దుర్గ కమలాముఖమున విని యట్టి మగనికిఁ దాను భార్యగా నుండుటకు సిగ్గుపడి కమలనూరార్చి మగనిని శూలమువంటి మాటలతో నొప్పించెను. కాని నల్లతాఁబువలె నతఁడు నిరుత్తరుఁడై కమలను వశము జేసికొను నుపాయము వెదకు

చుండెను. ఇట్లతఁ డాలోచనలు సలుపుచుండఁగా నే సూర్యుఁ డస్త శైల శిఖరము నలంకరించెను. రాత్రి యందఱు భోజనము చేసి పండుకొన్న తరువాత నిద్రాసక్తులైరి. రెండుజాములరాత్రి యైనతరువాత దౌలత రావు తాను నిద్రించుచున్న గది విడిచి తళతళ మెఱయుచున్న ఖడ్గ మును గేలఁబూని కమల శయనించు గదిఁ బ్రవేశించి "దురాత్మురాల! కమలా! నీవు నాకు దక్కుటకు రానిదానవు. నీవుండిన నేమి చచ్చిన నేమి? నిన్నిప్పుడు చంపివైచెద" నని ఖడ్గ మామె మెడమీఁదనుంచి యొక వేటువేయఁ గత్తినెత్తెను. అంతలో నామె ముఖవికాసచంద్రి కలు కోపావేశాంధకారమును బాపినందున, "ఈమె నిప్పుడు చంపను. ముందీమె యుండినను తప్పక నావశము గాఁగలదు. కాకపోయినచో నప్పుడే తుదముట్టించెద" నని తన దుష్ప్రయత్నము మాని మఱల లోపలికిం జని నిద్రించెను. నాలుగుగడియలరాత్రియుండఁ గమల మెల్ల గను మేలుముసుఁగు దిగజాఱవైచికొని యెవరితోడను జెప్పక గృహ మునుండి వెడలిపోయెను. ఎక్కడి కరిగినదో యెవ్వరు నెఱుఁగరు. ఉదయమున దుర్గయు దౌలతరావును గమలం గానక కలవరపడి దుండిరావును, లక్ష్మణుని, వెదకుమని పంపిరి. అందు దుండిరావు వెచ్చ టనో గంజాయిద్రాగి మత్తుగొని పండుకొని సాయంకాలమువచ్చి కమల కనబడలేదని చెప్పెను. దీపములు పెట్టిన తరువాతఁ లక్ష్మణుఁడు వగర్చుకొనుచువచ్చి దౌలతరావుతో రహస్యముగ "అయ్యా! వల్ల మందుచెట్లతోఁటలో నున్ననూతిలోఁబడి కమల చచ్చినది. శవ మొక గడియక్రిందట తేలిన" దని భయపడుచుఁ జెప్ప దౌలతరావు తల యూఁచి, "సరే భయమేమి? నేను చేయవలసినపని తానే చేసికొనినది. కాని యెవ్వరికిఁ దెలియకుండ దహనముచేయుము" అని వానికి నాలుగు రూపాయలిచ్చి వానిని, దుండిరావును బంపెను. వీరిరువురు తోఁట లోనికిఁ జనునప్పటికి నూతియొద్దను నొకవృద్ధుఁడును నొకపడుచు వాఁడును నపుడే తేలినశవమును జూచి విలపించుచుండిరి. అందు

వృద్ధుడు, "అహల్యా! నిన్ను బలవంతమరణముపాలు చేయుటకే వాని కిచ్చి పెండ్లి చేసితిని. కాకున్నచో నీకు నేఁడి కింతచేటుకాలము రాదు" అని విలపించుచు ఇంక వడఁకుచున్నాఁడు. వాగినూగార్గ్యి యిది యేడవఁదగిన సమయము కాదు. ఎవ్వరో వచ్చుచున్నారు వడివడిగారండి వానిని గెంటి కొనిపోయెను. తరువాత దుండిరావును లక్ష్మణుఁడును మెల్లగా శవమును బయటికిఁదీసి కొనిపోయి దహనము చేసిరి.

తొమ్మిదవ ప్రకరణము

ధరణీరమణికిఁ గాలపురుషుండు పట్టిన ధవళచ్ఛత్రమువలె చంద్రుఁడు గగనభాగము నలంకరించి చెట్లకుఁ బర్వతములకు సమస్తపదార్థములకు సఫేదుపూఁతపూసిన తెఱఁగున నవవెన్నెల వ్యాపింపఁజేసి వాని కపూర్వధావళ్యము నొసంగెను. ఆవెన్నెలలోఁ దనయజమానుని యాజ్ఞ శిరసావహించి దుండిరావు మహేశ్వరపురసమీపమునకున్న గూడెముఁజేరి యందున్న ఋషికుటీరమును బ్రవేశించెను. ఋషి వానిం జూచి యాలింగనము జేసికొని, 'నాయనా! తండ్రీ! నీవు వచ్చితివా! మన ఖండోజీ మృతినొందినాఁడుగదా. దౌలతరావు చేయునదియేమి' యని యడుగుటయు దుండిరావు వానికిఁ దత్తరముచెప్పుటకు యత్నించుచుండగ నింతలో దీర్ఘకాయుఁడును మహాసత్త్వుఁడునగు నొకసన్యాసి మనుష్యుఁడు కుటీరముఁజొచ్చి హరిస్మరణ భాషణాటంకనము గావించెను. ఆపురుషుని గడ్డము కాయమునకంటెఁ గొంచెమునల్లనై జుట్టువలె నతిదీర్ఘమై యుండెను. అతనిశిఖరమున నల్లుకొన్న జడలును జడలనడుమ నతఁడు చూడామణిగ నుంచుకొన్న నెమలిపింఛమును, మెడను ధరించిన పలురంగులుగలపూసలును, చేతనున్న గండ్రగొడ్డలియు నతఁడు పర్వతప్రాంతములవసించు నాటవికుఁడని తెలియఁజేయును. చింతనిప్పులవలె నుండువానికన్నుగవ

నుండి వెడలుదృష్టి లాతిగుండెకల దుండిరావునకుఁ గూడ భయంకరమై యుండెనన నింకఁ జెప్పవలసినదియేమి? అతఁడు లోపలఁ బ్రవేశించి తన మోటుమహారాష్ట్రపుమాటలతో నిట్లనియెను. 'తాంతియా రాలేదా? ఈకుండిరావు వచ్చి మీతో నేమిచెప్పినాఁడు? మన కితఁడు చెప్పినట్లు చేయవచ్చునా' అని యన ఋషి, "ఓయీ గండా! వచ్చికూర్చుండు" మని నిమ్మళముగ, "నావంటి వవలసినయది కలదు నీకు కుండిరావు చెప్పిన మాటలువిను" మని సందేశ మెత్తిఁగింపుచు దుండిరావును హెచ్చరించెను. అనంతరము కుండిరావు మెల్లమెల్లగా నిట్లుపలికెను. "ఓయీ గండాభిల్లుఁడా! మనపుణ్యము పుచ్చినది. జస్వంతరావు. దౌలతరావు, గోమాజీరావు మొదలగు ప్రబలులు రాణీతోఁ బగసాధింప గత్తిగట్టి నారు. అందుచే నీవు నీభిల్లసైన్యముతో వారికి సహాయముగవచ్చి రాణి నెదిర్చితివేని యుభయులకును లాభముండును. నీవు దోచుకొన్న సొమ్ము నీవే కైకొమ్ము. అదిగాక మలహారురావు హోల్కారు మరణమునొందినప్పుడు తనమనుమఁడు చచ్చెనేని కోడలు మరల నొకని దత్తము జేసికొనవలయునని మరణశాసనమును వ్రాసినాఁడు. వారి బంధుగులకుత్తినాఁడె యున్నాఁడు. మనవా రాబాలుని హోల్కారుగఁ జేసి కొద్దిదినములలోఁ బట్టాభిషేకము జేతురు. క్రొత్తహోల్కారు నకు మీరు సహాయము సేయుఁడు.

ఋషి—ఆహోల్కారుఁడు నీ నెఱుఁగుదును. ఆహా! యుక్తి బాగున్నది. గండా! నీకు సందేహమెందుకు? అహల్యాబాయి సింహాసనముమీఁద నుండదు. రాధాకాంతరావుతోఁ జెప్పినాను. శ్యామసుందరదత్తు నాతో మాటలాడినప్పుడు నేను వారిశత్రువు వల్కితిని గాని నేను వారిసంహారము జూచువాఁడను. మలహారురావు బలాత్కారము జేసినాఁడు. అతని నే నిపుడు తీర్చుకొందును. దేశమును మంగలములోఁ బెట్టి వేఁచి వైవవలెను. నీరెండువేలభిల్లసైన్యముతో దోపిడి

వెంటనే ప్రారంభింపుము. నీకు నా దీవన నిచ్చెదను. ప్రజలకు నావయస్సునుబట్టి నాపై మిగుల భక్తిగలదు. వారు నా మాయాసముద్రమునఁ బడి మునిఁగినవారలు. నీవు జంకకుము.

గండాభిల్లీలపలుకుల నాలకించి యడవిజంతువులెల్ల ఖణిల్లని యొక వింతకేకవైచి "యిదిసరి. యిదిసరి. నాతమాషా చూడుము. ఈపని నెఱవేరునేని నాయొద్దనున్న పోతులను శ్రీకాళికి బలియిచ్చెదను. వారికిని కొందఱ మనుష్యులని బలియిచ్చెదను. దుండీ! నేనిందులకు సమ్మతించితినని మీదాలతరావుతోఁ జెప్పుము."

దుండీ—మలహారురావు మనయీఋషికి నమస్కారము చేసెను. అహల్య కమలాబాయిని వివాహమాడవద్దని దాలతరావును నిందించి యనరానిమాటలని పరిభవించినది. అదిగాక కమల నూతిలోఁబడి మృతినొందినది కాఁబట్టి దాలతరావు రాణీపైఁగల కసిదీర్చుకొనుటకు మిమ్ము గలియఁగోరినాఁడు. ఇది ఋషికిని మీకును నిష్టమని ప్రభువుతోఁ జెప్పి క్రొత్తమల్హారుపట్టాభిషేకప్రయత్నములు చేయుచుండెదము. నీవును దోఁపిడి నారంభింపుము.

అనిచెప్పి ఋషికి నమస్కరించి గండాభిల్లునొద్ద సెలవుగైకొనఁబోవుచుండ నొకమనుష్యుఁడు పదునేడువత్సరముల బాలుని నొకనివెంట బెట్టుకొని వచ్చెను. ఆవచ్చినమనుష్యుఁడు సర్వలక్షణముల గండాభిల్లు కంటె నెక్కువ విలక్షణముగను, నెక్కువభయంకరముగను నుండెను. కాని యతనికంటె నొకయంగుళముపొట్టి. గండాభిల్లునికంటె పొట్టియగాక యతఁడు వానికంటె ముక్కుగూరుఁడు. వెంటనున్న బాలుఁడు గడగడవణఁకుచు బిత్తరిచూపులు చూడసాగెను. అతఁడు సౌందర్యశాలి. తాంతియాభిల్లుబాలునితో ఋషికుటీరము జేరి గండాభిల్లుని జూచి, "ఓరీ! నీనిమిత్తమీసుందరుఁడగు పిల్లవానిఁ దెచ్చినాను. పునహానుండి యింకొక్కవాడింటూరునగరమునకుఁ బయనమై పోవుచున్నాఁడు. ఈతని నీయిష్టము

వచ్చినట్లు చేసికొమ్ము” అని యాబాలుని చేయిపట్టి లాగి చూపెను. ఋషి వానిమొగమును దీపపు వెలుఁగునఁ బరీక్షించి చూచి “యీతఁడు కాళికి బలియిచ్చుట కుపయోగింపఁడు. తీసికొనివెళ్లి బలియిమ్ము” అని యుత్సాహము గల్గునట్లు పలికెను. పంపుటయు నబ్బాలునిగుండె జల్లుమని నిలువెల్లఁ జెమటలు పట్టెను. పట్టినతోడనే, ‘అయ్యో’ యని కేకవైచి ఢభాలున మూర్ఛిల్లి నేలఁ ద్రాలిన మోడువలెఁ బడి స్మృతి దప్పియుండెను. శాంతియూ వానినిజూచి మహాక్రోధముతో “దొంగవేషము వైచెదవా? బద్మాష్” అని కొరడాతో ఛెళ్లుఛెళ్లున వీఁపుపై రెండుపెట్లుఁ జఱచెను. కాని భయావేశమే కవచముగాఁ గల యాబాలుఁడు దెబ్బలవలన మేల్కొనఁడయ్యెను. “ఇక్కడనే యీతని బలిపెట్టుదముగా” యని శాంతియూ భిల్లు గండాభిల్లుని వెంట బెట్టుకొని యాబాలుని శవమువలె మోసికొనిపోయిరి. ఈబాలుని ప్రాణముల నెట్లయిన రక్షింపవలయునని దుండిరావునకు నదుద్దేశము గలిగినది. కాని యామాట వారితోఁ జెప్పినచో వారు తన్నే చంపుదురని భయపడి యూరకుండి మెల్లగాఁ దన స్వామియొద్దకుఁ జనెను.

ఇదియైన కొన్నిదినములకే దేశమునం దక్కడక్కడ బందిపోటులు, కన్నపు దొంగతనములు, దారులు గొట్టుటయు నారంభమై దేశమంతయు నట్టుడికిన ట్లుడుకసాగెను. స్త్రీలను జెఱపెట్టుట, దొంగతనము మాన్పి జన ప్రాణములకును నైశ్వర్యములకును భంగము లేకుండఁజేయుఁడని జనులందఱు రాణితో మొఱ్ఱలు పెట్టుకొని యీరాజ్యము నుండి పారిపోవుదుమని చెప్పిరి. నిరంతరమును గ్రామములు పరశురామప్రీతి యగుటచేతను, జనులు పురుగులవలె వేఁటాడఁబడుటచేతను సహాల్యకాయి ప్రజల యధైర్యమును స్వసైన్యద్రోహమును దన యసహాయస్థితియు నరాజకమును జూచి విసిగి చేయునదిలేక దుఃఖితయయి రాజ్యభారమును విడిచి మంత్రులకు లోఁబడుట యోచితమని

రోధించుటకుఁ గూడ సిద్ధముగనుండెను. అట్లుండి, రాధాకాంతుని శ్యామసుందరుని బిలిచి యామె వారితో నిట్లనియెను. "అయ్యా! ఇఁక నారాజ్య మెందుకు? నేను దీనివదలి కాశీనగరముఁ జేరి విశ్వేశ్వర స్వామివారి చరణముల నాశ్రయించుట మంచిదని తోఁచుచున్నది. పరమభక్తురాలగు కమలాబాయి నిష్కారణముగా నూతిలోఁ దిగి చచ్చినది. ఆ నేరమునకు బట్టుకొని యీపాపాత్ములకు శిక్షించువారు లేరైరి. మీఁదుమిక్కిలి జస్వంతరావు ప్రేరణచే రఘునాథరావు మనపై దండువెడలునఁట! అది నిజమని పీష్వాసభలో నున్న దాదాజీ గోక్లా తనతోఁ జెప్పెనని మన కృష్ణాపంతులు నిన్ననే పూనానుండి వచ్చి చెప్పినాఁడు. భిల్లు లోకమూల ప్రజలను మాడ్చుచున్నారు. ప్రజలు నాజీవనమున కుసూరుచున్న తరువాతి నారాజ్య మెందుకు? కన్నీలు గైకొని సుఖయించుటకా! నేనేమి చేయుగాను" అని నిర్వేణ్ణురాలై పలుకు మహారాణినిఁ జూచి రాధాకాంతుఁడు "అమ్మా! యీ దురాత్ములు లోఁబడకపోరు. పాప మెన్నఁడును నెగ్గదు. నేను, శ్యామసుందరదత్తు, తుకాజీ, శివరావు నా జీవములతో నుండగ నిందూరు రాజ్యలక్ష్మి యీ దురాత్ములచేఁ జిక్కదు. మీరు మాకు ధైర్యము జెప్పవలసినది. మీరు ధైర్యపడకుందురేని మే మెంతెంత కార్యములనైన సాధింపనేర్తుము. విచారము వద్దు. అమ్మా! యీ ముక్తాబాయికి శరీరమున సుఖముగ నున్నదా? దాసి యెట్లున్నది" అని పలుక అహల్యాబాయి, "నేను మిమ్ము నమ్మియున్నాను. నీవును శ్యామసుందరదత్తును పోయి, దొంగలఁ బట్టుకొనుఁడు. మఱియొక విచారము నాకు లేదు. నీవు పంపినదాసీమూలమున నా కూఁతురు బ్రదికినది. అది కడుచమత్కారి. వచ్చువారిని నవ్వించును. సీతాబాయి మొగము జూచి నన్ని విచారములు మఱచును." అని చెప్పెను. శ్యామసుందరుఁడంత "అమ్మా! యిదె నేనును రాధాకాంతరావుగారును వరిగి దొంగలలో ముఖ్యులఁ బ్రాణములతోఁ దెచ్చి మీకప్పగించెదము.

నిలవానంగుండు పోనొదము. తుకాజీని సైన్యముతో సిద్ధముగ నుండు మని యాజ్ఞాపించుము" అని రాఘాకాంతరావును దత్తుడు రాణిని వీడ్కొని పోయెను.

ప ది య వ ప్ర క ర ణ ము

సూర్యరశ్మి సోకినన్ మొక్కండు నెఱుఁగనట్టి గీచమానని దిట్టమవి యని చెప్పఁదగిన వింధ్యపర్వత ప్రాంతభూమియందు దోకనోట, కొండ గుట్టలచే నావరింపఁబడు నొకకోనలో నొకనాఁడు దట్టమైన నాకాశ మాను బీటలువాఱఁజేయు మహాకోలాహల మొదవుచుండెను. అచటి మృగములవలె ఘీంకారావి భయంకర ధ్వనులతోడ భిల్లులందఱు మహా వేశము నొంది భక్తిపారవశ్యముచేత నావలు ప్రత్యక్షముగఁ గట్టబడిన బాలకునిపై దృష్టులు నిగిడ్చిరి. ఆ బాలకుని శరీరమంతయు కేఁపుగ గంధము పూయఁబడెను. మొగమున నెఱ్ఱని కుంకుమబొట్టు పెట్టి యుప్పొంగిపొంగ యుండఁబడిన తలనుండి సికిరించుచుండు చార ఏకధార బిందువులఁబోలు రెండుకన్నులనుండి బాష్పజలము లొలుక నా బాల కుండు భిల్లులయొక్క శ్రీకాళికి బలియీయఁబడుటకు సిద్ధముగనుండెను. అతని హృదయస్థిత దుఃఖమును వేఁడికన్నీరు తెలుపుచుండెనే కాని మాటుమాటలు తెలుపుటలేదు. వెనుక తాంతియాభిల్లు ప్రోవలోఁ బట్టుకొన్న నుండగా కాకుఁ డిగుబాలుఁ డాదినముననంతా భిల్లుచేఁ దమదేవతకు బలియీయఁబడు చుండుటయే యీకోలాహలమునకుఁ గారణము. అమితానందరసమున నోలలాడుచు భిల్లులు భిల్లాంగనలు నుండెబల్లివలె చెట్టునకంటిపెట్టుకొని యమితదుఃఖరసమున నీవత్స యముల ప్రయాణమునకు మూటగట్టుకొనెను. అప్పుడు వారిలోఁ గులపెద్ద తళతళ మెఱయుఖడ్గముఁ బూని యొటునుండి నఱకుటకు సులువుగ నుండునో యని కత్తి నెత్తిపట్టి భిల్లులు సింహనాదము సేయ భిల్లాంగనలు చప్పటలు చఱచ నొకట్రప్రేయునవైచెను. అప్రేయుత్తో

బాలునిశిరము తెగి నేలబడవలసినదె కాని యాకుఱ్ఱవాఁడు మెడ రెండవవైపునకు త్రిప్పినందున నాయేటు వానికిం దగులదయ్యె. అంత నాకుమారుఁడు స్మృతిదెచ్చుకొని చేతులుజోడించి గండాభిల్లుని జూచి నమస్కరించి, "అయ్యా! నన్నేల మీదేవతకు బలియిచ్చెదరు. మా తల్లికి నేనొక్కఁడనె కుమారుఁడను. ఈనడుమ నాచిన్నతమ్ముఁడు విషూచికమువచ్చి చచ్చినాఁడు. నేను మాయక్కనుజూచి పోవలయు నని పూనానుండి వచ్చుచున్నాను. నేను తండ్రిలేని బిడ్డను. నాగుల బీదతనము ననుభవించుచు దిక్కులేని నాకుటుంబమును బోషించుటకై నాకు నెక్కడనైనఁ బదిరూపాయలుద్యోగము సంపాదింపవలెనని పుట్టెడాశతో మాబంధువుల నాశ్రయింప నిటు సిందూరనగరమునకు బోవుచున్నాను. నేనేమీ యుద్యోగము సంపాదించి తమ్ముఁబోషిం చునంతటి ప్రయోజకుఁడ నగుదునని గంపంతకోర్కెతో [నాతల్లి నా కయి యెదురు చూచుచుండును. నన్ను విడిచి యీపుణ్యము గట్టు కొమ్ము" అని ప్రార్థించెను. ఆప్రార్థనలు విని గొండలు భిల్లులకును భిల్లాంగనలకును హృదయములఁ గరుణారస ముదయించెను. కాని తాంతియాభిల్లుఁడు క్రాగ్రహముదయించి గుంపువైపు జూచి "ఈపాపాత్ముని వదలవద్దు. వదలినచో దేవి కాగ్రహము వచ్చును. ఇదివఱకు మన మిన్నిపల్లెలుదోఁచినఁ మనము పట్టుపడకుండుట కీమె కారుణ్యమె కదా కారణము. కావున వేగమె తలతెగవైవుఁడు" అని పలికెను. పలికినతోడనె మహాప్యాకారము నెత్తిన వ్యాఘ్రమువంటి యాగుంపు మనుష్యప్రాణములఁ దీయుటలోఁ జిరకాలానుభవముగల తనకుడి చేతినత్తి శిరము దేహమునుండి తెగవైచుటకుఁ గత్తి మెడపైఁ జేర్చి వాటము జూచి మఱల ఖడ్గము నెత్తెను. అందఱు 'జయభగవతి' యని యఱచిరి. ఆబాలుఁడు కనులు మూసికొని రామరామ యనుచు మెడపైఁ గత్తిపడినదనుకొనెను. అంతలో మూఁగిన మనుష్యసంఘమునందు "వచ్చె వచ్చె, మరాటీదండు మరాటీదండు,"

అని మహాధ్వనులు వెడలెను. వెంటనే ప్రాణములకై పరతెంచువా
రును, ప్రాణములకై పరుగులెత్తువారును, వీఁడ్లు చేతఁబూను వారును,
జెండ్లవలె రాళ్ళుపట్టువారును నై భిల్లభిల్లాంగనాబృందము చిందర
వందరయయ్యెను. ఈసమయమున మరాటీదండు వారిపైఁబడెఁ దత్తసైన్య
సాహ్యమున నుత్తమతురంగముపై నెక్కి భిల్లులనిన్నాలకు రుద్రునివలె
నున్న రాధాకాంతరావును, కుమారస్వామివలె వెనుకనున్న శ్యామ
సుందరదత్తును గానఁబడిరి. గురువు ఖడ్గమును జంకక్రిందఁబెట్టుకొని
పారిపోవుటయుఁ, గొందఱుభిల్లులు గురువుగారిమార్గము నవలంబించు
టయు, మిగిలిన యోటుకులు మరాటులపైఁబడి యెదిర్చి కొంతసేపు
దూరమునుండి శిలావర్షముగురిసియుఁ, గొంతవడి యమ్ములవానల
వర్షించియుఁ, గొంతసేపు ఖడ్గాఖడ్గిని బోరియు, హాహాకారిగా
యుద్ధము జేసిరి. తుపాకులు, పిచ్చుకత్తులు మొదలగు నాగరకశస్త్రసని
మాల్లించుటచే మరాటులు శత్రుసంహారమున నెన్మ నలుపుగల
వారై మోటకయ్యము సేయు భిల్లులఁ దోలిరి. హీరశిఖామణి యగు
రాధాకాంతునకు వీఁపుపై నొక్క కత్తిపెట్టు గాయము తగులుటయు, నీ
దుఃఖ ముపశమింప శ్యామసుందరదత్తుచే భిల్లనాయకుఁడగు గండా
భిల్లు పట్టుబడుటయు నను రెండుకార్యములీయుద్ధఫలితములు. వృద్ధుఁ
డగు రాధాకాంతునకుఁ దగిలినగాయము సహాయకరమైనదగుటచే నలఁ
దగినవైద్యము జరగదని యత్తరిని గొంత బందీచేయించి తగుపరివా
రము నిచ్చి ముందుగా నిందూరునగరమున కంపి తాను వెనుకనుండి
దొంగను దీసికొనివత్తునని చెప్పి యాతని నంపెను. యుద్ధము జరుగు
చుండఁ గొందఱుభిల్లులు బలియీయఁబడుటకు స్తంభమునకుఁ గట్టఁ
బడ్డ బాలునికట్లు తొట్రుపాటుతో విప్పి బలబల లాగికొనిపోయిరి.
శ్యామసుందరదత్తు గండాభిల్లుని వెంటఁబెట్టుకొని నలుగురు సేవకు
లతో మెల్లమెల్లగఁ బయనము సేయుచుఁ గడుచున్నములను, పర్వత
ప్రాంతములను దాఁటి రెండుదినములకు మునుపుండి యున్న కుటీర

సమీపమునకు వచ్చి సాయంకాలమైనందున నచ్చట విశ్రమింపఁదలఁచెను. దత్తుతో నున్న నలువురి సేవకులలో నొకఁడు గండాభిల్లునకుఁ బరిచితుఁ డుండుటచే వాఁడతనితో నపుడపుడు పగతురచేఁబడి విన బడకుండునట్లు మాటలాడుచు జాలిగల్గునట్లు కన్నీరు విడుచుచుఁ దన్ను చెరనుండి విడిపింపుమని బహువిధములఁ బ్రార్థించెను గాని కత్తిగఱ్ఱ నులవలె దత్తుఁ దక్కిన భటులు కాచుటచేఁ బ్రత్యుత్తర మిచ్చుటకుఁ గాని చెఱనుండి వాని విడిపించుటకుఁ గాని యాతనికి వీలు లేదయ్యె. గండాభిల్లు తనమనసున మిగుల కష్టమునొందుచు నేర్పునతో కట్టి తన్నహల్యాబాయి యెదుటికిఁ దీసికొనిపోవునపుడు గొప్పవిచారగ్రస్తుడై వచ్చి పెద్దపులివలె నుండి యేపని చేయుటకు వీలు లేకుండఁ జేతులు వెనుకకు గట్ట బడినందున నిస్సహాయుఁడైయుండెను. ఇందూరునగరమున కొక్కక్రోసు దగ్గరకు వచ్చినకొలఁది తన నేరము మొదలైనది సమీపమగుచున్నదని గండాభిల్లు రోదనము సేయుచుఁ దాను జేసినపాపములను, పరభార్య లను రాజద్రోహములను దలంచి బెంగబెట్టుకొని నిద్రాహారములఁ గైకొనఁడయ్యె. గండాభిల్లు చేఁజిక్కెనని విన్నవారందఱు సంతోసించి పండుగ జేసి కొనుచుండిరి. ఈదొంగను శ్యామసుందరదత్తు ఋషికుటీరమునం దుంచి కాలుసేతులు గట్టి నలువురు సేవకుల ను జట్టు కాపుపెట్టి తానును కొక్కెరిసి మేల్కొనుచును యోగనిద్రి తాను వెలుపల నొకమూలచఁ బన్నుండెను. అంతట ఋషి యతనితో, "నాయనా! యీ పాపాత్ముని దొరికినందుకు దేశ మంతయు సంతసించుచున్నారు. దీనిని వేగముగఁ గడతేర్పుము. ఈకార్యము చేసినందుకు నీకీర్తి శాశ్వతమై యుండును. ఈతుడు రాత్రిందు ప్రజను బెట్టిన క్షోభ యింతింతకాదు. వారియుసురు నేఁడు తగిలినది కాఁబోలు" అని ముచ్చటించెను. "ఇది మీ యోగీశ్వరవచనము. మీరు పరోపకారమునకు మేలుఁ జేయుదలఁచు మేలెందుకు సేయరదు. ఇది మీ పిలుపు కాదా" యని దత్తు ప్రత్యుత్తరము చెప్పెను. ఆనాఁడు

మున నొకతురక వెదకికొనుచు వచ్చి "అయ్యా! యిప్పుడు శ్యామసుం
దరదత్తుగా రున్నారా?" యని యడిగెను. దత్తు తత్తరపాటుతో లేచి,
"అబ్దుల్ నబీ! యేమి యిప్పుడు వచ్చినావు? తొందర లేమైన నున్నవా?"
అని యడుగగ, "మహారాజా! తొందరలు లేవు. రాణీగారు మీకు హుకుము
ను జారీ చేయించినారు. అది తెచ్చినాను" అని చెప్పి యుత్తరమును
జేతికిచ్చెను. రాజాబాబు దత్తు దానిపుచ్చుకొని, పాఠ మంతస్వరిగా చదివి యదియు
నని నేల దలవాల్చెను. ఆని యుత్తరమును మడచుచుండెను. ఋషి
యది యేమని యడుగుచుండగనె దత్తు లోపలికేగియు ఋషిని
రప్పించుకొనిపోయి గండాభిల్లును మేలుకొలిపి యిట్లనియెను. ఓయీ! మహా
రాణిగారిట్లు తమకు వ్రాసినారు. చదువుచున్నాను విను "గండాభిల్లు
నిటకుఁ దీసికొని రానక్కఱ లేదు. భిల్లులు, బిడారులు, గొండ్లు మొద
లగు వనవాసు లెందఱమును దిట్టరాజ్యద్రోహము సలుపకుండ బుద్ధిగలిగి
నట్లు వారి కండఱకుఁ జేర్చి వారికి భయము గలుగునట్లు చెట్టునకుఁ గట్టి
గండాభిల్లును ఱేపుదయమున నురిదీయవలెను." అని వ్రాసినారు.
కాబట్టి నీమరణము ఱేపుదయమున నని కఠినముగాఁ జెప్పి తనకుఁ
గొంచెము కన్నీరు వచ్చుటచే నటనుండ లేక వెలుపలికిఁ జని పండు
వెన్నెలలోఁ బచార్లించెను. గండాభిల్లు దత్తువచనములు విని పిడుగు
పడినవానిచందంబున కట్టబొమ్మయై యపుడే చచ్చినట్లుండెను. తరు
వాత ఋషి వానిని గొంత యోదార్చెను. ఆపండువెన్నెలలో నాఁటి
రాత్రి దత్తునకు గండాభిల్లుయొక్క మరణవృత్తాంతమును దెలుపవలసి
వచ్చినందులకు విచారమేగాక యుత్తరయొక్క విచారముగూడ జ్ఞప్తికి వచ్చెను.
ఆనాఁటి పూర్ణచంద్రసందర్శనముచే దత్తుయొక్క మోహాంబురాశి
యుబ్బి యలయమానాతిశయితములగు మహామోహతరంగము లున్నత
ములగుటచే వాఁడుమీఱెను. కమలయొక్క ప్రదర్శనమును వ్యథ
సంహారమును మొదలగు నాఁటిదినములెల్లఁ గన్నులకుఁ గట్టినట్లైనటుఁ
గనఁబడి దత్తున కించుకసేపు గండాభిల్లుపై మఱపు గొల్పి రాజభక్తిని

కూడ మఱపించెను. అందుచే చిత్తనైర్మల్యంబు చెడినందున నాతఁడు లేచి జాగ్రతగ నుండుమని సేవకులతోఁ జెప్పి వానిని ఋషికప్పగించి తనకుఁ గమలాదర్శనమైన స్థానమునకుఁ జనెను. అచట "హా సుందరీ! హా కమలా! నీవింత యల్పాయుష్మంతురాలవైతివే? వ్యాఘ్రముబారి నుండి తప్పించుకొంటివి గనుక చిరకాలజీవివగుదు వనుకొంటిని గాని యింతలో నిట్టిబలవన్మరణము గలుగునని తలంపనైతిని. నీవు స్వర్గమునకుఁ బోవుచు నాహృదయము నపహరించుకొనిపోయినావు. నన్నుఁగూడ నీసాన్నిధ్యమున కేల కొనిపోరాదు? నిన్ను జూచిన కన్నులతో నింకనొకకన్యను జూడఁజాలను. నిన్నుఁ దలఁచిన మనసుతో నింకొకకన్యను దలఁపఁజాలను." అని విలపించి యూరటలేక "ఇచ్చట నేకదా నీనిమిత్తము నే నద్దుష్టవ్యాఘ్రమును వాఁడికోలలచేఁ గూలనేసితిని. ఇచ్చోటనేకదా నిన్ను వందింపఁ గడఁగుటఁబట్టి నామనసార నీ వింగితము తెప్పవాల్చక చూచుచు నన్నుఁ గూర్చుండఁ బెట్టినది. ఇందేకదా నీవు నన్ను వాలుచూపులఁ జూచి నాకానఁగొల్పినది." యని యానాఁటి చర్యలెల్లఁ దలంచి యాయాస్థానముల కరిగి కూర్చుండుచును లేచుచు, బవ్వళించుచు మన్మథబాణప్రహారముల కోర్వక విహరించుచుండెను.

పదునొకండవ ప్రకరణము.

ఇట్లు శ్యామసుందరదత్తు విచారించి విచారించి ప్రొద్దుపోవు నప్పటికి రమారమి జాము రాత్రియయ్యెను. అందుచేఁ జాలనాలస్యమైన దని యెంతసేపు విచారించినను గతజలసేతుబంధనమే కాని వ్యక్తినొంది నకముల మఱలరాదని యోజించి ఋషికుటీరాభిముఖుఁడై చనెను. చనుచు మార్గమధ్యమున "తెల్లవాఱుచున్నది. గండాభిల్లునకు నేను మగిడి యుండవలెను కాఁబోలు. ఈవఱకెన్నఁడు నిట్టిదారుణకార్యము నేనొనర్చి

యుండలేదు. ఈపని నాపాలఁ బడినందుకు నాకు మిగులఁ గష్టముగ నున్నది. నేనట్లుచేయఁజాలను. అయినను రాజభక్తియుఁ బ్రజాక్షేమమును జూచి యుద్ధురాలనైనను జంకుపడక రాణిసెలవు తప్పకుండ" యని తనలోఁ దాను . వితర్కించుకొనుచు సేవ్యభృత్యునకు ద్రావు వేయించి యఁకి దీయఁ గూడదనని యోచింపుచు నిరుత్సాహులనున్న మహోన్నత ముఁ బరీక్షించుచు నడవసాగెను. ఇట్లు నడచినడచి యొక కొంత సేపటికి ఋషికుటీరసమీపమునకు నరుగుదెంచి యచ్చట గుమ్మము ముందరఁ గన్నుపొడచునట్లు కుంకుమనీటివలెనున్న రక్తమును జూచి యాశ్చర్యమునొంది స్తబ్ధాంతపడి నిలువఁబడెను. నిలిచి నలుదెసలు బరికింపఁ దనసేవకులలో నొకనిశిర మొకవైపునను మొండెమొక వైపునను బడియుండుట దనకన్నుల కగుపడఁగా దత్తు చిత్తము తత్తరమంద లోఁగలఁకఁ జెందెను. చటాలనతోడనే వాని యాశ్చర్యమేమని చెప్పుదును. కుటీరములోఁ దన ముప్పదిగ సేవకులుగాని గండాభిల్లు గాని కనఁబడకుండిరి కాలుచేతులు వెనుకకు విఱుగఁగట్టఁబడుటచేఁ గదల మెదలనేరక నోటఁ గుడ్డలు గ్రుక్కఁబడుటచే మాటలాడనేరక యొక మూలఁ బడియున్న ఋషిని మాత్ర మతఁడు చూచి చెల్లఁగా వానిని లేవనెత్తి యొకచోటఁ గూర్చుండఁబెట్టి కట్లువిప్పి నోటనున్న గుడ్డల నూడఁదీసి యావైచిత్ర్యమునకుఁ గారణమడిగెను. ఋషి కొంతసేదదేరి పీరగసముతో నిట్లు చెప్పెను. "నాయనా! నీవేల యడిగితివి? నీ కొంత నాకొంపగూడఁ దీసితివి. నీవెట్టి పాపపుగడియల బయలు దేఱితివో, నీవు కుటీరము వెడలినతోడనే నలుపురు భిల్లులు మాపైఁ బడిరి. తరువాత నేమిచెప్పుదును తండ్రి! విశ్వాసముగల శూరశిఖా మణియగు నీసేవకుఁడు కావలి కాచుచు వారి నెదుర్కొనవా రొక్క ముహూర్తమున వానిని దమకత్తిక్క నరకేసిరి తరువాత, నేనదిరింపఁ బోవ నన్నిట్లుచేసి చెఱలోనున్న గండాభిల్లును వదలించుకొని వారి పోయిరి. వారరిగిన కొంతసేపటికి ముప్పదిగ సేవకులు మెలఁకువ దెచ్చుకొని నాస్థితిని జూడరయి దొంగ లేఁడని భయపడి తొక్కిడిగా

వనూత్రిగి. ఇంతమంచి నేనేమియు నెఱుఁగను. నాకుటీరమున నిట్టిపని జరిగినందున నన్నుఁగూర్చి ప్రజలేమని చెప్పుకొందురోయని నాకు దడ కొట్టుకొనుచున్నది. పాపము, పుణ్యము భగవంతునికే తెలియుఁగును" అని ఋషి తనవాక్యము సమాప్తము చేయునప్పటికి, గత్తున విచారాగ్నిదగ్ధ సముద్రమగ్నుఁడై తనజీవనము సమాప్తమయ్యెనని యెంచుకొనెను. ఈ సేవకులె వారిని విడచిరో భిల్లులే వదలించుకొనిపోయిరో యెఱుఁగ నంశయము నొందుచుఁ దన భవిష్యదభివృద్ధి యను వృక్షమునకుఁ బిడుగుపాటువలెఁ దటస్థించిన యీయాగ్రహమునకు వగచుచు నిశ్చేష్టుఁడై గోడకుఁ జేరఁబడి కూర్చుండి యిట్లు విలపించెను. "హా దైవమా! ఎంతపని జరిగించితివి! నాకీ విరహతాపము నాపాపముచేఁ గలిగి నదిగాఁగోలేను! ఏల ఖైదీని విడిచి యేమరితిని. ఏమొగము బెట్టుకొని యింక నిందూరు పోవుదును. ఏమొగము బెట్టుకొని యహల్యాబాయి రాణి మొగముఁ జూతును. నేనేమో సంస్థానమునెల్ల నుద్ధరింపఁ గల సమర్థుఁడ ననియుఁ గృతజ్ఞుఁడ ననియు నన్ని కార్యములందు రాణియు రాఘాకాంతరావును వినియోగింప నేను నామాతురుఁడనై చేతులార దొంగను వదలుకొంటిని. ఆ దొంగ పారిపోయెనని నే నెంత చెప్పినను నామాట లీకుత్రదినములలో నమ్మువా రెవ్వరు? జస్వంత రావుతోఁ గలసి దొంగను నేను విడిచితినని జనులు నన్నాజన్మాంతము కళంకునిగ నెన్నుదురు. నే నిచ్చట మృతినొందక యిందూరు పురి కేల పోవలయును? అయినను రాణితో నాతప్పు విన్నవించి ప్రథమలోపము క్షమింపుమని యామె పాదములపైఁ బడెదను. నాకంటె నాసేవకుఁడె కృతజ్ఞుఁడుగదా! రాణిసొమ్ము దినుచుండుటచేఁ దన ప్రాణములను రాణికిచ్చి రాజఋణమును దీర్చుకొనెను. ఇంతచదువు చదువుకొని రెండవ యధికారినై యెదురాకలఁ జేతముగల బంటు రాతువాటి రాజభక్తిని జూపఁజాలనైతిని. ఛీ! నాబ్రతుకేల!" అని పరిపరి విధములఁ జింతించుచుండగలో సేవకులు మువ్వురు దీన

ముఖులై వచ్చి శ్యామసుందరదత్తుని యెదుట నిలిచిరి. దత్తు వారిని గనుఁగొని దిగ్గున లేచి, “దొంగ యేమైనాఁడురా” యని యడిగెను. అడుగుటయు వారు కన్నీరు తమనిర్దోషత్వమును దెలియఁజేయుచు దత్తు పాదములపైఁబడి, “స్వామీ! మేము మువ్వురము ప్రార్థించుచుంటిమి. మా కన్నిదలో నీ గూఢమయ్యెల్ల జరిగినది. మేము లేచునప్పటికి ఋషి బద్ధుఁడై యుండెను. మా ప్రియమిత్రుఁడగు మా సేవకుఁడు నిహారణ మాగ మృతినొందెను. మేము మేలుకొనవచ్చిన తరువాత దొంగలు దొరుకుదురేమో యని వెదకుకొనిపోతిమి కాని మా ప్రయత్నము వ్యర్థ మైనది” అని రోదనము సేయుచుఁ దత్పాదములు విడువక యున్న వారికి హెచ్చరికపుట్టఁ బలికి యా భయావహ స్థలము విడిచి ఋషియొద్ద సెలవు గైకొని పయనము సాగించెను. ప్రాణములకు మానములకుఁ గూడ హానికరములగు కని తానే చేజేతఁ జేసికొంటినని యు రాధాకాంత రావునకుఁ గూడఁ దనయొక్కయు ప్రతిష్ఠ సంఘటిల్లునని యు, రానే యుక్తవిషయములను దన్ను దూషింపదనియు, నెత్తింగి యారంభమున విచారఘోరము మెండగుటచే నాహారనిద్రలమాని హెచ్చరిక లేమిచే నడక చకచక సాగక మెల్లగ నిందూరుపురి కరుగుచుండెను. త్రోవలో సేవకులలో నొకఁడు దత్తునకనుగొని, “అయ్యా! మన ప్రాణముల రక్షించుకొనుట కుపాయ మొకటి కలదు. దొంగ పారిపోయెనని చెప్పు టకుమారు దొంగ నురిదీసితిమని మనము చెప్పినచో మన ప్రాణములు దక్కును.”

అని శ్యామసుందరుఁడు తన సుందరముఖమును మందహాస మలంకరింప “ఓయీ పిచ్చివాఁడా! అబద్ధమాడినచో దాగునా? భగవంతుని మొదుట మనము దాఁచగలమా? అన్యాయము పైకెన్నఁ డైనఁ బొక్కకపోదు. ఆలోచనఁ గట్టిపెట్టి మనమందఱము నిజ మొప్పుకొందము. పైన దేవుఁడున్నాఁడు” అని మందలించి మోసతెగని పయనమునఁ దత్తు మాతామహగ్రామమునఁ దనసోదరినై నంబ్రాడిక యా

వాటిమధ్యాహ్నము రెండుఝాములకు నిందూరునగరముఁజేరి రాధాకాంతునియింటికిఁ జనక తనప్రయాణము నెవ్వరికిని జెప్పకొనక మృత్యుదేవత కెదురుగునవ్వాహము సేయువాని తెఱంగున నతిధైర్యముతోఁ గోటకుం జని రాణికిఁ దనరాక నెఱుఁగఁజేసెను. రాణి యుత్తరువుప్రకారము లోనికిం జని శ్యామసుందరుండు నిలిచినతోడనె యామె యాత్రముతో, "గండాభిల్లు నురిదీసినావుగాదా? యెప్పుడు వాఁడేమన్నాఁడు? భిల్లులకు బుద్ధిచెప్పితివా" యని యడిగెను. ఆమాటలకుఁ బ్రత్యుత్తర మంతటిమాత్రముతో నీయక కొయ్యవలె నిలువంబడియున్న దత్తుంజూచి యామె, "ఏమిది పలుకవు? వాఁడేమయినాఁడు? చెప్పవేమి?" యని తొలుతకంటె నెక్కుడయాత్రముతోడనే, నెక్కుడువేగముతోడను దత్తుచే బలుకరించెను. అంతట వారిట్లు మాటలాడిరి

దత్తు—(చేతులుజోడించి) అమ్మా! యేమని చెప్పుదును! గండాభిల్లా పారిపోయినాఁడు.

అహల్య—(చెవుల నీటలకు పడునట్లు దామె చనుఱుచుకకు తగిలిన తప్తలోహమువలె మూర్ఛితురాలై) నీ వింకఁ బ్రాణములతో నుండఁగనే?

దత్తు—నే నీవార్త నేలినవారికి విన్నవించుటకు జీవచ్ఛవమునై యున్నాను.

అహ—ఓరీమూర్ఖుఁడా! రాజద్రోహీ! ఇప్పుడంత రావుప్రభువులతోఁగూడి రాధాకాంతరావు కష్టపడి పట్టుకొన్న దొంగలవా లంచములు గ్రహించి వదలిపెట్టి దొంగ పారిపోయెనని చెప్పుట కింకను బ్రతికియున్నావా? ఇంతదూరము రానేల? అచ్చట నెందుకు నీవు పొడిచికొని చావవైతివి? నీప్రాణములు నీకు దక్కనిత్తు ననుకొంటివా? యేమి పశువా?

దత్తు—అమ్మా! అది నా రాజద్రోహమువలన నైనదిగాదు. పొరపాటు.

అహా—ఛీ! సిగ్గులేక మాకేల చెప్పుకొనెదవేల? పొగరుబోతా? చేజిక్కిన యువరాజుని క్షేత్రులార విడచితివి పౌరబోట్లగురు? ఛీ! నా యెదుట లే. నీ మొగము జూచి నేను భరింపజాలను. నీ యూకున్నవు నేటితో పుట్టినదియునది. నా మంచితనము నాయాదరణము నీకు విషమైనది. ఓరీ, ఎవరురా వీని చేతులు విఱిచి కట్టి వీనిని బట్టుకొనుండు. రాధాకాంతుని బిలుచుకొని రమ్ము.

ఇట్లు మొత్తని లేతపిల్లపై సూంకించు నాగసింగమువలె రూక్ష వచనముల వ్యాఘ్రనుం దత్తుని నొప్పించి వాని నొక భటుని యధీనము జేసి రాధాకాంతాదుల రాకకు సమయము నిరీక్షించుచుండెను. దత్తుతో గూడ వచ్చిన యిద్దరి సేవకులలో నొకడు రాధాకాంతుని గృహము నకుం జని జరిగిన వృత్తాంతమంతయు వాని కెఱింగించెను. దత్తుని తన కుమారునికంటె నెక్కువ ప్రేమతోం బెంచుకొనుచున్న రాధాకాంతుం డాకస్మిక దుర్వార్తచే నడుము విఱిగినట్లు సార్వలుండై తాను నాటిన మొక్క నిర్మూలమగుసమయము వచ్చినదని విచారింపం దొడంగెను. ఇంతలో రాజసేవకులు వానిని బిలువవచ్చుటచే నాతండు భయపడి తనగాయపుబాధ పూర్ణముగం గుదురనందున మెల్లమెల్లగా జేతికఱ్ఱ సాయమున నడచుచు సంతిపురమునం బ్రవేశించి నరకాసుర సంహారణోన్ముఖుం డగు సత్యభామవలె వెరపుగొలుపు చూపులుగల యాహల్యను గని యుచితవచస్సాగముల నొసగ్రి యెదుట నిలిచెను. అంతట నచట నీక్రింది వ్యవహారము జరిగెను.

అహా—ఏమయ్యా నీకు నేను మేకలమందలోం బెద్దపులిని దెచ్చిపెట్టినావు సుగుణములకెల్ల నిలయము మెచ్చితివి కాదా. రాజభక్తికిం బెట్టినది పేరుగదా యిక్కేడు? అగుణము లేమైనవి? దొంగను బిల్లంగా బంపినాడు.

రాధా—అమ్మా! జరిగినసంగతి యేమో మీరు విచారింపవలెను. అంతవఱకు నతనియుద్దేశ మదియని చెప్పందగదు కాదు—

అహ—నీకింతకృతఘ్నత కలదనియుం దుండుటచేతనే యింత వఱకుఁ గ్రిందట తేనఫ్రాసిన క్షత్రియుడు నీమూర్ఖునిచే నిష్కారణముగ మేము వంచింపఁబడితిమి. జస్వంతరావు మొదలగువారు నన్ను నాఁడి యిపుడు నగరా? కుమిన్న యెవన్నగాని నేమభయమ్మత, వ్యర్థకాలనైతిని. ఇటువంటి పాపాత్ముని విడువరాదు ఓ యోగా శ్యామసుందర! రాజ ద్రోహము చేసిన నీకు మరణదండనమే విధింపవలెను. అయినంగాని నాకో పాగ్ని చల్లారదు.

రాధా—(విచారముతో) అమ్మా! బాలునియందు దయయుం పుటకు ప్రార్థన.

అహ—ఏమిదయ? దేశమునకు ద్రోహము చేసిన దురాత్ముని విడి చిన దురాత్ముని రాజద్రోహము సల్పిన యపకారిని, శత్రువులతో దూతైన దుర్నీతిపరుని నేనెట్లు శిక్ష సేయకుందును. నీవింతవఱకు మాటల చేత గట్టిపెట్టితివి. ఇకనైన నొకటని యొప్పుట నాయభిప్రాయము కాదు. ఈకుట్రలో నింక నెందఱు చేరిరో విచారించి వారికందఱకు నుచిత మగు దండనము గల్పించుట కర్తవ్యము. కాఁబట్టి విచారణ సలుపుటకై గోమాజీరావువద్దకు నీని నంపెదను. శ్యామసుందరా! నిజాయితియును నీవు దెచ్చుకొనుము. ఓరీ భటులారా! వీనిని చెఱసాలలో నుంచుఁడు.

రాధా—అమ్మా! నేను జామీనుండెద. నాకు వీని నప్పగిం పుఁడు.

అహ—జామీను గీమీను పనికిరాదు. విచారణ కావలయు ను. వీరందఱు నింక నరుగుఁడు.

అని యామె లేచునప్పటి కందఱును జనిరి. శ్యామసుంద రుఁడు మరణదండన విధింపఁబడినను మనోధైర్యము విడువక నిశ్చలుఁడై యుండెను. రాధాకాంతుని ప్రక్కనుండి భటులు గొనిపోవ చెఱసాలకుఁ జనెను. రాధాకాంతుఁడు కన్నీళ్లతో నాతని విడిచి యింటికిఁ జనెను.

పంద్రెండవ ప్రకరణము



గండాభిల్లు శత్రువులచేతఁ జిక్కినాఁడని విని, చిక్కనికలు విచార ణసముద్రమునఁ దమకుట్రను భిల్లుఁడు బయలుపెట్టునేమో యనియుఁ దమకాప్తుఁడగు గండాభిల్లు నిష్కారణముగ నురిదీయబడుననియు బెంగ గొని కాలుగాలిన పిల్లివలె దౌలతరావు, దుండిరావును, జస్వంత రావు గృహము చుట్టును గోమాజీరావు గృహము చుట్టును దిరుగసాగిరి. అందుఁ జిక్కినవారిలో వ్యగ్రసముండగు దుండిరావు ప్రాణములు బిక్కు బిక్కుమనుచుండుటచే నగరమున నుండక దగ్గఱనున్న యొకగ్రామ మునకుఁ బాఱిపోయి బంధువులింట దాఁగెను. శ్యామసుందరుని స్వాధీ నమున నుండక భిల్లు తప్పించుకొని పోయినవార్త చెవులకుఁ జల్లగ వినఁబడుట మొదలు తమ ప్రాణమిత్రుఁడు తప్పించుకొనినందులకుఁ దమ రహస్యములు బయలుపడనందులకును రాణీతలంపులు భగ్నములైనందులకును దౌలతరావు మిక్కిలి సంతోషము నొంది శ్యామసుందరదత్తునకు రాణీ మరణదండన విధించెననియుఁ గోమా జీరావుచేత నతఁడు విచారణ సేయఁబడుననియుఁ దెలిసినప్పుడు కోర్కె లెల్ల సిద్ధించినవనుకొని దుండిరావును బిలిపించెను. ఆతఁడలంతయు నగలఁ బొగులుచు చెఱసాలలోనుండి తన యకాలమరణమునకును, శాశ్వతాపకీర్తికిని, దనసోదరికిఁ దనపైఁగల యనురాగమునకును పర్మే శ్వరు మాయలకును నక్కజపడఁజొచ్చెను. దీపములు పెట్టిన వెనుక రవంత కలఁతనిద్దుర పట్టి యందు దన స్నేహి స్తంభముపై నెక్కించినట్లును దాను మృతినొందినట్లును దనసోదరి వచ్చి తనశవముపైఁ బడి యేడ్చి నట్లును దుస్స్వప్నముం గని మేల్కని నలుదెసలు చూచి మహాసాం ద్రమయిన జరుగఁబోవునది ముందుగా దృగ్గోచర మయినదని తెలిసి కొని మనసులో హా దైవమా! నిన్న నీపాటికి గండాభిల్లునకు వాని మరణవార్తను నేను చెప్పుచుంటిని. నేఁడు నామరణవార్తను దలఁచు

కొనుచుంటివి. ఏమి నీ వైచిత్ర్యము! ఈవృథావిచారముతోఁ గాలయా
పన యేల? త్వరగా నాకు స్వర్గలోకసుఖమును గమలాదర్శనమును
జేయింపుము. అని వేడుకొనుచు నొకకాలము కన్నీరు పెట్టుకొనుచుఁ
బరితాపమొందసాగెను. శ్యామసుందరునివంటి బుద్ధిశాలియుఁ బల
శాలియుఁ దనపక్షమునకు వచ్చునేని దనకతఁడు నగ్గునని యాతని
నెట్లయినఁ దనవైపు ద్రిప్పుకొనుటకు జస్వంతరావుప్రముఖులు ప్రయ
త్నములు చేయఁదలఁచి కారాగృహాధికారి తమమిత్రులలోనివాఁడై
యుండుట జూచి రాత్రి యైనతరువాత జస్వంతరావు రహస్యముగఁ జెఱ
సాలయొద్ద కరిగి జీవచ్ఛవమువలెఁ బండుకొని యున్నదత్తును జూచి
జాలినొంది మెల్లగ వానిని లేపెను. దత్తు లేచి తనయెదుట జస్వంత
రావును జూచి యిది కలయేమో యని కలవరపడి నిజమని తరువాత
నెఱిఁగి యాతఁ డక్కడకు వచ్చుట కాశ్చర్యపడెను. అంతట జస్వంత
రావు వానిని బలుకరింప వారిట్లు మాట్లాడిరి.

జస్వంత—శ్యామసుందరా! రాజులను రాణులను నమ్మినవారి
బ్రతుకులు తుద కెంతవఱకు వచ్చునో నీవు స్వానుభవముచే నిప్పు
డెఱిఁగితివా? చలచిత్తులగు గ్రహపిశాచముల సేవించుటకంటె ముష్టి
యెత్తుకొని బ్రతుకుట మేలు. నిన్నుఁ జూచి నాకు విచార మగు
చున్నది.

దత్తు—నాకర్మమునకు రాణి యేమిచేయఁ గలదు? ఆ నేను
జేసినయపరాధమునకు నేను దగినశిక్ష ననుభవించుచున్నాను. ఆమె
లోపము లేదు.

జస్వంత—నీ పిచ్చి నీ కింకను వదలలేదు. నేను నిన్ను బ్రతికించు
నుపాయ మొకటి చెప్పెదను. నామాట విని ప్రాణమును దక్కించుకొ
నుము. నిన్ను జెఱపు కొత్వాలగు గోమాజీరావు విచారణ చేయునుగదా,
గోమాజీ నాకు మిత్రుఁడు. నీవు రాణిపక్షము విడిచి మాపక్షము వత్తు

నని ప్రమాణముచేసి తనవాని మూలకముగా దుండి రాణితోఁ బోరద పేని గోపాజీరావుతోఁ జెప్పి నిర్బంధించి శిక్షింపఁ జేసెదను. అట్లు చేసె దవా ?

ఈ ప్రశ్నమునకు ప్రత్యుత్తరము సత్వరముగఁ జెప్పలేకపోయెను. మహాపాతకహేతువులు దుర్గ్రాహ్యప్రాప్తికారణములునైన రాజద్రోహమును కొడిగట్టి యాత్మరక్షణ మొనర్చు టుచితమో, తుచ్ఛప్రాణములపై నాసఁబోని స్వామిభక్తుఁడుగ దండనఁబొంది దేహముఁ జాలించుట యుచితమో వేగము నిర్ణయింపఁ జాలక తటపటాయించుచుండఁ గొండాజీ సీతజి కిట్లు చెప్పెను. "అయ్యా! నాప్రాణము రాజభక్తివిషయమున ధారవోయుదు నని ప్రతిజ్ఞఁ గైకొన్నవాఁడను. రాజద్రోహముఁ జేయుటకు నాప్రాణ మొప్పకున్నది. మరణ మెన్నఁడైనను దప్పునుగదా. కుట్రవారిలోఁ జేరి రాణిని క్షోభపెట్టి ప్రజలను రేపి కొన్నిదినాలును సుఖపడుటకంటె గౌరవముతో నీ తుచ్ఛప్రాణమును విడచుట మంచిది. నన్ను బ్రతికించుటయుఁ జంపుటయును కీర్త్యపకీర్తులు రాణికి దక్కవలె." అన జస్వంతరావు వానిని మ్రింగివైచునంతటి యలుకతోఁ, గన్నులెఱ్ఱఁజేసి "దారుణపుచావు చావవలసిన యోగము నీకుండఁగ నామాటలువిని బాగుపడుటకు నీకు మంచిబుద్ధి యెట్లుపుట్టును? నీకర్మమంతే. చావుము." అని చివాలునలేచి చెఱసాల విడిచిపోయెను. నాఁడట శ్యామసుందరుఁడు కాలిముందరికివచ్చిన యదృష్టదేవతను ద్రోచివైచితినని కొండజు పశ్చాత్తాపమునొంది మఱలఁ దాను పలికినదియు, యుత్తమకార్యమని యూరటనొంది మెప్పును తెల్పఁజాలును ? ఎప్పు డీ మైహికదుఃఖము పాయునని సిద్ధముగ నుండెను. ఆరాత్రి దాళోజీరావు గోపాజీరావును జూడఁబోయి కొన్ని రాజకీయవ్యవహారములను ముచ్చటించి నడుమ దత్తువిషయమై ప్రసంగములోఁగా వారిట్లు మాటలాడిరి.

దాళో—జస్వంతరావుమాట మనము వినఁజాలము. మిక్కిలి దేశముపైఁబడి దోఁచుకోవలెనుగాదట! రాజపుత్రులు [illegible]

గారట! కీర్తి యుండవలెనఁట! శత్రు సాధించవలెనఁట! అదియుండిన విడరాదు. అంత నీతిమంతుఁ డయ్యెనేని శత్రులతో దిగఁ గూడదు. దిగిన వెనుక ప్రయత్నములు చేయవలెను.

గోమా—అతనిని మొదటనుండియు నేను నమ్మలేదు. అయితే దత్తుగతి యీలాగున వచ్చినదేమి? అతనిని విచారణ సేయుమని రాణి వారితోఁ జెప్పినది.

దాల—నేను తన్నిన పన్నుగడ సఫలమైనది. కాని నీదగ్గఱకు విచారణకు వచ్చినప్పుడు మన మిద్దఱము కనుఁగొనినట్లు నీవు దత్తును గడ తేర్చవలయును జుమీ? అతఁడును రాధాకాంతుఁడును వచ్చినగాని మనము నెఱవేఱము. వారి కనులను నేను బాధపెట్టుచున్నాననియు నామెను నేను వివాహమాడుదుననియు నాపై నేరములు రాణితోఁ జెప్పి లోకములో నా రెండుసంగతులను జాటి నా కప్రతిష్ఠ ఘటించిన వారు. రాణిమీఁదకంటె వారిమీఁద నాకెక్కువకసి గలదు. అందు శ్యామసుందరునిపై నాకుఁగల కోపమునకు మితము లేదు. వాని నురి దీయించునట్లు సెల వీయవలెను.

గోమా—నే నిందు లేశమైన నన్యాయముఁ జేయ నేను పిల్లలు గలవాఁడను. ముక్కుపసను సూటిగఁబోయి న్యాయమే చేసెదను.

దాల—మనలో మనకు యిన్ని భేదము లుండఁగ మనమెట్లు నెగ్గఁగలము?

గోమా—అన్యాయముగఁ జంపినచో నామీఁదఁ బ్రజలకు కోపముండదా?

దాల—సరే, నీయిష్టము వచ్చినట్లు చేయుము. నే నరుగుచున్నాను.

అని దాలతరావు వినుగతోఁ దనగృహము విడిచిపోయినతరు వాత గోమాజీరావు మొదట లోపల దాఁగియున్న రంగకృష్ణుని

"భేతాళా! యిటు రావచ్చును రా" యని పిలిచి తనప్రక్కను గూర్చుండఁబెట్టుకొనెను. భేతాళసింగు హిందూస్థాన నివాసియగు రాజపుత్రుడు. ఇతఁడు ఇనుపకడ్డీలవంటిభుజములు గుండ్రనితలయుఁ బచ్చనిమొగమునకు నీలికాంతుల నొసఁగు కోరమీసములును వానియాకారము భయంకరముగఁ జేయును. అతఁడు కూర్చుండ నభ వారిద్దఱు మాటలాడిరి.

గోమా—సైన్యము లీపాటికి సింహపురము వచ్చియుండునా?

భేతా—ఇంకను వచ్చియుండవు. ఈనడుమ మహారాణాగారికి దేహమున నించుక భారముగ నున్నది. అందుచే నాలస్యమైనది.

గోమాజీ—శివనానా తప్పక పారిపోవును. అతని దగ్గఱ విశ్వాసమెగాని బలము లేదు. మీరు తుకాజీహోల్కారునకు మాత్రమే జడియవలెను

భేతా—అతఁడు నిజపురముమీదికి రాకుండ మీరు జాగ్రత్త పెట్టవలయును. నిన్ననో నేఁడో రాణావారు సింహపురము వచ్చియుందురని తలంచుచున్నాను.

గోమాజీ—నాకు వేఱే పని యున్నది. నీవింకఁ బొమ్ము. మఱచిపోక నాసొమ్ము నాకిప్పించుము సుమా!

అని భేతాళసింగు వీధియరుగుపై నిద్రించు భైరవసింగును వెంటఁబెట్టుకొని తనదారిని బోయెను. అనంతరము గోమాజీరావు తనలో "నాకోరిక యెన్నఁడైన నెఱవేరి యీరాజపుత్రులు సింహపురము బట్టుకొని యహల్యాబాయిని పారఁదోలి తామే దేశమంతయు నాక్రమించుకొని నాకు మంత్రిపదవు నొసఁగుదురా? నేనంతటి యదృష్టవంతుఁడ నగుదునా" అని యూహించుచుండఁ దలుపు ద్రోసికొని వామనభట్టు వచ్చి యెదుట నిలిచెను. ఆలోచనలమాని గోమాజీరావు వానివైపుఁ జూడ వాఁ డిట్లనెను. "అయ్యా! అతఁడేమియు నింక బ్రతుకునట్టి స్థితిలో లేఁడు. వానికి బంధువులు లేరట.

గోమాజీ—ఇప్పుడది లేదేమి? మహారాష్ట్రములో పలుకు బడి యున్నాడట. అతడు నీకు కదలించుటకు సంశోధనమైన నాకు లంచమిచ్చెను. దత్తుప్రహారకుడుగనుక గంగాధరరావే లంచమిచ్చెను. కాని నేనాతని దగ్గఱనుండి లంచము గ్రహింపను. అతడు నమ్మదగినవాడు కాడు.

వామన—నేను సాధ్యమైనంత ప్రయత్నము జేసి మీకు కొంచెము తొందరైన లంచము తెప్పించెదను. మీరు లంచము లేకపోతే చేయుటకు ప్రతిజ్ఞ గైకొన్నారు గదా?

గోమాజీ—ఏమో ప్రస్తుతము సరే కార్యము చేతకుండదు దీసి రా. నీవింక పో. నేను నిద్రపోవలయును

అని వామనభట్టు నంపి తెల్లవారుదాక నిద్దుర లేక యటు నిటు పొరలుచు నట్లే యా రాత్రి నాలుగుజాములు గడిపి యుదయమునఁ బెందలకడ మేల్కొని రాణిదర్శనార్థము వెడలెను. గోమాజీని పరమవిశ్వాసముగల యుద్యోగస్థులలో నొకనిగ రాణి పరిగణించుటచే నాతనికిఁ దగు నాసన మొసంగి కూర్చుండఁబెట్టి గౌరవించి వచ్చినపని యడిగెను. అంతట గోమాజీ లేచి "అమ్మా! రాజ్యమల్లకల్లోలముగ నుండుటచే నాకు నిద్రపట్టుట లేదు. అనుసంతరావు ప్రేరణముచే రఘునాథరావు సైన్యమును వెంటఁబెట్టుకొని మనపై వచ్చుచున్నాఁడట.

అహ—ఏమి? వచ్చుచున్నాఁడా! నీ కెవ్వరు చెప్పిరి? నిజమని తోఁచదు.

గోమా—అయ్యయ్యో! మీరు నమ్మకపోవుట మంచిదిగాదు. శ్రీపేష్వామాధవరావుగారు పినతండ్రికి సగుబలమిచ్చి పంపినారు. మీరు తత్క్షణమె తుకాజీహోల్కరునకు వార్తపై కబురంపవలెను.

అహ—తుకాజీని గాని రాఘునాథరావును సంప్రదించను. ఈవేళ నిప్పు నెత్తుపై వచ్చిన యుద్యోగమునకు విచారించి న్యాయమైన తీర్పు చేయుదును.

గోస్వా — రాధాకాంతుఁడు నా చెల్లెలిని అగ్గి దేవునకుఁ జేయఁజాలఁడు. తుకాజీని బంధించుట యుచితము. ఉందర విచారించెను.

అహా — ఎవరైన నేమి? విశ్వాసముతోఁ బని చేయువాఁడు గాని సేవింపఁ బాత్రుఁడు.

అని గోస్వామీ తన చెంగటనున్న కుంచితహంసారదముగ నెలవుగా కొని క్షమాపణఁ జేసికొని గారి రాధాకాంతుని విడిపించి, తనసైన్యములోఁ దక్షిణము వైపు ప్రధానాంగములగు దానిని నడుపుచున్న రఘునాథరావును దరుగఁ బని వానినోడించి దిక్కులఁ బారఁద్రోలెను. దత్తునకు సహాయముచేసిన తప్పించుకొనఁ బ్రయత్నించుచున్న రాధాకాంతరావు పోరు గూరు పోవలసివచ్చినందులకును, దత్తునకు సహాయము చేయలేక పోయినందులకును చింతించి వెళ్ళుట కిష్టములేక తప్పక పోవలసివచ్చెను.

పదుమూఁడవ ప్రకరణము

రాణి దర్శనము చేసి సంగతులు మనవిచేసి గోస్వామీగారు తిన్నగాఁ దన కచ్చేరికి వచ్చిరి. కళాహీనములగు మొగములతోడను దయాహీనములగు హృదయములతోడను దన మొగమువలె వెలవెలఁబోవు తెల్లని వస్త్రములతోడను, చిటుకు-టుకు-మను దుఃఖ్ఖాలవల్ల దలుపుఁ బందిమాగధులై తనరాక దెలియఁజేయఁగా నానా రూపులుగల నాలుకట్టి నిలాపార్థముగఁ బట్టుకొని కచ్చేరికి దయచేసిన గోస్వాములను జూచి బ్రాహ్మణులు దండములు పెట్టిరి. అంతఁ గచ్చేరిలో నమర్చఁబడిన ఉచ్చపీఠము నలంకరించినతోడనే నేరములు చేసినవారు క్రమక్రమముగ వానిముందటికిఁ దీసికొని పోఁబడిరి. తనకు సహాయము నొసఁగెదనని రాధాకాంతుఁడు ప్రత్యక్షముగ యవనులకు జేరుటయు, శత్రుగణముతోఁ జేరి తనపైఁ గత్తి దూసిన గోస్వామీ తన్ను విచారణ సేయుటయు, స్వయముగ రాణికిఁ దనపైఁ గోప ముదయించుటయు

జరసి దత్తు కేవలము మరణము తప్పదని ప్రాణరక్షణార్థము ప్రయత్న ములఁ గూడ మానెను శ్యామసుందరుని, హరిసుతాకులము, నెత్తిఁగిన వారగుటచే పతనివిచార... గూడవలయునని నగరవాసులలోఁ బెక్కం డ్రు ఉద్రేకించి యొక తెగకి స్వతంత్ర సంగరోద్యోగము సేయుచు నెక్కడఁ జూచినఁ గాకలమై యుండెను. రాధాబాయి కుమారుఁ డగు రోహిణీ బాయి రాణిదర్శనము చేసి మెల్లగా ప్రసంగవశమున దత్తుగా నుంచ నెత్తి యుతని సాహాయ్యము జేయుటయు మీదనైన రాణితో సమాధి గొనుచున్న దయ్యో నాము కనరిరి? ...సమస్తపరిపాలనమున ఘోరగృహము గలుగఁ జేసికొనవలదని గట్టిగ మందలించినందున రోహిణీయు నాక యితరులుగూడ నిట్టి ప్రాథమె సలుపక నుగకుండని భయపడి రాణితో దత్తు విషయమై ప్రసంగించుట మానిరి. తనకొడుకు వీఁడేదని జస్వంతరావు దత్తుపై సంశయించి వానిపై సాక్ష్యము గుదుర్చు గుంత దౌలతరావు సహాయముగా నాతనినాశనము గోరుచుండెను. లం చము దక్కదు నీకు లేదని గోమాజీరావు పలుక నహించి తనతోఁ గలిసి పటా విపుల దీర్ఘకాలము చూచుచుండెను. దత్తు తనకుటుంబము నొసంగి నచో గోమాజీరావు ప్రతికక్షులో కలవాఁడగు గోవిందు పక్షమున నాతని విడి చియె యుండును. గోమాజీకి ధనము, అధికారము ప్రధానముగాని తన కతు, నీతి, ధర్మము మొదలగు కట్టుబాటులు లేవు అప్పటి కింకను శ్యామ సుందరుని కావలియుంచి యున్న మురళీధర దాసుఁడు, వీని సోదరియగు వానం దయు రాత్రైరి. ఇట్టిస్థితిలో స్వపక్షపరపక్ష ప్రబలముకూర్మ్యముతో, గిరా రమిసర్జుఁడును, నిరంతరమ్ము చిక్కులిచ్చుచునుండు శ్యామసుందరదత్తు కొన్నా ళ్లుగానిరమొందుట నిలువఁబెట్టఁబడెఁ జూడవచ్చినజనులెల్ల వానిసౌకుమా ర్యమునకు వలఁచియు, గుణములఁ దలఁచియు సుఖితులై కేటిమాతని జూడఁజాలరైరి. దత్తుతోనుండినవారుప్పుడు నీనకులు సాక్ష్యమునిమిత్తము కొన్నాళ్లలువలన రక్షింపఁబడి నొకటనిలిచిరి. ఋషికుటీరములో నుండి దొంగ్యకలాపమున మొందుటచే నాతనిసాక్ష్యము మావశ్యకమని వానిక

క్రిందటిరాత్రియె కొన్ని యిండ్లకి సంబంధించిన తాళములు బయటను చేరెను. కాని యప్పటికిఁ గచ్చేరికి రాలేదు. అట్టహాసము విస్తారముగ జరిగెను. కాని విచారణ మహారాత్రులలో మామూలుపద్ధతులతో ముగిసెను. అప్పుడు విచారణ మారంభమై రాఁగా రాఁగా కొన్నాళ్లు దత్తుడు ననగొను “సకలము చేసితిని” యని యొప్పుకొనెను. నేను బుద్ధిపూర్వకముగ నేరము చేయలేదు” అని ప్రత్యుత్తరము చెప్పి నమస్కరించెను లేక యొరుఁదిసిన త్రివల నీఁబోయెను. తరువాత సాక్ష్యవిచారణ మారంభించి కొత్వాలు గారి సేవకులలో నొకని సాక్ష్యముగా గూర్చి యడుగ నాతఁ డిట్లనియె “నేను కావలియుండుటకు నిలిచి యుంటిని చేసిదనిని బుసుకుటీరములో మేము పడుకొనుచుండగ, దత్తుడును గంగా భిల్లుని దనవెంటఁదీసికొని యెక్కడికో పోయెను. అర్ధరాత్రి యయినదని దానికొంటిరిగ వెంటఁబెట్టుకొని పోవలదనియు నది ప్రమాదకారణ మనియు, మేము వలదని వాదించినను మామాటలు వినక యతఁడిట్లు దొంగతో నటకేఁగెను. మేమును వెనువెంట రహస్యముగ నరిగి వారిసంభాషణ కొంత వింటిమి. మాకు వారిమాటలు స్పష్టముగ వినఁబడలేదు. “కాని నాలుగువందలరూపాయిలు కావలెను. లేనియెడల నేను నిన్ను విడువను” అను మాటలు మాకు వినఁబడినవి. తరువాతఁ గొంతసేపటికి దొంగ పారిపోయినాఁడని మాతోఁడే మాతోఁ జెప్పెను. ఇంతకు మించి మే మేమియు నెఱుఁగము.” శ్యామసుందరుఁ డాఘాతుకుల నాలకించి వింత కథలు సృష్టించిన బంట్రౌతునకు ద్రోహపాపముల కచ్చెరువడి “ఇది కేవలము నబద్ధము. దౌలతిరావు మొదలగువారి కుట్ర” అను దత్తుపలుకుల నాగ్రహించి “ఛీ నోరుమూయుము. నిన్నెవ రడిగినారు? ఇతరుల జోక్యము నీ కెందుకు” అని గోవిందరావు వానిని మందలించి రెండవసాక్షిని విచారణ చేసెను. వాఁడును మొదటివాఁ డొప్పగించిన పాఠమునే యొప్పగించి దత్తునకు మఱియు నక్కజమును గల్గించెను. మూఁడవవాఁడు కొంచెము మొద్దుఁడుగావున సాక్ష్యమిచ్చు

ఇప్పుడు ప్రతిబంధి యొక మాట జెప్పి తన సాక్ష్య మిరువురకుం గూడ సార్థకము సేయుటయే కాక నమును నొకనాడి యిట్లు సన్నివను చెప్పు చున్నా" రని దత్తు బెదరించి యడుగ "దాలతరావు చెప్పుచున్నా డండి" అని "లేదండి నానే చెప్పితానండి" యని వణకనారంభించెను. కచ్చేరిలో వేడుక చూడవచ్చి కూర్చున్న దాలతరావు మొగము చిన్న బోయెను. చూడవచ్చినవారందఱు మిక్కిలి యాశ్చర్యము నానందము నొంది లోలోని చప్పట్లుగొట్టిరి. గోమాజీరావు కిసుకలఁగోపముతో "ఛీ దుర్మార్గుఁడా! నీదొంగసాక్ష్యమును నేను నమ్మను. నీతోడి వారిద్దఱు నిజము తెలుపక నీవు దత్తువద్ద లంచము పుచ్చుకొని యబద్ధమాడెద వా. చూడు నిన్నేమి చేసెదనో చూడు" మని గోడవెంగలి బల్లబాతునకుఁ జాలినంతవరకిముందు పెట్టెను. దానితో నాయన తిరుగ తెగించెప్పు కొని చెప్పవలసినట్లు చెప్పెను. ఇంతలోఁ బల్లకీలో కూర్చుండి ఋషి యరుగుదెంచుటయు సభ్యులును గోత్వాలును గూడ వారిని సన్మానము సేయుటకు లేచి నిలిచి నమస్కారములు చేసిరి. ఋషి నారాయణ నారాయణ యనుచు సదఱఁకుర్చుండి నియమించి యున్న తాసన మునఁ గోత్వాలునకు సరాసరిగఁ బ్రామునుఁ సుఖాసీనుఁడాయెను. అనంత రము వినయపూర్వకముగ ఋషిని గన్గొని కోత్వాలు 'మీరీ కేసువిషయమును దెలిసినంతఁ జెప్పవలయునని నా ప్రార్థన' యన ఋషి యిట్లనియె. నన్ను మీరు ప్రశ్నవేసిన వలదు. భగవంతునిమోముఁ జూచి నిష్పక్షపాతముగ నేను జెప్పెదను. శ్యామసుందరదత్తు నాకుటీ రమున కప్పుడప్పుడు వచ్చుటకలదు. నాతో రహస్యములఁ గొన్నికొన్ని యోచనలు సేయఁ బ్రయత్నించెను. దొంగ పాటిపోవుటలో దత్తు పొరపాటుపడెనో బుద్ధిపూర్వకముగఁ జేసెనో చెప్పఁజాలను. రాజభక్తి యతనికి విస్తారముగ నున్నదని నమ్మఁజాలను. పొరపాటుచేతనో బుద్ధి పూర్వకముగనో రాజద్రోహము జరిగినది. గనుక శిక్షకుఁ దగినవాఁడె

కాని నాకుఁ దోఁచుచున్నది ఇసేఁడ సత్పురుషుఁడని నాయభిప్రాయము.
అని ఋషి పలుక 'ఛీ! ఈఋషికూఁ ... నిద్ధిసాధించుచున్నాఁడు ఏమిది.'
యని దత్తు తిగ్గలుగ పలికెను. "అయ్యా ఇన్నాళ్లు! దైవస్వరూపుఁడను
ఋషి యతిబద్ధకూఁడుచున్నాఁడని యనుటకు నీనాలుక యెట్లాడెను?
మూర్ఖుడా! నోరు మూసికొను" మని గోమాజీరావు దత్తునకు గద్దిం
చెను. ఆయభిమానిగాను, యిట్లు పని ప్రయత్నించెను. ఓ యనఁగా శ్యామసుందర
దత్తూ! నీ గుణము ... నీవ మనసును నాకు మనసు గరుగుచున్నది.
కాని నీచేష్టలు, నీస్థితికి వయస్సునకు దగినవి కావు. చిన్నతనము
నందే యింతటికుట్రలు చేసినవాఁడవు నీవు పెద్దవాఁడ వగుదువేని
లోకములు మంచిచెడువు అంతటి నిగ్రహస్వరూపులగువారిని మోసము
చేయుటకు నిమనసెట్లు లొప్పినది? ఋషిమాటలఁబట్టి చూచిన, సేవ
కుల పాత్ర్యమును బట్టి చూచిన నీవబహుఫలమని నాకుఁ దోఁచుచున్నది.
నీకిప్పుడు శిక్ష విధించవలయును" అనఁగ నప్పటికి దత్తు వానిమాటల కడ్డ
మువచ్చి "అయ్యా! మీరట్లు పలికిన శిక్ష మరణముకంటె
నెక్కువగ నుండదు. నేను సిద్ధముగ నుంటిని గనుక నేనాఁగిన
నిజ మందఱుముందుఁ జెప్పుచున్నాను దొంగయు మనుష్యునివంటి
వాఁడే. నీవును, జస్వంతరావుతోడను దౌలతరావుతోడను జేరి పెక్కు
కుట్రలు సేయుచు నేమియు నెఱుఁగని వానివలె వేదాంతములు పలు
కుచున్నావు. నీకుట్రలు నేనెఱుఁగుదును. నన్ను గోసినను రాజద్రో
హము నాదగ్గర లేదు. నేను ఘనమైనచావు చచ్చుచున్నాను. నీవు
నీచమైన బ్రతుకు బ్రతుకుచున్నావు. ఎప్పటికైనను నీదుంగతి వెలు
తురు లోకమునకు రాకమానదు. దంబము చిరకాలము దాఁగ"దని దత్తు
పలుకు విస్మయమునకు జాలియు నొందుచున్నట్లును గోమాజీరావు నిశ్చే
ష్టుఁడైనట్లు విస్మయముగఁ బలుకకుండుటయు సభవారెల్లఁ నిశ్శబ్దులయ్యారు.
ఋషివచనంబుల నిన్ని కొందఱు శ్యామసుందరుఁడు దోషియని
వాదింప, వానిమాటలు విని కొందఱు దత్తు నిర్దోషియనియు మరణ

ము న కిపర్యాయము నంది కొత్వాలు తీర్పు నియ్యకముందే దత్తాజిని గ్యారవ వచనములచే నొప్పించుటచే నతఁడేమి విపరీతపుతీర్పు నిచ్చునో యని యోచింపఁ దొడఁగిరి. అంతలో నొకసేవకుఁడు త్వరితముగ వచ్చి కచ్చేరిలో నున్నజనుల నతిక్రమించుకొని కొత్వాలు సమీపమున కతఁడు పోయి నిలిచి వానిచేతి కొకలేఖ నిచ్చెను. అతఁడును మెల్లగాఁ జదువుకొని గోమాజీరావు చిఱునగవుతో సభ్యులను జూచి "చూచి ఔరా ఔరా! శ్యామసుందరపత్తుపైఁ గల ప్రేమచే రాధాకాంతరావు వాఁడు వ్రాసినలేఖ యెట్లున్నదో చూడుఁడు" అని "నీవును నేనును స్నేహితులమగుట నేఁడు సార్థకము కావలయును. కావలసినవాఁడవు. గొప్పయుద్యోగమున నున్నందులకు నాకే మేలు జేయుము. శ్యామసుందరుని వృద్ధిలోనికిఁ దెచ్చుచున్నాను. వాఁడు నాకుఁ బుత్రప్రాయుఁడు. వానిమీఁద వచ్చిన యీనేరమును నీవు తప్పించి శిక్షలేకుండ వాఁడు తప్పించుకొనునట్లు చేసి ప్రాణములు కాపాడుము. నీమేలు మఱువను. నన్ను రాణిగారు దూరదేశము పంపినారు. కనుక ప్రయాణములో నుండుటచే నేను నీతో స్వయముగ మాటలాడఁ జాలనైతిని. నీకుఁ గావలసినచోఁ గొంతలంచము కూడ నేను జాగ్రత్త పెట్టగలను. ఎట్లైనఁ గట్టివానిని విడువుము రాధాకాంతరావు" అను నొక చీటి చదివి వినిపింప సభ్యులు రాధాకాంతుని తెలివితక్కువను న్యాయవిరుద్ధబుద్ధిని వేనోళ్ళ నిందించిరి. అట్టి నీతిబాహ్యమగు ననాలోచనపూర్వకార్యము రాధాకాంతునివంటి లోకజ్ఞుఁడు చేయుట యనుచిత మనియు నంతన శత్రువుని పేర నట్టిరహస్యము లగుజాబులు వ్రాయుట బుద్ధిహీనతయనియు, రాధాకాంతునికీర్తికి భంగముగలిగిన దనియు, దత్తు విచారింపఁ దొడఁగెను. లేఖను జదివి గోమాజీరావు చిట్టలుకతో బండ్లు గీటుచు గ్రుడ్లెఱ్ఱఁజేసి "నాకు లంచము నిచ్చుటకు రాధాకాంతరావు ప్రయత్నము చేయుట చూచినారా! బుద్ధిపోయినను నేను లంచము

దీసికొందునా? నన్నింత యవమానము పఱఁచు చేసినందుకు నేను రాణితోఁ జెప్పి దీనికిఁ దగినంతశిక్ష జరుపకమానను. అనుచితమునైన యీ లేఖను వ్రాసి రాధాకాంతుఁడు తన నీచబుద్ధిని గనఁబరచు కొన్నాఁడు. కాని నేను రాణిని మఱచి యన్యాయము చేయుదునా? ముక్కుకుసూటిగఁ బోయెదను. వానంగతి యెవ్వ రెఱుఁగరు." అని పలికి తత్క్షణమే తీర్పుఁ జెప్ప నుద్యుక్తుఁ డయ్యెను. వారాడవద్దని వా రందఱు చెప్పఁగ దోంచెట్టుగాని తీర్పు నిసిద్ధముగనుండ శ్యామ సుందరుఁడు నిశ్చలహృదయముతోఁ దనగతిని జెప్పులార వినుటకు వేగిరపడుచుండెను. అప్పుడు కొత్వాలిట్లు తీర్పు వినిపించెను. "ఓయీ! శ్యామసుందరా! నీవు చేసిన రాజద్రోహమునకు నీకు నేను మరణ దండన విధించినాఁడను. రేపు సాయంకాలము నీ కురిశిక్ష యగు"నని బంట్రౌతులను బాది వీనిని జెరసాలకుఁ గొనిపొండని యానతిచ్చి వెంటనే సభాస్థానమును విడిచి యాతఁడు రాణిచేఁ దనతీర్పు నామో దింపఁబడఁజేసికొనుట కంతఃపురికిఁ జనెను. తీర్పువిని జనులు రామరామ! హరిహరి! ఎంతకష్ట మెంతకష్టము! అయ్యో! యనుచు విలపించి యొక్కరొక్కరుగ గోష్ఠిని విడుచుచు నిండ్లకుఁ జనిరి. అనవసర ముగు మనోవ్యధను దొలఁగించి శమునలను సందర్శించు సుఖమును త్వరితముగఁ జేకురఁజేసినందులకుఁ గొత్వాలునకు మ్రొక్కుచు శ్యామసుందరుఁడు మిక్కిలి మనోధైర్యముతోడను గలవరపాటు లేనిచూపులతోడను రాజభటులచేఁ జెరసాలకుఁ గొనిపోఁబడు చుండెను. అంతలో మాహాపురమునుండి దత్తుయొక్క సోదరియగు వానందబాయియను నామె మగఁడు మురళీదాసుతో వచ్చి వాని దురవస్థ విని విలపించుచుండ నందు వానంద కడసారి తన ముద్దులతమ్మునిఁ జూడఁ గోరుటచే మురళీధరుఁడు త్రోవలో దత్తుఁ గనుఁగొనవలెనని యాతనిఁ జూచి మనస్సు చెడి వగచి సోదరి కొకసారి వానిఁ జూపుమని బంట్రౌతును వేఁడుకొనెను. తనసోదరి సట్టివ యగుననఁ జూపుట కిష్టము లేక దత్తు

వలదని రాజభటులతో వాదించినను దయాళురగువారు వానిమాట త్రోసి తిన్నగా వాని సానందకడకుఁ గొనిపోయిరి. లావణ్యవిగ్రహుని గూరియు తమ్ముని మొగము విన్నఁబోవుటయు దీర్ఘబాహువులు వెనుకకు విఱిగఁ గట్టఁబడుటయుఁ జక్కని తలవెండ్రుకలు చీకాకుపడుటయుఁ నిప్పుకత్తులతో రాజభటులు వాని వెంబడించుటయుఁ గనుంగొని సానందు డెందంబు వగల దుఃఖమునఁ గట్టలేక "తమ్ముఁడా" యని కేకవైచి మూర్ఛిల్లెను. తనతో సమానదుఃఖితుఁడైన [illegible] చేఁ జేయఁబడిన శైత్యోపచారములచే వాఁడు తెలివినొంది "హా! తమ్ముఁడా! ఎంతకష్టమువచ్చెనయ్యా! నే నెట్లు బ్రతుకఁగలను రా తండ్రీ! నీకుఁ బెండ్లివారు వచ్చినారు వారితో నేమని చెప్పుదును రా నాయనా! నావరాలపట్టీ! నిన్నుఁ జూచికొని నామాంగల్యములు నూఁచ్చ టలు తెల్లునని మురియుచున్నానురా తండ్రీ! ఈ సాహసమువ్యాగము నీకావుడకు వచ్చినదటరా! ఇంతయుండి యుండ చేన్నుసికంటికి నివే కవఁబడితివటరా! అని పరిపరివిధములఁ గుందుచు బావురుమని తల గోడకువైచికొట్టుకొని తమ్ముఁడనైన నను బుద్ధిమంతుఁగాఁ బ్రతుకకుండ నీకీకర్మ మెందుకువచ్చెనోయి! మా బావకు శోకాకోళము సేసినవా రెవ్వరుబాబు! నాతో మాటలాడవేమిరా! నామీఁదఁ గోపమా" యని గడ్డముపట్టుకొని బ్రతిమాలుచు ముద్దుపెట్టుకొనుచు నేడ్వసాగెను. "అక్కయ్యా! నాబుణము తీరిపోయినది. దుఃఖించిన ఫలము లేదు. నేను నీవాఁడనుగాను బావా! అమె నూఱడింపుము. నాకు సెలవిమ్ము పోయెద"నని పలికి దుఃఖమాఁగక తానుగూడ సోదరివడిలోఁ బండుకొని దత్తు పెద్దపెట్టున నొకమాఱు రోదనముపల్కెను. ఆదుఃఖము చూడలేక బంట్రౌతులుగూడ నేడ్చిరి. తుదకు రాజభటులు దత్తును దీసికొనిపోవు టకుఁ బ్రయత్నము సేయ, సానంద దుఃఖావేశముచే నోడలేకుండక "ఓరీ దుర్మార్గులారా! నాతమ్ముని దీసికొనిపోవుటకు మీ రెవ్వరురా! మిమ్మును జంపివైచెదను. నాయెదుట నుండిపొండి" యని విఱిచి కట్టఁబడిన

దత్తుయొక్క చేతులను విప్పసాగెను. మురళీధరుడాతని రాజభటులును వారించి యామెనొకమూలగదిలోనికి సాయముబట్టి యీడ్చుకొని తీసికొనిపోయి యందుఁ బంధించిరి. తరువాత నానంద మూర్ఛిల్లి నంగున నదియెను. ప్రాణపోవుచుఁ దగుననుయాతని దత్తు "బావా! నా మీఁద దయయుంచి నే నిదివఱకుఁ జేసినతప్పులను క్షమియింపుము. నా యాస్తి నా మేనల్లునికి వ్రాసి యున్న పత్రమునుంచుకొనుము. మా యక్కకుఁ దయతో జూచుచుండుము." అని బ్రాహ్మణులతో గుమ్మముదాఁటి వెడలెను. మురళీధరుఁడు వెనువెంటఁ బడి "నాయనా! నిన్ను క్షమించుటకు నీ స్వల్ప జీవితకాలమున నీవద్దఁ గలిగినదెవ్వ లేదే? నాకుడిభుజము కడిపోవుచున్నది. మేముబాల్యమువలె నీవున్నావుగదా యని నిన్ను నేను నమ్ముకొన్నాను. నీవు నన్నె గాలిచేసి నీత్రోవను బోవుచున్నావుగదా? నాయనా! నీయుపదేశము నేలపాలు గావలసిన దినము వచ్చినది." అని విలపించెను. అంతలో భటులు వేగిరపడి గోపాజీరావునకు దత్తక్కడకువచ్చుటఁ దెలిసినఁ దమకు మాటవచ్చునని యాదత్తును జెఱసాలకుఁ గొనిపోయిరి ఆదినముననే భోజనములు లేక యానందుడు మురళీధరులు మాహుళాపురి కరిగిరి. దాని దత్తునకు గోపాజీ విధించిన శిక్ష నంగీకరించెను.

పదునాల్గవ ప్రకరణము.

ఓసీ! సీతా! నీవు చెప్పెడుకథలు మిగులఁజమత్కృతితో నిండి యుండును. ఇంత చిన్నతనములో నింతంతచిత్రముల నెన్నఁడు నేర్చుకొంటివి? ఒకభార్యాభామ కడుపు చెక్కలగునట్లు నవ్వింపఁగలవు; మఱియొకభార్యాయుటుం భోరున నేడిపింపఁగలవు; హాస్యశృంగారకరుణారసములు నీసొమ్మేలే యని తోఁచుచున్నది. నీవు వివాహముచేసికొని నీయత్తవారియింటి కరుగుదువేని నెట్లుండఁగలవు? అనిముక్తాబాయి

తనకొమరుఁగఁ గూర్చుండియున్నసీతాబాయినిం గూర్చి పలికెను. రాధా
కాంతరా వప్పగించినదియొకలు దాసి యగుసీతాబాయి రాణియొద్దఁ
దత్తుకూఁతురైనమొదల నత్యంతవిధేయురాలితో, పడుచుకొనుచును సందర్భో
చితముగ పాడిచి తత్రంజనకరము లగువినోదకథలను జెప్పి నాచిత్తాహ్లా
దంబడుచు వచ్చెను. ఇటుపై నామె ముక్తాబాయినిమిత్త మేర్పఱచఁ
బడినది. దనవాక్చాతుర్యముచేతను వాక్చాతుర్యగానము మిగుల
ముఖసౌందర్యముచేతను, ముఖసౌందర్యము నతిశయింపఁజేయునాది
సద్గుణసంపదచేతను రాణిహృదయమునుగూడ నాకర్షించినందున రాణి
గూడ నామె చెప్పుకథలను వినుచుఁ దనవిచారముఁ బాపుకొనుచుం
డెను. సీత దాసి యైనను ముక్త యజమానురాలనియుఁ బేరే కాని వా
రిరువురు నన్యోన్యానురాగము గలవారై నచ్చెలులై యొకరినివిడిచి
యొకరు నిమేషమైనను దాళఁజాలక ప్రొద్దుపుచ్చుచుండిరి. సీతకుఁ
బెట్టకుండ ముక్త యేపదార్థమును భక్షింపదు రాత్రులు తల్లి చూడ
కుండ ముక్త సీతను దగ్గఱఁజేర్చి పైఁ జెంగుకప్పఁ బెట్టుకొనుటయు
యౌవనాతిశయమువల్ల నుదయించుకొన్న నామెకుఁ జెప్పుటయు
గూడఁ గలదు. దాసి యంతదయతోడను సమానగౌరవముతోడను బాద
రించిన స్వకరగౌరవకారణమ్మెఱిఁగిన తల్లి యేమనునో యనుభయ
మున ముక్త తల్లియెదుట నితరులయెదుట సీతను దాసిగాఁజూచి యాంత
ర్యముఁ బైలుపలేఁ జూపెనాగను అహల్యాబాయియు సీతను సామాన్య
ముగ దానియెడఁ జూపు గౌరవముకంటె నెక్కువ గౌరవమును జూపుచు
ప్రేమను నూల్కొల్పుచు నామెకుఁ గొంత రాజకీయ బహువిధముల
నరయుచుఁ జిన్న చిన్న యంశములలో నామె యాలోచనము గూడఁ గైకొ
నుచు నామెబుద్ధి మెచ్చుకొనుచుండెను. ముక్తాబాయి పైనుదహరింపఁ
బడినపలుకులఁ బలుకుటయు సీత నవ్వుచు దీనికంతకు మీదయయే కార
ణము నేను మిమ్ము విడుతునని భయపడకుఁడు. బ్రహ్మచర్యముతోనే

కాలము గడ తెచ్చవలెనని యూహించుచుంటినిగాని వివాహప్రయత్న మింతట తలఁపలేదు. మీరాయి వివాహోపసంహరణము నన్ను విడుతురేమో యని భయపడుచున్నాను సుఁడీ యని పలికెను. ఆపలుకులువిని ముక్తకు శరీరమంతట గగుర్పాటుదయించెను. తలంచుకొని సీతనుజూచి “నీకు బొత్తుగా భయము లేక అప్పుడిప్పుడు చెప్పినమాటలు నాకు జ్ఞాపకము చేసి ఎంతో గలవరపాటు గలుగఁజేయుచుంటివి నీవు నివాహమున యమై యెత్తిరి” అని మందలించి జస్వంతరావును నేను గలిసి కొనుభాగ్యము నాకుఁ గల్గు నని మాయమ్మకు వానికి నిట్టికలఁతలు గలుగినవి. దైవమా! మాకు సంయోగము గలుగఁజేయవుకదా? అని చింతింపుచు సీతతో క్రిందిసంభాషణము జరిపెను.

సీత—అమ్మా! గంగాధర జస్వంతరావుగారు మీకుఁ దప్పక లభింపఁగలరు. చింతిపవలదు.

ముక్త—కోరికలతో నాకుఁ బనిలేదు. అది వ్యర్థమనోరథమని నే నెఱుఁగుదును. విరోధముచే మాయమ్మ నన్ను వాతినొకరిని వరియింపుమని నాకాజ్ఞాపించును. ఇష్టము గలవానిని విడిచి వేఱొకనిం జేసికొనుటకంటె మరణము మేలు.

సీత—నిజమే అందుచేతనే కమలాబాయి పాపము బాలతరావును వరించుటకంటె మరణముచితమని యట్లు చేసినది. మీయమ్మ గారిపాలనములో నిది యొక్కటియే ఘోరమైనకార్యము జరిగినది.

ముక్త—అవును. ఆమె కడు పందకత్తెయఁట! నిష్కారణముగఁ జచ్చినది. నాకే చచ్చినవారిజోలి మన కెందుకు? నా కానంగతులు చెప్పకుము. రాత్రి పీడకలలు వచ్చును. నీవేదైన నొకవినోద కథ చెప్పుము. నీవు కథలఁజెప్పి నాకారోగ్యము గలుగఁజేసినందుకు ముందు ముందు నీకు నే నొక యుపకారము చేసెదను. ఇది నావాగ్దానముగ నీవు గ్రహింపుము నీయందు నాకట్టిదయ గలదు.

సీత—(సంతోషముతో) అమ్మా! యిది నాకొక్క వరము. సమయ మైనప్పుడు తప్పక యిచ్చెదనుచును చూడు. ఈవేళ నాకు వింతయైన కథ జెప్పెదను. అయ్యగారు కూడ వచ్చి యాలకింపవలసినట్టి కథ. వారు శత్రురేమో మీరు కనుగొందురా?

ముక్త—అమ్మగారు కథలు వాలకించుటకు మనస్థిమితము గలవారుగ లేరు. రఘునాథరావు దేశముపై వచ్చుచున్నాడని తెలిసి వానిమీదికి రాధాకాంతుని బంపినది. ఇంకను రాధాకాంతునివద్ద నుండి యుత్తరము రాలేదు. అందుకూడ శత్రువులు గలసినారని యీవేళ గుమాస్తారు బయలుదేరినది. రాజపుత్రులు నింబపురముమీదికి వచ్చుచున్నారనియు సైన్యముల సంఘమునియు శివనానా జాబులు వ్రాసినాడు. లేఖను జూడగనే మాయమ్మగారికి గుండెలో రాయి పడినది. అది గాక శ్రీ త్రహోల్కారు రోజుకు మాజ్ఞాతి బంధువులు దేలినారట. వానికి నేడో రేపో పట్టాభిషేక ముగునట్టు అవి యున్నయీవేళ యుంపియున్నదని తెలిసినది. ఆమె కేమియు తోచుటలేదు. ఇంతియే గాక గండాభిల్లుడు దొంగను విడిచినందుకు నానని కిచినమున సంకెళలు విధించినది. ఆమె యూరకని జేయించుచున్నది అందుచేత కథ వినదు.

సీత—అమ్మా! యాయదృష్టహీనుడెవడు? వాడు శిక్షింపబడవలసినదే.

ముక్త—నీ వెఱుగవా? రాధాకాంతునింట నుండెడువాడు వాడు శ్యామసుందరదత్తు

ఆమెవచనములు చెవులబడినతోడనే సీత భీతహరిణముపోలె బెదురుచూపులు గలిగి నాలుక కొణుకుపోయినదానివలె తడబాటు మాటలతో 'హా! హా! ఆపిల్లవాడే' అని కూర్చుండి లేక స్తంభమును జేరబడెను. ఆమె యవస్థగని ముక్తభయపడి, "ఏమిది? నీవు దత్తు నెఱుగుదువు? నీకింతవిచార మేల" అనెను.

సీత—అమ్మా! పాపసూదత్తు, నేను, చిన్నతనమునందు మిగుల స్నేహితులము. దైవవశమున నిట విడిపోయిన తరువాత నేను మీయింట దాసినైతిని. అతఁ డుద్యోగియాయెను. చిన్నప్పటి స్నేహముచే మిగుల జాలిగలదు.

ముక్త—నేనేమి చేయఁగలను? రాజద్రోహముఁ జేసిన దురాత్ముఁడు శిక్షార్హుఁడని నిర్విచారముగా పలికినారు. నీమాట నీవు నిలుపుకొనుము.

సీత—దాసినగు నేను నామాట నిలుపుకొనఁజాలను. రాజపుత్రిక లగు మీరు మీమాట నిలుపుకొనుఁడు. నాకుఁగావలసిన సహాయముఁ జేసెదనని మీరిచ్చిన వాగ్దానముఁ జేసినారుగదా! ఇప్పుడా మాట నిలుపుకొని మీయమ్మగారితోఁ జెప్పి నానిమిత్త మీదత్తు ప్రాణములు రక్షింపుడురా? ఆమేలు నాకుఁ జేయుఁడు.

ముక్త—ఇది యసాధ్యము. రాజకార్యములలో మాయమ్మ నామాట వినదు. నేనీపని జేయఁజాలను.

అని ముక్త సందేహవిముక్తయై పలుక సీత కనుదమ్ముల నుండు బిందువుల చందమున బాష్పకణములు దిగజార దుఃఖావేశముచే ధైర్యముజార ఘోరమున రోదనము సేయఁ దొడంగెను. అందుచే ముక్త జాలిగొని యెట్లయినఁ దన యావచ్ఛక్తి వినియోగపఱచి తల్లిమనస్సు త్రిప్పుదునని బయలుదేఱి విచారగ్రస్తయై యున్న కాంతామతల్లి యగు తల్లిం గనుంగొని యొకచోట మెల్లగఁ గూర్చుండి కొంతసేపటి కామెతో, 'అమ్మా! రాజపుత్రులు నింబపురము నాక్రమించినారా,' యని పలికెను.

అనా—ఆక్రమింపలేదు. రేపో యెల్లుండియో యేమని యడుగుదు.

ముక్త—అమ్మా! యీదినము నాదొక మనవి యున్నది. నీవు శ్యామసుందరదత్తును—

అహ — తెలిసినది. చాలుచాలు. నీ యుపదేశము కట్టిపెట్టుము. అసలు విషయమే చెప్పుము.

ముక్త — అమ్మా! అట్లనవద్దు తల్లీ; అతికష్టపడుచున్న సీత నన్ను వేడుకొన్నది. నా ముద్దు చెల్లింపుము.

అహ — నీకు భయభక్తులు లేవు. రాజకార్యవిషయములలో నీకు జోక్యమెందుకు? ముక్కుపచ్చలారని పసిదానవు నీవు నాకు రాజకార్యములలో నాలోచన చెప్పవచ్చితివా? ద్రోహులను నేనురిదీయింపక నీసిఫారసు విని రక్షించినచో రాజ్యమునకు వైపరీత్యము తప్పక వచ్చును. ఎన్నడు నికమీద నిటువంటి స్వాతంత్ర్యములు గైకొని నాకు నీవిషయమున నుపదేశము చేయకుము.

ముక్త — అమ్మా! నేనుపదేశము చేయుటలేదు. నేను ప్రార్థించుచున్నాను.

అహ — ఆదాసి వేడుకొనుటయు, నీవు వేడుకొనుటయునా? ఏమీ! కొండెముదయతో నాదరించుచున్నామని దానికి యొడలు తెలియుటలేదా? దాసియగు తనయంతరమును రాణినగు నాయంతరమును తెలిసికొనక సీత సిఫారసులు చేయ సాహసించినదా? జాగ్రత్తయని చెప్పు. అల్పమయినకొలది నెందఱో సిఫారసులు చేయుచుందురు. కనుక నీపూటనే దాని నురిదీయించెదను. నీత్రోవను నీవు పోయి చదువుకొనుము. నేనిట్లన్నానని విచారమొందకుము.

అని మహాక్రోధాయమానయగుటతో తనమనస్సు దుఃఖముతో నిండిన ముక్త నందఱివలెనె జిన్నవోయి తల్లివద్దనుండిపోయి గంపంతయాశతో దయ్యక్కై యెదురు చూచు సీతతో నిరాశ గొలుపు నీవార్తలం దెలుప నోపక చిన్నబోయి విచారభారముచే నన్నము నీళ్ళు ముట్టక రోదించుచుండెను.

పదునేనవ ప్రకరణము

ఉదయగిరిశిఖరంబున దరస్ఫుటాంతిచ్ఛాయలఁ బ్రభాకరబింబంబు నేత్రానందకరమై పొడసూపి యజ్ఞానమును బాపు సద్గురూపదేశ వాక్యములవలె నంధకారమును బాపు తన కిరణసహస్రములచే జగమునకమిత్రోపకారము నొనర్చెను. వ్యాఘ్రభుజంగాది క్రూరమృగములు చీకటిగుహలలో డాఁగి తమ వేఁట కనుకూలముగఁ బగ లెటులఁ గడచెదనని విచారింపఁజొచ్చెను. ఆసమయమున మహాసూర్యపురసమీపారణ్యమున నొక యత్యున్నత పర్వతశిఖరముపై వేనవేలు జనులు చేరి మహాకోలాహలధ్వనులఁ జేయుచుండిరి. ఏనుఁగుదంతములు, నడవిపంది కొమ్ములు, నెమలిపింఛములు, నేకవిధ బల ప్రాణిపేశులు మొదలగు ననాగరకత సూచించు నలంకారములఁ గైకొని భిల్లులు నాగరకత సూచించు వేషములతోఁ గొందఱు పురవాసులును, మధ్యస్థితిలో నుండిన కొందఱు కాఁపులును వచ్చి తత్పర్వతమున నాతురతతో నొక మహాకార్యమున కెదురుచూచుచుండిరి. పర్వతముపైఁ జల్లదనము వెదజల్లు విశాలమగు పందిళ్ళు వేయఁబడియుండెను. పందిళ్ళకు నలుదెసలను మంగళకరముగఁ గట్టఁబడిన పచ్చని మామిడాకుల తోరణములును నవనవ తోరణములతో దండలుగఁ గట్టఁబడిన వనపుష్పములును స్తంభములకు జేరఁగ నాటఁబడిన కదళీతరువులును దత్ప్రదేశమునకు శృంగారలక్ష్మిని రాజ్యలక్ష్మిని నాహ్వానము సేయుచుండెను. ఆకోలాహలముతో జనులు మహోత్సాహభరితమనస్కులైయుండఁ గొందఱు పెత్తనము వహించి పోవుడి నేనావలదని జనుల నాజ్ఞాపించుచు హస్తములయందుఁ దమకు నెవ్వరు నీయని యధికారమును దెల్పు కఱ్ఱలదాల్చి యిటునిటుఁ దిరుగసాగిరి. అంతలో "నిశ్శబ్దముగ నుండుఁడు. వచ్చుచున్నారు. వచ్చుచున్నారు. జాగ్రత్త." యను పలుకులు వినఁబడ ప్రజలందఱు వచ్చుచున్న యా పురుషునిపైఁ

కన్నులు నిగిడ్చి చూడసాగిరి. అప్పుడు నాలుగు వైపులను నిలుచుండిన వారు లచే హస్తములందు దండములు బూని స్తోత్రపాఠకులు స్తుతిపాఠములు సేయు ధ్వని చెలఁగుచుండుటచే పల్లెల నుండి వచ్చిన శ్రోత్రియ బ్రాహ్మణులు స్వస్తి చెప్పి సుగంధద్రవ్యములను నొసఁగ చందనధూపములతో నలంకరింపఁ బడిన ప్రాంతమంతయు శాలీనుఁడగు తన దగ్గర పురుషుఁ డిరువదియారు సంవత్సరముల వయస్సుగలవాఁడు. భాగ్యవతి మొదటనే తనరాకకై ప్రజలు గావించిన యేర్పాటులను గాంచి మెచ్చు కొనుచు వచ్చెను. అంబారిలో నుండి క్రిందికి దిగిన పల్లకి స్వా ధీనముఁ జేసి కొన్ని రాజకీయమర్యాదల ననుసరించి వానికి స్వాగతమిచ్చెను. నీబాలుఁడు తలయూఁచుచుఁ గేల నెత్తుచు దోసిలిపట్టి తళతళ మెఱయు తన భవిష్యత్కీర్తిని బిడ్డ గనుపించునట్లు నిలిపెను. వెంటనే దౌలతురావు మెల్లఁగా నంబారి దిగి బాలుని గూడ విశ్వాసముతోడను భయముతోడను నొకరత్నకంబళముపై దించెను. దింపునప్పటికి భిల్లులు ఘీంకారములు చేసిరి. పల్లెనుండి వచ్చిన కాఁపులు భయముచే నొత్తిగిలిరి. కొందఱు మన శ్రీమంత హోల్కా రుగారు వీరేయని యూహించి జూడసాగిరి. గండాభిల్లు తాంతి యాభిల్లు వెను వెంటనుండ, చోప్దారులు ముఖ్యులతో తిరిగి మార్గ ముచూపఁ, దౌలతురావొక హస్తమును హరిపాండ్యాజీ యొక్క హస్త మునఁబట్టి తన్ను నడిపించు నీబాలుఁడు వచ్చి సభాంతరమున వైవఁబడిన యొక వేదికపైనున్న చిన్నకుర్చీపైఁ గూర్చుండెను. దానికి ఎదురనే సింహాసనమని యొక పెద్దపీఠము వైవఁబడియుండెను. అందఱును సుఖా సీనులైయున్నవారి సభ్యులెల్లరును తమతమ స్థానములపైఁ గూర్చు చుండ నంతట దౌలతురావు లేచి సభలోనున్నవారిని నివారించి యిట్లు చెప్పెను. "ఓహో ప్రజలారా! మీ యెల్లర యెదుట నేను చూపించిన కార్యము మీ రెఱుఁగుదురు. ఈదినము సుదినములలో సుదినము ఈయన మనయేలికయగు హోల్కా రుగారు తమ ముద్దుమనుమఁడు గతించిన

కష్టముగా [illegible] పింగళే [illegible] మలహారు రావు హార్లేకరుగారు మరణశాసనము వ్రాసిరి. ఈయన యున్నతమైన హార్లేకరు [illegible] మును మొదయించినవారు. అందుచేతనే యుద్ధములో [illegible] కుంటుట కష్టము కనుపుగల మరాఠా [illegible] మహారాజుగారి పాదములు [illegible] ఈ [illegible] వెనుకటి హార్లేకరు [illegible] ఈ [illegible] జన్మాంతరాల [illegible] ఆగు [illegible] ఇది [illegible] స్వాతంత్ర్యమే గా?" అని దాలితా వ్యాసపురుష, భిల్లులు కాపులు [illegible] నైకరంత్ర్యమగా [illegible] స్వాతంత్ర్యమే, మాకు స్వాతంత్ర్యమే యని [illegible] చప్పట్లు గొట్ట నారంభించిరి. నింగి ముట్టు [illegible] బన్నత ప్రాంతమున నున్న [illegible] సమూహములు [illegible] దాలిత రావు శ్రీ మహారాజాధిరాజ శ్రీమంతు శ్రీ [illegible] శ్రీమహాదేవ [illegible] హార్లేకరుగారూ! దండము చేసి సింహాసనము [illegible] సింహాసనము నెక్కించి యొక జరీ కుళాయిని దెచ్చి ప్రస్తుత [illegible] నవరత్నకిరీటము వారిశిరమునఁ బెట్టెను. తరువాత హారిహార [illegible] లేచి "ఓ బాలకా! ఇంకమీఁద మనదేశ [illegible] హార్లేకరుగారు [illegible] మీరు దర్శించిన [illegible] మనరాజుగారి [illegible] గనుక మీరు [illegible] ఇందూరు రాజ్యము [illegible] కంటికి [illegible] ఆశీర్వాదములు [illegible] ఇదివరకు [illegible] గస్తులఁ దీసివైచి క్రొత్తవారి నేర్పరచితిమి. మీరందఱు మహారాజుగారికి లోఁబడినట్లు మీ భక్తిఁ దెలుపుఁడు" అని సింహనాదముతో పలికెను. అంతట గండాభిల్లు [illegible] కాపులు

కరణాలు చేసి రాజసింహాసనమునకు సాష్టాంగనమస్కారము నొనర్చి తమ శత్రులపేరులు రాజున కందిచ్చి యుండుమూలమునఁ దమ రాతదికి లోఁబడుటఁ దెలిపి "స్వామీ! మేము మహారాష్ట్రులము మీకిచ్చెదము. అహల్యాబాయిగారి సైన్యము మేము మీకొఱకు హోల్కారు రాజ్యమునకొఱకుఁ బ్రాణములు ధారపోయుటకు సిద్ధముగ దేశముల దోచు కొని యానాఁటి గతిగట్టి యుద్ధమునకు సిద్ధము" అని ప్రమాణములఁ జేసిరి. అంతట రాఘోబా హోల్కారు మహారాజుగారు సింహాసనము విడిచి లేచి యుల్లసితులై "సర్దారులారా! మీరిచ్చిన సమస్తసుఖములు గలుగుచున్నవి మీ ... అహల్యాబాయి కాలమున మీకుఁ గలుగకున్నట్టి ... ఖర్చులకు సొమ్ము గావలయుచు ... హోల్కారునకు జెల్లింపు" డని చాలమంది వృద్ధుల జూచి "నిన్ను మహాసైన్యమునకు సేనాధిపతిగా నేర్పఱచినాము. ... జస్వంతరావు ... నిరాకరించితిమి గండాభిల్లు ... నీవుడవుల నేల వలసినది మఱియు ... ఇందూరునగరము కోట, సైన్యము, రాజ్యము, ఖజానా, మొదలగు ... రావుగారి యాభరణములు, ... వానిని వశపఱచుకొని యుద్ధము సిద్ధము నీయుఁగలవా నొనర్చినచేని ప్రాణములతో విడువుటలేదనియు ... గలిగిన ... నా సొత్తు మాకిచ్చి నా రాజ్యము నుండి వెడలిపోవలసిన దనియు, వా మొకు వ్రాయవలసినది. ఠీవాపరాఖరు వారికిని ... ప్రభువులగు సింధియామహారాజుగారికిని మారు సహాయము ... యుత్తరములు వ్రాయుడు. ఇది మా పని" యని సెలవిచ్చెను. అంతలో గండాభిల్లు పదునేడేండ్ల వయస్సు గలయొక సుందరుఁ డగుబాలుని దెచ్చి మహారాజునకు మ్రొక్కించి

"దేవా! మా శాంతిపురాభిల్లు వీరిని మార్గమధ్యమునుండి తీసి కొని వచ్చితిమి. మా దేవతకు వీరిని బలియిచ్చుటకు దలంచితిమి. కాని రెండుమూడాటంకములు వచ్చుటచే వారిని స్పృశింపక బలి మాని తిమి. వీరు చదువు వ్రాత నేర్చినవారట. వీరిని మనకొలువునందుంచు కొని మా విషయములు లెక్కలుగాఁ జేయింపవలయును" అని నాయకుని నమస్కరింప మహారాజు జ్ఞానప్రదర్శనము చేసి వారిని చూ మించుకొనుట కంగీకరింప, నిరక్షరులైన శబరులు సంతుష్టులై దేవత నోటమాట బయటపడినంతగా సంతసించుచు మా బాలురను మహా లాక్షరులవద్ద కరిగెను. తరువాత మహారాజు తనసమిత్తమున చేయబడిన గుడారములలో నికిని బాలకులతోఁ గూడి ధనుర్బాణాగ్నేయాస్త్రములతోఁ జనియెను. ఆ గ్రామములు తమరి గ్రామనామములు వీరుల భిల్లుల యుద్ధముల ధరించి యుద్ధసందర్భములోఁ బండుకొని యుండుటకే తగు భోజనములు దెప్పించుకొని భుజియించిరి. క్రొత్తమహాలాక్షరులుగాఁ బట్టాభిషిక్తు లయినవారి గ్రామములో, బెరిగిపోవుచున్న సైన్య మభివృద్ధి నొంద సాగెను. పెండ్లిళ్ళు లేని ఘోటకబ్రహ్మచారులు, బిడ్డలు లేని గొడ్డుబో తులు, కొంపలుగాల్చుకొన్న నాతి తేరిన ప్రౌఢులు, దారులఁగొట్టు వచ్చిదొంగలు, బందిపోటుఁజేయు దోపిడిగాండ్రు, సులీలగ నరహత్య లు గావించు హంతకులు, రాజభక్తి లేని గడేకారులు, మొండి బండలు, రాజుపై నాగ్రహముగల నిరంకుశులు పెయ్యల దుర్నీతిపరు లందఱు కొయాజీ మహారాజు సైన్యమునఁ జేరి యెప్పుడు దేశముగొల్ల కొందుమా, యెప్పుడు స్త్రీలఁ జెఱబట్టుదుమా యని కోరుచుండిరి. అహల్యాపాలనము విష్ణుని లేనివారికిఁ గూడ నీసైన్యమును జూచి నొక విధమైనభయము పుట్టియుండె. సకలలోకములును మూర్తీభవించి కొలువ నధికారవాంఛయు కలిపురుషునివలె కొయాజీని వారింపఁ దొడఁగిరి. ఇదియొక మరుగుఁ బడియున్న హరివార్తలు, దౌలతరావు నొక టిగఁ గూర్చుండి యిట్లు ముచ్చటించిరి.

దాల.—ఓయీ హరిహరా! జస్వంతరావు పట్టాభిషేకమున కేమున్నాడు? నీవతని పదవి యొక్కశక్తి నిచ్చినావేమి?

హరి.—జస్వంతరావునకు మనయీకార్యమిష్టము. అందుచే నతఁడీవిషయమునకై మనతో మాటలాడునట్లు. కాబట్టి యీవేళ రాత్రి మన మిందూరునగరమునకుఁ బోవలయును. ఇష్టమున్నచో జస్వంత రావు నాశ్రయించి నే నుండినచో నాకునొక గవ్వయైన దొరకదు. అతడు దేశమును దోచుకొనుట కొప్పుకొనఁడు. నీవలన నీకు నాల్గు డబ్బులుసంపాదింప వలెనని యున్నది.

దాల.—నిజమే. అతఁడెందుకును జేరఁడు. చివరకు కాశిని దక్షిణము మనమే బాగుపడుదుము చూడు. నాకు ధనమార్జింపవలెనని లేదు. కమలాబాయివిషయములో నాకు. కాశీకి గతుపవిద్యమందున వచ్చినమె యాడినమాటలకుఁ గసిదీర్చుకొంటయే నాముఖ్యోద్దేశము. పిల్లలుగలవాఁడవు. కావలసినధనము నీవు దోచుకొని స్వీకరింపుము. మీవంటి బ్రాహ్మణులకిచ్చిన పుణ్యము.

హరి.—నీవు నాకుఁ జేసినయుపకారమునకుఁ జాలసంతసించితిని. శూద్రులలో నిన్నుమించినవాఁ డెవ్వఁడు లేఁడు. నరేగాని యీ చచ్చుముండకొడుకును మహాల్కారుగఁ జేసితివేమి? అతఁడు వీఁడు మనని త్రిని వేదరాయునేమో.

దాల.—ప్రస్తుతము వీనిని మహాల్కారుగఁ జేసితినిగాని రాజ్యము స్వాధీనమయినతరువాత నీవు పాత్రుఁడవు చచ్చుపీనుఁగును సాగనంపి నే నీరాజ్యము గైకొందును. అంతవఱకు నామాట, వాని నేర్పఱచి తిని, ఇది రహస్యము. జాగ్రత్త.

అని వారు సంభాషించుచుండగా నొక క్షత్రపురుషుఁ డటకు వచ్చుటచే వారు తమమాటలు సమాప్తముగావించి మహారాజుగా రున్న గుడారమునకై యరిగిరి.

పదునాఱవ ప్రకరణము

“అమ్మయ్యా! నా ప్రాణము లిప్పటికి జల్లబడినవే సుమీ. నేనదృష్ట వంతురాలను సుమీ” యని కృష్ణాబాయి పలుకుటయు, సీత యత్యానందముతో, “అవునమ్మా! యేమి జరిగినది మొదట చెప్పి మీరదృష్టవంతులు, చెప్పవచ్చునేని నాకుం గూడ జెప్పుము” అని మిక్కుటముగ వేగిరపెట్టుటచే నామె యిట్లని చెప్పదొడంగెను. “ఓసీ! సీతా! నీవింకను నెఱుంగవే! నెఱుంగవా నిన్నరాత్రి మాయమ్మ సర్వజనశ్లాఘ్యమయిన యొక కార్యము జేసెను. శ్రీగంగాధర జస్వంతరావుగారు, దౌలతరావు, హరిహర వాంఛాజీ మొదలగువారు దాదాపు నూర్వురు కూడి యొక మందిరమున మాయమ్మపైఁ గుట్రలు పన్నుచుండిరి. ఆసాయంకాలమునకే మాయమ్మగారికి వ్రాలు లేని యొక యుత్తరము వచ్చెను. ఆజాబులో వీరందఱుఁ గుట్రలు పన్నుచున్నారనియు జస్వంతరావుగారి వసంతగృహములోఁ గలిసి కొందురనియు వారిఁ బట్టుకొనుట కదియే యదను సమయమనియు నున్నది. ఆజాబు చదువుకొని వీరావేశము నొంది యమ్మగారు విండ్లు ఖడ్గములు మొదలగు నాయుధములతో మదగజేంద్రము నెక్కి వయసకల్వారముల దౌర్జన్యమును జూచి పౌరులు భయకంపితులై వారి వీరపురుషోచితవాక్యములు దురాత్ముల గుండియలు జల్లుమనఁ జేయ బయలుదేరెను. బయలుదేరి యాకస్మికముగఁ దనపై గుట్రలు పన్నుచున్న సరదారులతోఁ జేరి కవాటములు బలిమిని భేదించి యా వసంతగృహమున వసంత జసుంత కాంతుఁడగు జస్వంతును, వారి బలిమికాండ్రను గొందఱను జూచి వారిలోఁ బెక్కండ్ర బట్టుకొని బంధించెను. కాని దౌలతరావు మొదలగువారు గోడలు దాఁటి పలాయితులైరి. అంతట వారందఱు దమకుఁ బ్రాణదాన మొసఁగుమని రాణిని బ్రార్థింపఁ గాంతామతల్లి యగు నాతల్లి కరుణారసైకప్రధానురాలయి యుండుటచే క్షమించి యభయహస్తంబిడెను.

దాలతరావు మొదలగువారు మందముతో పారిపోయిరి కాని లేకున్న
మాయమ్మ ఇదివరకే తనువు చాలించి యుండును. నాకు మృత్యుదేవతకు
బంధువులకటచే పారిపోయిరి. నా కోరిక దీర మాయమ్మయు జన్మాం
తరమున, ప్రత్యక్షమైనది గాదా. అదియే నాకు శుభసూచకము"
అద్భుతముగ నుదయించు బాలుని వాక్యములను నాలకించి సీత తనదాలి
మనోరథము నగరు సర నేత్రమువలన గోవిందము, దమమనోరథము
పూర్ణముగ భిన్నమైనదని విచారించుచు డెందము నల్లడిగొన సిద్ధ
మై "అమ్మా! నాయుగవురు మొకశరీరమగు కుటుంబముతోకి నయ్య
ము గలవారము. కాబట్టి శరీరము సగభాగము నాతో నిమాయిదిగు
పులతో నుండ కొడుకు యుద్ధము విచారించి మాయకత్తు బాకముచే నర్వజ్ఞ
ముగ లేకయున్నది. ఇది నీకు నమ్మకమేనా? నిరపరాధి యగు శ్యామ
సుందరుని నాటిమిత్రము బ్రతికింపుము." అని నల్లగలువ రేకులవంటి
వెడల్పు మకరందబిందువులవలె గాటుక కన్నులనుండి జాలినట్లని
బాష్పజలములు ముక్తహారమువలె గరగింప, సీత విలపించిన నాముక్త తన
చేత నైనంతవరకు ప్రయత్నము జేయదలంచి "ఓసీ యీదినమున మా
యమ్మగారు నింబపురమున కరిగెదరు. రాజపుత్రుడు వచ్చి నింబపుర
మును బట్టుకొని దుర్గాధ్యక్షుడు దగులపెట్టినవానిని బంధించిరి. అతడు
డీదినమున మాయమ్మవద్దకు వచ్చినాడు. అందుచే తప్పక మన
మందరము సైన్యసమేతముగ నింబపురమునకు తరుగవలయును.
అప్పటి కరుగుటకు ముందే దత్తును గూర్చి చెప్పెద. నీవు విచా
రించక ప్రయాణమునకు సిద్ధమై యుండుము." అని పలికి తల్లి
యొద్దకు జనియెను. అదివరకే యహల్య శివపూజనాటి తుకోజీహోల్కరు
క్రొత్తగా లోబడిన జస్వంతరావు మొదలగువారు పరివేష్టింప రాజ
కార్యాలోచనము సేయుచుండుటచే ముక్త తల్లియొద్దకు కరు
గుట యుచితము కాదని ప్రక్కగదిలో గూర్చుండి వారి ప్రసంగసంభాష
ణముల నాలకించుచుండెను. అంతట నహల్యాబాయి యించుక విచార

గ్రస్తయై శివనాగును జూచి యిట్లనియె “ఓయీ! రాజపుత్రులు నింబపురముపై నెంతటిసైన్యముతో వచ్చినారు ? మన సైన్యమునం దెంత మనము దీసికొనిపోవలయు ?” అన శివనాగు “మన నీయానతిని నే దలంచినాను. రాజపుత్రులు శౌర్యవంతులు. వారిని గెలుచుట యసాధ్యము కాఁబట్టి మనసైన్యమంతఁ గూడఁ గొనిపోయెదను. తురకాజీ యహల్యాబాయి సైన్యము నందుఁ బుష్కలముగ నున్న సైన్యముతో రావచ్చును.” అని రాణికి ప్రత్యుత్తరమొసంగెను. రాణి యూరడించుకొని మెచ్చుకొని యున్నవారితో నిట్లనెను: “రాజపుత్రులు గాక విశ్వసనీయు లెవ్వరున్నారు ? రాధాకాంతరాయలు నిందించినట్లుగాక నమ్మియుంటిని. శ్యామసుందరదత్తు నారిడీయించుచున్నాఁడు కోపముతో నతఁడు రఘునాథరావుతోఁ జేరినాఁడఁట. అతఁడు శాత్రువులతోఁ జేరునని నేనెన్నఁడు దలఁపనైతిని విచారింపవలదు.” రాణిగారు తురకాజీ మెల్లగా పలికెను! రాధాకాంతుఁ డట్టివాఁడని నేను నమ్మను. అతని మిత్రులను లకు శత్రువులలోఁ జేరుట విరుద్ధకార్యము. ఇది యబద్ధమని నాయుని దలంచెదను. అని మనవి చేసికొనెను. ఆమనవి సాగ్రహముతో చెవి యొగ్గి విని రాణి తన చందువాపెట్టెలో నుండి యొకకాగితముదీసి “నామాటలు మీకు నమ్మకము లేకున్నను నీచిన్నచీటియైన మీకు నమ్మకము గలిగింపఁజాలదా చదువుకొనుఁడీ” యని యాచీటి తురకాజీపైఁ బడ వేయ నాతఁడు దాని నిట్లు చదువసాగెను. “శ్రీ రఘునాథరావు రాధాకాంతరాయునకు శుభాశీర్వచనపూర్వకముగ వ్రాయుసందేశమిదే, నీవు నాకు మిత్రుఁడవని నేను మిక్కిలి నమ్ముచున్నాను. నన్ను మొదట మీదేశముపై దండెత్తి జనవంతరావు పిలిచినాఁడు. అతఁడు చంచలచిత్తుఁ డని వినుటచే నాతనిమాటలు నమ్మ నేను గానైతిని. నీవు నాతోఁ జేరి యహల్యాబాయితో యుద్ధము చేయుటకు సమ్మతించితివి గనుక నేను తప్పక వచ్చి నిన్ను గలియుచున్నాను. నీవు పుత్రభావముతోఁ బెంచుకొనుచున్న శ్యామసుందరుని మీరాణి యన్యాయముగఁ జంపింపఁ

వలంచుటచే నీకాగ్రహము కలుగుట దోషము కాదు. నీవు చేసినది రాజద్రోహము కాదు. కాని యిందూరు రాజ్యము కొరకు గుట్టుమట్టు లన్నియు చెప్పినాను నీవు వాగ్దానము చేసితివి కనుక యావాగ్దానము నిలుపుకొంటివేని మా పీష్వావద్ద నీకుండగిన యుద్యోగమిప్పించెదను. రఘునాథరావు." ఆయుత్తరము జదువుకొన్న తుకోజీయు, మిన్న శివనాగా యశ్వంతరావుయొక్క సాక్ష్యముచే నేరస్థులయి మాటలాడ లేకుండిరి. రాణి వారి యాశ్చర్యమును జూచి "యాశ్చర్యమేలగును? ఇట్టివారు మన రాష్ట్రములో ఎందరో యున్నారు. గంగాధరయశ్వంతరావూ! నీవు పాతివ్రత్యకలహాంకురము మహావృక్షమై పెరిగియున్నదిగదా! నీవు లొంగినను నీచే ప్రేరితులగువారు లోబడలేరు. దీనికంతకు నీవే కారకుడవుగదా" యనుచు దలవంచుకొని యశ్వంతరావు తనయేలికతో "అమ్మా! యీ రాజద్రోహమునకు మూలకారకుడను నేనే. నా పొరబాటు క్షమించి నన్నిప్పటికట్లు మన్నింతురని ప్రార్థించుచున్నాను. నేను చేసిన పాపమునకు నా పశ్చాత్తాపమే నన్ను దహించుచున్నది. మీరింక వేఱ శిక్షింపనక్కఱలేదు. ఇంక మీయాజ్ఞ నతిక్రమింపనని ప్రమాణము చేయుచున్నాను." అని పలువిధముల నామెను వేడుకొనెను. రాణియు వారిమాటలకు సంతసించి కారుణ్యమొలికించు కటాక్షములు బఱపి వారితో నిట్లనెను. "ఓయీ! మన రాష్ట్రమున భిల్లులబాధ యెక్కువగానున్నది. అదిగాక రెండు దినములక్రిందట కాయాజీహోల్కరను పేరుతో నొక క్రొత్తరాజు బయలుదేరి పట్టాభిషేకము చేసికొన్నాడట. వాడెవ్వడో యేయూరివాడో యెఱుగను. వాడు మాకు సన్నిహితజ్ఞాతి యని చెప్పుకొని ప్రజలను మోసము చేయుచున్నాడు. కాయాజీయను నొక జ్ఞాతి యుండెను. కాని యతడు మృతినొందెనని యెవ్వరో చెప్పినారు. ఆమాట యథార్థమో యీమాట యథార్థమో తెలియదు. భిల్లులు వానిలో జేరినారు. దేశమునకు

నిదివఱకే నేను సూచితిని. ఇంక ముందు బొత్తుగ నేనానుండను. కొందు చేత నేరూరుఁడైన భిల్లు లందఱి శిక్షించి వారి వానకులకు గండా భిల్లు మొదలగువారలఁ బట్టుకొని వాశక్పగించి దేశమున దోఁపిడి మాన్పఁగలిగితిని వానికి నాకుమార్తెయగు ముక్తాబాయి నిచ్చెదను. ఆ కార్యమును జేయఁగలవాఁడు కళ్యాణమునకు యాంతాంబూలమును గ్రహింపవచ్చు" నని బంగారుపళ్లెరములోఁ గర్పూరతాంబూలముంచెను. అందఱు నొకరిమొగము నొకరు చూచుచు సందేహించుచుండ జస్వంత రావు సంతోషభరితాంతరంగుఁడై లేచి యోలికతో నిట్లనియె. "అయ్యా! నే నీ కార్యము నూనెదను. భిల్లులను బోఁబలుమారొనక జస్వంతరా వెలిసవారి మొగముఁ జూడఁడు. రాజాచంద్రశేఖరుని యుగు ముక్తాబా యిని విజయలక్ష్మితోపాటు పాణిగ్రహణము సేయుటయో, యొండె పోయి వ్యాప్తినొందిన స్వర్గమున రంభాపాణిగ్రహణము సేయుటయో, నాకు నీశ్వరుఁడు విధించినాఁడు. ఈ తాంబూలము నే నందుకొను చున్నాఁడను" అని పలికి తుకాజీశివానాలు విస్మయము నొందఁ దాంబూలము నందుకొని గంగాధరుఁడు నిలువ సహాల్య యూతినింగని, "గంగాధరా! నీ పట్టి కార్యమునకుం దగుదువు. చిరకాలముక్రిందట సంకురించిన యశుభాగఫలం బిరకాలమునకు నిచ్చెఁగాక. నేను నింబ పురముపైఁ జనియెద. నేను మరల వచ్చువఱకు గండాభిల్లుగాం దశంది నీవు భిల్లులగండఁడవై యుండవలెను. నీ వీఁకఁ బొమ్ము. తుకాజీ! నీవు మన సైన్యములలో నొకవంతు నుంచి తక్కిన వాహినులఁగొని శివనాగనాథ మేతుఁడవై రాజపుత్రులమీఁదికిఁజని రాణాకు బుద్ధి చెప్పు ము. తక్కిన సైన్యముతో రెండు దినములలో నేను వత్తు" నని యాన తిచ్చెను. వెంటనే రాణికి జోహారొనర్చి సెలవుగైకొని వా రరిగిరి. అప్పుడు ముక్తాబాయి మాలిన్యమొదలిన ముక్తాఫలమునవలె సముత్తవిచా రమై ముక్తినొందిన దానివలె సుత్తకభయమై యావనప్రాదుర్భావ ముచేఁ బరిపూర్ణమునొందిన తనయంగముల సౌష్ఠవము వసంతకాల

మాఁ [illegible] జనులారా నొగ్గు మల్లికార్జునచంద్రమును విశంసించ నెన్న
డుచు జనజనలాడ నాదగమనముతోఁ జీవనగర్భుతో నలంకరింపఁ
బడిన [illegible] విశదారణింపయోగ్యగాఁ బోలునకన్నకవలోఁ
దల్లికడ [illegible]. తల్లి చేసినశపథము [illegible] బురుషుల్లాఁ దగుగంగా
ధరా [illegible] చేసినశపథము [illegible] కాంతోపసమాద్రమున నోలా
డించు [illegible] కూతురు [illegible] తల్లి "తల్లీ!
నీనగు [illegible] పడినది. జరిగినసంగతులుఖుంటిరి
నాదేమి కి" యని [illegible] కూతుహృదయము [illegible] జన్మాంతమునవంక
మరలిన దా [illegible] చే [illegible] బలికెను. [illegible] లజ్జచే శిర
ముంచుకొనుచి "నే [illegible] తల్లీ! [illegible] మనని నాలకించి [illegible]
హృదయము [illegible] సంతోషము [illegible]
విడువుము. ఇది చేయ [illegible] సీత [illegible] సీత [illegible] నేను
[illegible]. నేను [illegible] నీకు దుఃఖము [illegible]
కాబట్టి [illegible] తల్లీ" యని ప్రతి [illegible]. ఆదినాలాప
ములు విని [illegible] కూతురు సీత [illegible] ప్రతి [illegible]
[illegible] పూని [illegible] కూతుం
గనుంగొని "నీవింత మూర్ఖపుబట్టు బట్టినావు నీవిమిత్త [illegible]
ప్రాణముల [illegible] కాని [illegible] రాజ్యము [illegible]
అతఁడు నాదేశము విడిచిపోవు [illegible] చేసెదను. నీవుగూడ [illegible]
నింక నింబపురప్రయాణమునకు సిద్ధముగ [illegible]" అనియాగిక కూతు
నొడఁబఱచి పంపెను. [illegible] మీ [illegible] లో
నుండి వెడలింపఁబడి [illegible] తలుపుఁబడెను. తుకాజీయు
[illegible] జరిగి [illegible] విజయభేరీ [illegible]
ములు శత్రువులహృదయములు [illegible] చేయు [illegible]
[illegible] క్రిందఁ జతురంగబలముతో నింబపుర
మునకుఁ జనియెను.

పదునేడవ ప్రకరణము

తుకాజీహోల్కారు, మహా శివభక్తుఁడగు సైన్యములను దీసికొని నింబపురమునకుం జని రాజపుత్రులచే నాక్రమింపఁబడిన నింబపురపుఁ గోటను ముట్టడింపసాగెను. రాజపుత్రసైన్యము ... రాణా నాయకుఁడై కోటలోనుండి మహారాష్ట్రసైన్యము నెదిరించుటకు లేకయున్నట్లు తుపాకుల కాల్పులచే నొప్పించుచుండెను. ... కోట ... యావనులగు ఖేతాళసింగును భైరవసింగును రాజపుత్రులు సమస్తసహాయములు జేయుచు హిందూస్థానవార్తలు మహారాష్ట్రప్రయోగాణ వార్తలును విన్నవించుచుండిరి. రాజపుత్రులు నింబపురము నాక్రమించుటకు ముఖ్యకారణుఁడగు గోమాజీ రావే కనుక నతని కెట్టివర్తమాన ముట్టినను గూఢసంచారులగు చారులమూలమున ఖేతాళసింగున కెఱుకఁ జేయుచుండెను. అతఁడు రాణాకు నెఱుఁగఁ జేయుచుండెను. గోమాజీ రావు హోల్కారుగారి రాజ్యముయొక్క గుట్టుమట్టులెఱింగించి వత్తుమయిన వేయివరహాల బహుమానిచ్చెదనట్లు ఖేతాళసింగు వాగ్దానము చేసినందున నింబపురముపై రజపుత్రులకు రక్షణయు నచ్చట దుర్గాధిపతి యగు శివనాథ పరాక్రమహీనుఁడగుటయుఁ జెప్పి గోమాజీ రాజపుత్రులను రావించెను. రజపుత్రులమనోరథము తీరినను గోమాజీయొక్క మనోరథము తీరదయ్యెను. ఖేతాళసింగు వాగ్దత్తము చేసిన ద్రవ్య మతనికిఁ బంపుటగాని యతఁడు వ్రాసిన జాబులకుఁ బ్రత్యుత్తరం మొసఁగుటగాని సలుపఁడయ్యెను. అందుచే గోమాజీ గిరుకిష్టుఁడై వానుబట్టు చేతికిఁ గొన్ని యుత్తరములు వ్రాసియిచ్చి యవి ఖేతాళసింగున కిమ్మనిచెప్పి వానిని నింబపురమునకు బంపెను. అటుపిమ్మట జస్వంతరావు రాణీపత్తుయు నచ్చట దగిలిపోవుటయుఁ గోమాజీరావు స్వలాభపరాయణుఁడై ప్రత్యుత కత్తను దగిలియుండుటయు నాఁడు దౌలతరావు భిల్లులను తుకాజీహోల్కా

రును నమ్మియుండుట కేవలము మంచిదికాదని సపుత్రులతోఁ గలసి కొంతకాలము సేయుట యుచితమని నింబపురమునకుఁ దానుకూడ మహారాష్ట్రసైన్యముతోఁ [illegible] జని రాణావారి [illegible] యారచే గౌరవింపఁబడి యుండుచుండెను. తుకాజీ బయలువెడలిన రెండునెలలకు శ్రీరాణీ యహల్యాబాయి కొంతసేనతో నింబపురముపైఁ జనుచు మార్గమున వచ్చుచచ్చట నిలుచుచు నాయాగ్రామముల ప్రజలను బిలిపించి భయపడవలదనియు భిల్లులను భస్వంగ రాప్తు సంహరించి దేశమున కుపకారము సేయువనియు [illegible] రాత్రులు [illegible] తేనెతేటలకంటె మాటలతోడి యిడిపోవలెనియు సుశదేశించుచుఁ బయనము సేయుచుండెను. ఆటి యొకపల్లకిలోఁ గూరుచుండి ముక్తాబాయియు సీతయు రాణీవెంట వచ్చునట గ్రామముల [illegible] గుంపులు [illegible] నాశ్చర్యమును, వనములఁ బ్రయాణము చేయునపుడు నవలి లేడి మొదలగు ముద్దులు గొట్టుజంతువులం జూచి పొందిన యానందమును, గుట్టలను మహోన్నత పర్వతములను గోండవనములను సెలయేళ్ళను వీక్షించి యనుభవించిన సౌఖ్యమును, వర్ణింప నలవిగాదయ్యెను. అది వఱకెన్నఁడు నంతఃపురము విడిచినవారు గాకుండుటం బట్టియు నిట్టినోదములకుఁ గ్రొత్తవారగుటఁ బట్టియు యౌవనప్రాయము దుర్భావముచే ముందువెనుక తెలియఁగ నేరకగుటఁ బట్టియుఁ బయనమే సుఖతరమని యెంచి నిర్భయముగఁ దంపులం దెలిపి మాటలు కాదంభించిరి. సైన్యమున విస్తారభాగము తుకాజీతో నంపఁబడుటచే నహల్య కొలఁది మూకలతో బయలుదేఱి కుదగ బాధరోపాణము చేసి తాను సేనాగ్రభాగమున నుండి శత్రువు లొకవేళ తటయిఁబడిన స్త్రీలకపాయము గలుగకుండునట్లు ముక్తను సీతను వెనుక రాఁబనిచెను. ఇందూరు వదలిన మూఁడవనాఁడు సాయంకాల మించుమించుగ నొక యడవిలో మువ్వురు మనుష్యులొక మూఁకగా నడచిపోవుటకుఁ దగిన వెడల్పు లేని యొక

కలియుటకు త్రోవఁబట్టి పోవుచుండెను. కాని యధిరోహించిన యేనుఁ
గు సుఖముగా నడచుట కామార్గము చాలనందున నాజంతువుపు
మిక్కిలి కష్టముతోఁ బయనము సేయుచుండెను. వెనుకవారు ముం
దుకుఁగాని ముందువారు వెనుకకుఁ గాని వచ్చుటకు వీలులేదు. అందు
చేత మనుష్యులందఱును చీమలబారువలె నొకరివెనుక నొకరు నడిచి
యొక్కడికి సమీపగ్రామమునకు సాధ్యమయినంత వేగముతోఁ బోవఁ
జొచ్చిరి. గాఢముగఁ జీఁకటి సభయంకరము వ్యాపించి యప్పటికప్పుడే
పట్టిన నల్లమబ్బుల సాయము నొంది యామార్గస్థులకు దారితెన్ను కాన
నీయకుండెను. ఉఱుములు మెఱుపులు పట్టుకొనెను. సేసిసంతున జవ
నులిద్దఱు ప్రయాణము గొంచెము కష్టమై యోచించిరి. అంతలో
నొండొరులధ్వనులు వినరాకుండ ఝంఝామారుతము వీచఁదొడంగెను.
అనుపమమయిన నేలయేఱుండియా కొండయేటి ప్రవాహమువలె
మహారావములతో నలుదెసలనున్న కొండలు చరచరదిగి యుగ్రమను
ప్రాణులును వింతైనాకృతులు గల భిల్లుల మూఁకలు వచ్చి యొక
పెట్టున సేనయొక్క వెనుకపక్కను దాఁకొని తాఁకుటయు బాలికలిరు
వురు నాక్రందనధ్వని జేసి అమ్మో! దొంగలు దొంగలని యఱచిరి.
కాని వారిరోదన మరణ్యరోదనమై యామహావాయువుచే దిగ్భ్రమింగ
బడి యమాత్యుచెవులఁ జొచ్చదయ్యెను. భిల్లులయఱపులు మోటనకిలిం
పులు కొంచెము రాణికి వినఁబడెను కాని యామె తనసేనలవారి
పోఁకిరని తెలియలేకపోయెను. అంతట సామగ్రి మోయుకూలి
వాండ్రు నిర్విణ్ణహృదయులై భుజములపై బరువుల దింపి శత్రువులకుఁ
జేతులు జోడించి దండములు పెట్టి తమప్రాణములు గాపాడుకొనిరి.
ఎదిరించు వారెవ్వరు లేనందున గండభిల్లు లక్కడ భిల్లులు సైన్యమున
బియ్యము మొదలగు పదార్థముల దమసేవకుచేతి కిచ్చి బాలికలున్న
రెండు పల్లకుల దగ్గఱకు వచ్చి తలుపులు తెఱచెను. అతని భయంకరా
కారముఁ జూచి మాలతి బాష్పయుక్త యయ్యెను, సీత భీతయయ్యెను.

అనంతరము భిల్లులతోఁ గొల్లవలువవచ్చిన హరిహరపాండ్యాది యా మిటారులపైఁ గత్తులు దూసి యుండు ముఖ్యముగ ముక్త గొనిపోవుచున్న యామూల్యరత్నములను జాలువాబంగారునగలను దరిబిదీర దోఁచు కొనుచుండ బాలికకూడ నిద్రపోవు మూర్ఛిల్లి యున్నదో చచ్చిన ట్లుండెను. ఇట్లు దోఁపిడిచేఁ గోరిక సఫలమైనందున హరిహరుఁడు సంతోషపారవశ్యముచేఁ బెటుకఁ బాలిక మాటిమాటికి గానగనుచుమాట జూచి మురియుచుండ "సీమొగాడా మా. ఆమొకాదిమా" అని భిల్లులలో నొక వినయముగ వాగ్వాదమునఁ బలుకుచుండెను. ఒకపట్లు నోరెత్తి మాటలాడ జాలక హరిహరుఁడు క్రేవితో నొక కల్లకిని జూపుచుండగా నారు నావ మున్నాని యిదియెమి ముక్తాబాయి యని యాకల్లకి నాభిల్లులు భుజ ముపై నిడుకొని యునాయాసముగ గొండలు సెలయేళ్ళు దాఁటి వరు సత్తి యదృశ్యులైరి. ఇంత సివార్త కర్ణాకర్ణిని రాణి యాలకించి పుత్రికాని మోగదుఃఖమునొ పడలు భావ్యములందుడుచుకొనుచుఁ గతిపయసైనికులతో రంగస్థలమునకు నొకటి నిముసమున వచ్చి (గాలె ను. కాని దొంగలు స్థలము విడిచిపోవుటయే కాక దృష్టిపథమునుండనట్టిరి. అంతట రాణి హా! ముక్తా! నన్ను విడిచి యేదేవుల పాలైతివేయని విచారించుచు రెండవపల్లకివద్ద కరిగి మూర్ఛిల్లియున్న కన్నెంజూచి సీతా! సీత యిటురా నీచెలి భిల్లుల పాలయినది యని లేపెను. ఆపలుకు లామెను మూర్ఛనొంది మేలుకొలిపినందున బాలిక కన్ను దమ్ములు విచ్చి చూచి 'అమ్మా! దొంగలు పోయినారా నాస్నేహి తురాలిని గొనిపోయినారా,' అని యహల్యకంఠమునకు చేతులు పెన వేసి కౌఁగిలించుకొనెను. అహల్య యాశ్చర్యనిమగ్నయై యేమిది? అమ్మా! నీవు ముక్తాబాయివా! పాపము సీతనే దొంగ లెత్తుకొని పోయినారా యని కూఁతుగన్నమోదమ్ము సీత చన్నఖేదము చిత్త మున మల్లడిగొన ముక్తాబాయిని లేవనెత్తి ముద్దుపెట్టుకొని సీతకై మిగుల విచారించి తనకంటె చెలిసముత్తము మిక్కిలి వ్యథ నొందు

మగుటఁ బ్రజలు విభవశోభనే యహల్యాబాయిని విడిచి తనవద్దకు వత్తురనియు గాంకెకిఁ గర్వమును గట్టురనియు రాణీ జంకి రాజ్యమును విడిచి పోవుననియు నతఁడు గొంతెకమ్మెకోర్కెతో స్వాతంత్ర్యము గావించెను. తరు వాతఁ బ్రజలు లేని మొగము జూపిన పోవుటయుఁ గొందఱు మరాఠా నాయకులు మాత్రము తిరుగుటయును జూచి దాలతిరావు జంగగాని తన పుత్రులతోఁ జేరి వారి కేవిధమైన సాయమును సేయకుండునట్లు కట్టిపెట్టు వీని వలసిన ప్రోత్సాహము సేయకపోవుటఁగి మరల శాగూజీయొక్క మొగ ము జూచి భిల్లులు బలపెట్టక యేమి చేసినను రాజపుత్రులే దిక్కని వారినిసమ్మియుండెను. తమ రాణిమయి దిగుబాటు చేసిన కొందఱు నాయకులయాటలు సమ్మి రాణిత్రాణ చెలియక యట్లు దేశముపై దండువిడియుటకును వంచయుదిని గోమాజీరావు సహాయము మొగంగసం దులకు దాలతిరావు మాటలు చెప్పుటయే కాని చర్యలు జరపలేదు. అందు వలన సుదయపుర రాణావారు మిగుల నొచ్చికొనుచుఁ బశ్చాత్తాపము నొంది యాఁడుదానిని గెలువలేకవచ్చినాఁడని రాజపుత్రకుటుంబములు తన్ను దెప్పుదురని విచారింపసాగెను. అట్లు పశ్చాత్తప్తులగు మహారాణా వారిపాదసన్నిధికి వచ్చి నిల్చి భేతాళసింగు నమస్కరించి యిట్లనియెను. “దేవా! ఈ దాలతిరావు మన కుండి యేమి లేక యేమి? ఇతని నేల సాగనంపరాదు. అదియుటుండ నేను దమకార్యమునకుఁ బ్రాణముల నైన విడిచెద. నేను గోవిందరావుమాటలు నమ్మి మిమ్ము ప్రోత్సా హపెట్టి యిటకుండిసికొనివచ్చితి. అందుచేత నే నీరాత్రి యొకయుద్ధ తము జేసి తమకు జయము చేకురఁజేసెద. నాకనుజ్ఞమాత్ర మొసంగుఁ డు.” అని రాణావారితో నొకరహస్యము చెప్పి యాతనిసమ్మతిపడసి తన ప్రయత్నమునఁ దారుండెను. అంతట వైరానలము చల్లారినదని యెంచి గింపనోయున నెండ చంద్రతమాని, యుగుబడద మ్యాను. దేశమంతయు వేళ మూర్ఛపడిశత్రుమండల మిదె ప్రకుంటుచున్నదనియు దుఃఖబలధిమునుం

గుచున్నదనియుఁ జాట తా భానుమండలము నుగజంధి గుంటకె శత్రువులు చండతేజం బడఁగినపిదప సహస్రగ్రహములగు ధవళమయము లనేకములుండు రని వెల్లడిసేయు తెలుఁగును సంబరమున నక్షత్రకోటులుదయించె. అది కృష్ణపక్షమగుటచే వెన్నెలమాత్రము లేదయ్యె. ఆరాత్రి జామునకునవరకు వాత ముక్తము నిదురబుచ్చి యహల్యాబాయి దగ్గఱనున్న యాస్త్రీని జూచి "యమునా! నీకింతవిచారమెందుకు? ఈయుద్ధము ముగిసినదిగనుక శివహానానుబిలిచి నీకుమహారునివదలించుటకు నేనుయుధ్ధ్యంతరమున్నదో యడిగెదను. నీవిట్లువిచారింపకుము. ఆహా! కడుపుతీపిని మించిన దేవియు లేదుగదా. ఇన్నిదినములు గడపితివి. ఈరాత్రికూడఁ గడుపుము. నాకు నిద్రవచ్చుచున్నది నీవుమేల్కొనవలె" ననియనుఁగ "యమ్మా! నాకు నిద్రవచ్చునా? ఇన్నిదినములనుండి యున్న మొట్టిదో తెలియఁగమతల్లీ. నాకుఁ బుత్రభిక్ష బెట్టవేసి యింక మృతినొందుదు సుమీ యమ్మా" యని రాణిపాదములపైఁ బడి కొంతసేపు విలపించి లేచి తనప్రక్కపైఁ గన్నులు దెఱచి పండుకొనెను. అహల్యాబాయియును ముక్తమనః కంటకయై హాయిగ గుండెపై జేయివైచుకొని నిద్రించెను. చాలతరా వారాత్రినిద్దుర లేక తనయవస్థ దలంచుకొని యింకఁ దనకెట్టియాపదయు లేదని యేమియుందోఁచక యిటునటుఁ దిరుగుచుఁ గొంతసేపటికొకచోట గూరుచుండి యిట్లనివిలపించెను. "హా! నేనేల రాజద్రోహము జేసితిని. చేసినవాఁడ నిందునెఱవేఱనైతి. ఈరసపుత్రులు నన్ను నమ్ముట లేదు. ధనవ్యయమును వారికి వలనులేవి నావంటి యద్రోహకునియందు నమ్మకము వారేల నిల్పుదురు? అకమలపై నా కాశక్తిమాహా మేల యుదయింపవలయును! నాభార్యా! హా దుర్గ! దుర్గా! నేనే నీగొంతుఁ గోసి నాగొంతుఁ గోసికొంటిని. ఇఁక నీసుందరవదనదర్శనమును నీ మధురాలాపము లాలకించుటయు నాకు లేదు. భిల్లులతోఁ జేరి యిప్పుట నుండక పోటికిప్పటికి వద్దితిని. వీరు నన్ను గదలనీయరు. నాభార్య

చేసిన హింసోపదేశములకు మండోదరివాక్యములను నిరాకరించిన రావ
ణునివలె నిరాకరించి యుక్తియుక్తముగా చెప్పిపెట్టుకొంటివి. నను జచ్చుచు
నగరాధిపుఁడగు శాయాజీ యను పేరుగల కొడుకుత్తముని ప్రాణములఁ
దీసి వానిని గోతిలోఁ బడద్రోసి బిచ్చమెత్తుకొనునట్లు ప్రభుకరుండఁ
జేసినాఁడవు. ఇప్పుడొక వేళ రాణీపాదములపైఁబడి క్షమార్పణ వేఁడు
కొన్నచో రాజ్యమిచ్చునేమో? ఏమి వెఱ్ఱి! నావంటి ద్రోహిని
రాణి బ్రతుకనిచ్చునా? హా! పండితుఁడా! నాజీవనము కునూరుస
మనుచు నీవెందున్నావు? హా దైవమా! నేను పాపినగుటచే నాకీ
మరణమునఁ గడు భయముదయించి యూ బండి బ్రతుకు బ్రతుకవలె
నని యున్నదిగదా” ఇట్లు పశ్చాత్తాప మొందుచుండిన దౌలతరావు
నొద్దకు హఠాత్తుగా వచ్చి “నీతోఁ గొంచెము పనియున్నది. రాణావారు
నీతోఁ గొన్ని రహస్యములఁ జెప్పుమన్నారు. ఒకసారి కోటబురుజు
మీఁదికి రా” అని భేతాళసింగు పిలిచెను. కోటబురుజుమీఁది
కొంటరిగ నేఁగుట కిష్టములేనివాఁడయ్యు నెట్లైనఁ దప్పదుకదా యని
సింగువెంట నియమస్థానమునకు విధిలేక నడచిపోయి దౌలతరా
వెక్కలేక యెక్కలేక బురుజుపై నెక్కి కోటక్రింద కొలకమూరు తన
దృష్టి బఱపెను. వెంటనే మహానరకమువలె నగాధమైయున్న కందక
మును, దిక్కులను చెనఁటి ప్రావరించిన యంధకారమును మహారాష్ట్రునకు
భీతిగలిగించినందున వాఁడు గజగజ వణఁకఁజొచ్చెను. ఇంతలో భైరవ
సింగు వచ్చి వానిం గలిసికొని దౌలతరావును బాధాపుగఁ బ్రాణ
ములు లేనివానిగ నొనర్చెను. వానిభయమును జూచి నవ్వి భేతాళ
సింగు “నీకింత భయమేల? నేను నిన్ను నలనాఁ మనుగుటకుఁ దీసి
కొనివచ్చితిఁ గాని నీకు హానిచేయుటకుఁ గాదు. అహల్యాబాయి
సైన్యమునఁ గలకలము పుట్టినది. వారు పరుగెత్తుచున్న ట్లున్నారు
చూడుము. నాప్రేలిచాయపై నిదానించి చూడు” అని రెండవప్రేలితో
రాణీ సైన్యమున్నచాయ వానికిఁ జూపెను. దౌలతరావు వెఱ్ఱివెఱ్ఱి

చూపులఁ జూచుచు వానితో "వాఁడు నాకగపడుచున్నాఁడు. పాఱిపోవు చున్నది నిజమే"యని యుత్తరమిచ్చునంతలో భేతాళసింగు భైరవ సింగును వెల్లఁ గొనెను. తోడనే భైరవరూపుఁడగు భైరవసింగు ఖడ్గమునుదీసి యొక్కవేటున సకలకళాకౌశలుఁడగు దౌలతరావు శిరముఁ దెగఁద్రెస్సెను మాఱుమాట లేక మహారాష్ట్రుఁడు బురుజుపైఁ బడ భేతాళసింగు నిర్దయుఁడై గుభాలున వానిని నధోలోకమునకుఁ ద్రోసినట్లు కందకములోనికిఁ ద్రోసివైచి వెంటనే యొంటికి స్థూల కాయము దడదడ దొర్లుచుండ భేతాళసింగు మహానంద మొందుచు వాని కొండెమును గనులపండువుగఁ జూచుచు భైరవసింగుతో "మిత్రుఁడా! లంచముసొమ్ము మనమే యపహరించితిమని యీ దురాత్ముఁడు రాణితోఁ జెప్పునని నాకనుమానము గల్గినది. అందు చేత నింతపని చేసినాఁడను. ఇఁక మనము సేయఁదలంచిన రెండవ కార్యమును కరుగుదము రమ్ము"అని బురుజులుదిగి సింహద్వారముదాటి కోట వెలుపడిరి. అప్పుడు సరిగా రెండుజాములయ్యె. ఉభయసైన్య ములయందుఁ గావలిగాచు భటులుదక్క- దక్కనవారలందఱు నిద్రా సక్తులైరి. శత్రువులు పరాజితులై రేపో మాపో నిర్బంధమును విడిచి పోవుట కుద్యుక్తులై యున్నవారని విని యహల్యాబాయిసేనయంతయు నిద్రించుటయేగాక కావలిగాచు యోధులుగూడ నిద్రకు లోఁబడి నడుమ నులికిపడి చేతులతోఁ దుపాకులం బట్టుకొనుచు నొడ లెఱుంగకుండిరి. రాణి గుడారమునకున్న యమునయను నాసుందరి కుమారు వియోగముచేతనో మఱి యెందుచేతనో కునుకు లేక పలుమాఱు తనగదిలోనేనుండి రాణిగదిలోనికరిగి యహల్యాను ముక్తాబాయిని బరీక్షించి చూచుచు గుడారపుతలుపులం దెఱచి యావల కరిగి యడుగులచప్పుడగుచున్నదేమో యని యాలకించుచు మనస్స్థిమితము లేక తిరుగసాగెను. ఒకమాఱు ఆమె వీధిలోనికి రాజమానుషా నామె యాత్రమును గని యేదియో నేఁడు

జరుగనున్నదని నిశ్చయించి నిద్రనువిడిచిపెట్టి భద్రముగనుండి యామె లక్షణముల నెలఁకువతోఁ జూడఁగనుచుండెను. ఆమె నాలుగుసార్లు గుడారముయొక్క వెనుకగుమ్మము దాఁటి యావలనిల్చి నొరిదిగానక గుడారమునకరిగి కొంతసేపచ్చట విశ్రమించి మొదవసాగి గుమ్మము చేరునప్పటికి నామెపాదముల కేదియో తగులొ్కనెను. సర్పము కాలిని చుట్టుకొన్న దేమోయని భయపడి తొందరతోఁ గాలువిదలింప మెత్తని యామెపాదములకు దృఢమైన మనుష్యదేహము తగిలెను. అది యేమని యామె వంగిచూడ నొక మనుష్యుఁడు మెల్లఁగా "నేను భయపడి కేక వేయకు యమునా లోపలికిరా" యని పలుక నామె త్రొట్రుపాటుతో వచ్చినావా వచ్చినావా లోపలికి రా యని తాను ముందు ముందు గుడారము ప్రవేశించెను. వెంటనే యామనుష్యుఁడును తనతో వచ్చిన తన మిత్రునిగూడ లెమ్మని యిరువురును యమున యున్న స్థలము జేరిరి "యమునా! భాగ్యముదాన వన్న నీవే భాగ్యముదానవు. నిన్ను నే నెంచుకొన్నందుకు నా సొమ్మ నీ వింతకాలము తిన్నందుకు నాకీ రాణిగుడారము ప్రవేశింప వీలు చేసితివి. వదలివచ్చినచో మనుష్య విగ్రహము నాసవాలు పట్టుదురని నేనును వీఁడును నేలఁ బడుకొని దొర్లిదొర్లి వచ్చినాము. ఇంక కృతకృత్యుల మగుదుము. ఐనను దైవ మేమి చేయునో" యని యమునయొక్క నిద్దంపు చెక్కుటద్దములు ముద్దుపెట్టుకొని లోపలికిఁ దన్నుదీసికొని పొమ్మని యామె నడుగ నామె మార్గప్రదర్శకురాలయి వారి నహల్యయున్న గుడారమునకుఁ దీసికొని పోయెను. పి రిమవుల యమునవాన నేతముగ లోని కరుగునప్పుడే మతియొక పురుషుఁడు శీఘ్రతుపాకులను మందుకూర్చి సిద్ధముగ నుంచుకొని యహల్య నిద్రించుగుడారమునకు వెనుకప్రక్కనున్న గుమ్మముచాటున దాఁగియుండెను. ఆ ముప్పురుషులలోఁ ప్రథముఁడు గుడారము నంతయుఁ బరికించి యొక మె [illegible] శరీరమును తాఁకి ఇప్పుడెంతరాయని తలంచుకొని [illegible]

బాయి ముఖారవిందమును గాంచి నేను దీనికొఱకే బ్రోవను. ఇది పసి కూన యని యామెను గడచి రాజకార్యాంశములఁ బలువరించుచు నాకమూల బ్రహ్మచర్యవ్రతము నిప్పుడు దెలియఁజేయు నాకు దానపై మృదుబాహువు తలగడగఁ జేసికొని నిద్రించిన రాణింగాంచి, "యీ కొమ్మె మన రాణాగారి హృదయేశ్వరిగాను నహల్య యీమెను గడ తేర్చెద" నని కొండదీస స్తంభముపై వేఁగు దీసిక సుముహూర్తస నూఁకి వేసి యహల్యకు దగ్గఱ వచ్చి గుప్తముగా నుండఱ గాపలియున్నవాని రెండవవాని కొసలిచ్చి మొదట ఖడ్గసాధనమున నామెను దునుము టకుఁ దలఁచి కత్తినెత్తెను. కాని గొయ్యకు పోటున గాయమువాయవచ్చుఁ జావకపోవచ్చు. చావకుండినచో కల్లోలముగుఁ జుమీ యని యనుమాన సమయానుకూలముగఁ జెప్పిన యాలోచనముంగట్టి యాఱింటను తుపాకి నుపయోగింపఁ దలఁచెను. ఆ పురుషుండు తుపాకి బాగుచేసికొని రాణి యొక్క కుడివైపున మోకాళ్లు నేలనాన్చి కూరుచుండ వానికి సరిగ నెదురుగ యమున సమయమునను రాణిని గదలకుండఁ బట్టుకొనఁ దలఁచి రెండవప్రక్కను గూరుచుండెను. అంతట వాఁడు తుపాకి రాణిగుండెపై గురిపెట్టి యింతకుఁగూడ నిమిషకాలములో నొక్కినచో నాలుల మాటాడక పరలోకయాత్ర సాగించేమునని యానుగునిఁ బార్చి కణతకుఁ బెట్టి జాగ్రత్తయని యను సతోఁ. జెప్పెను. అవల రెండు తుపాకులు దైకొన్న పురుషుండు కూడ రాణిపైపై గురిచిల్చి తప్ప వాల్చక చూడసాగెను. యమునయును మెల్లగ నహల్యాబాయిపైఁ జేతులు వైచెను. వైచిన తత్క్షణమే గల్లుమని తుపాకినాదము వినఁబ డెను. ఆధ్వనితో దద్దరిల్లి మహేశ్వరాన్వితసైన్యమంతయు నిద్రనుండి ప్రబో ధింపఁబడి శివనానా, తుకాజీహోల్కరు మొదలగు సేనాపతులు సకలయోధులు కలవరపడి లేచి హాహాకారములతో రాణిమృతినొంది నది రాణిమృతినొందినది యని యఱచుచు నామెగుడారమును జేరిరి.

సైనికు లందఱు నాక్రందనధ్వనులతో నానాముఖములనుండి రాణిగు డారమువైపు పరుగసాగిరి. శివనాగనాథ సన్నిళ్ళతోఁ గావలివాండ్రఁదిట్టుచు కొట్టుచు మీయజాగ్రత్తచే నేఁడు రాణి చచ్చినదిగా దున్నపోతులా రా వెధవలారా పశువులారా మిమ్మస్త్ర నందఱుఁ జంపెదను జూడుడి అయోగ్యులని క్షుభింపుచు గోపకరిసి ధీరము దెప్పించి యతిదీనముగఁ బడియున్న యొక యామకుశివ . . . గాంచి యోస్త్రీ! నేను యామెపై బడి యేడువ నారంభించెను.

ఇ రు వ ది మూఁ డ వ ప్ర క ర ణ ము.

అహల్య మృతినొందినవార్త శ్రవణానందకరముగ విని శాయాజీవహేలార్కుఁడు తనకింక సింహాసనము దప్పక యీయఁబడునని యూన జనించఁ దన జురవస్థను మఱచి "యామెను నేను దహనము సేయవలెను. నన్ను హిత్తజ్ఞాతి యుండఁగ మఱేమియుఁ కల్లకాదు. నన్ను వదలండి" యని భటులను వేఁగిరపెట్టెను. కాని వారు జాగరూకులగుటవలనఁ దానిని గాని వానిభటులను గాని విడువరైరి. శాంతమునకు నిదానమగు నాలోచనమునకును బ్రసిద్ధికెక్కిన తుకాజీవహేలార్కుఁడు గుడారములో బ్రవేశించి యేడ్చుచున్న శివనాగనాథుని గనుంగొని వారించి యామె స్థలమును బరికించి తనగంభీరస్వరముతో నిట్లనెను. ఈయువతి చచ్చిపడియున్నది. ఆమె ప్రక్కను రాజపుత్రుఁడొక్కఁడుకూడ బడిచచ్చినాఁడు. ప్రాయశః వీఁడు భేతాళసింగయియుండు నూరకొండుండి" యని పలుకఁ బ్రజలు నిశ్శబ్దముగనుండిరి. శివనాగనాథ యామాటల నాలకించి యాశ్చర్యముతో నా రెండు శవములను నిదానించి చూచి కలవలపాటుచే లేచి జడిసిన బాల హరిణమువలె నోట మాటలేకయున్న కూఁతుఁనీఁవుపై చేయిడిచికొని

కూరుచున్న యహల్యనుగాంచి, అమ్మా! మీరు బాగున్నారా యని పాదములపైఁబడి రోదనము చేసెను. రాణి వానిపైఁ దయచల్లుచు భయహస్తము వేసి, యీప్రాణదాన మెవఁడు చేసెనోగాని నేనీగడియవఱకు బాగున్నాను తనకుమారుని నీవు చెఱలోఁ బెట్టితివను నొకవంక బెట్టుకొని యీయనుమానమున నారాజ్యమ్మురాలు శత్రువులచే వంచఁబడినది కాఁబోలు. నేనది యెఱుఁగక నావిమాతను నమ్మి లోనఁబొంచినందులకు నాకనిబట్టినది. వీఁడేనా భేతాళసింగు పినితండ్రి కొమారుఁడు విన్నదానను. వాని చావునకే వాఁడిందువచ్చెనని పలికి తానును మంత్రియు నందఱకగుఱకుటకు గుడారము ముందఱకు వచ్చి నిలిచి వెలుతురు వచ్చుటకు నగళ్ళు వేయించిరి. అప్పుడు రాణి ఖజీపురాలయి యున్నదని తెలియుటచే శాయాజీకి నిలువఁబ్రాణములు పోయెను. అప్పుడు తుకాజీహోల్కరు రాణితో, "అమ్మా! యీ మహోపకారము జేసినవాఁడు మన జమానుఖానయి యుండవలయును. వీఁడే యాతనిం గానక యొకానొకవేళ శత్రువులచేఁ జిక్కెనేమోయని భయపడసాగెను. అంతలో వాకిటముందఱ జట్టుజరీకుచ్చులుగల యొత్తగలపాగ జుట్టుకొని పచ్చపట్టుమరాయి పరివట్టు నిలువుటంగీ తొడిగికొని తనయాకారము నగళ్ళవెలుతురులో నొకవింతకాంతి నొంది ముద్దులు మూటగట్టు నొక శ్రీత్రవిగ్రహము నిలిచెను. అందఱాశ్చర్య నిమగ్నమానసులై వానిమొగముఁ జూచి "ఏమిది శ్యామసుందరదత్తు వచ్చినాఁడేమి? నీ వింతకాలము నచట నున్నావోయి" యని యడిగిరి. అహల్య వానిని దప్పకచూచి నీవిక్కడనే యున్నావా యని వానిని బలుకరింప "అమ్మా! నిరపరాధియగు శ్యామసుందరుఁడే జమానుఖాను సుఁడీ" యని యేలికకు నమస్కరించెను. ఆనందబాష్పములతో బొనసత్తి రాణి "నాయనా! నీమూలమున శాయాజీ కాచఁబడినవాఁడు. నీమూలముననే నేనును గూఁతురును భేతాళసిం

గుపాలంబడక బ్రతికితిమి. నిరపరాధివగు నిన్ను నిర్హేతుకముగ నురిదీ యింప యత్నించిన తమరు గాన్వ్రామునుండి తప్పించితిని. నా కపరాధము నీవు సైగఁజేయఁగనుఁజూచితో నాయనా" యని రాధాకాంత మందమంద మృదూక్తులతో లాలించెను. శ్యామసుందరుఁ డాపలుకుల కలరి "అమ్మా! నీ సత్యాంగను రాజభక్తియందుఁ దీసిపోవనివాఁడనే. నేనా దినమున నురిదీయఁబడుటకు సిద్ధముగ నుండఁగ నాకస్మాత్తుగా రాత్రి వసంతగృహమున వారందఱు నీనుచుండఁగ మీకు త్వరను పంపితి. అందు వల్ల నకటా మీరు వారలం బట్టుకొనఁ గలిగినారు" అనెను. ఆమా టలు విని యచ్చట నున్న వారందఱు నాశ్చర్యమునొంది ఠక్కురయొక్క రాజభక్తిని వేనోళ్ళఁ బొగడసాగిరి. ఇంతలో నీకోలాహలము నాల కించి రాధాకాంతరావు వినయసంభ్రమములతో నలికి యెదుటకు నరుగుదెంచి చేతులు జోడించి "అమ్మా! యిదే రాధాకాంతుఁడు. కనువిచ్చి చూచి రక్షింపుమమ్మా" యన దేవి వాని మొగమును జూచి నీ రఘునాథరావును విడచితా వేమని యడిగెను. అతనిపై రాజద్రోహ మును హేయమైన నేరమును స్థాపింపఁబడినందున గోలఁకులనుండి కన్నీరు గారఁ దన వృద్ధశరీరము వడఁక నతఁ డిట్లనియెను. "తల్లీ! గోపాళరావునందు మీకు మిక్కిలి నమ్మకము కలదుగాని యాతఁడు ద్రోహి. అతఁడు తమ ప్రతికక్షులలోఁ జేరి కృతఘ్నుఁడై నగు నన్ను మీసన్ని న్నిధినుండి సాగనంపఁ దలంచి రఘునాథరావు వచ్చుచున్నాఁడని మీ తోఁ జెప్పి నన్ను దూరదేశమునకు పంపెను. నేనంతకాలము కనిపెట్టుకొని యున్నను రగోబా కాని యాతనిబలము కాని నామీఁదికి రాదయ్యెను. తుదకాతఁడు సంపత్తిరా నిశ్చయించుకొనలేదని నాకుఁ దెలిసినది" రాణి చెవుల కీమాటలు వినిపించినతోడనే విశేషాశ్చర్యమొంది రాధా కాంతునితో "సరే, నీవు ఠక్కు నన్యాయముగ వదలిపెట్టుమని గోపాళ రావునకు లేఖ వ్రాసినావు. తరువాత రఘునాథరావునివద్దనుండి నీకు

వచ్చిన జాబుకూడ నాకుదొరకినది. అందుకేమి యుత్తరము చెప్పెదవు" అని ప్రశ్న వేసెను. ఆప్రశ్నవిని యుత్తరమీయ లేక యొకకొంత సేపు తత్తరపడి యెట్టకేలకు వంతయు, "నేను గోమాజీరావునకు జాబులు వ్రాసినానా? రఘునాథరావు వద్దనుండి నాకు గన్నెవచ్చినదా? అమ్మా! మీరెంతవఱకు మోసపోయినారు! నాపై నసూయ గలిగింపవలెనని గోమాజీరావు స్వయముగ వ్రాసెనో మఱియొకరి చేత వ్రాయించెనో యీజాబులు మీకు జూపినాడు. జాబు జూడనిచ్చినచో వ్రాత యెవరిదో చెప్పెదను" అని విన్నవించెను. విన్నవింప రాణి యూరహస్యము వినవలెనను నాతురముతోఁ దనకు మున్ను వచ్చిన గోమాజీరావు సంబంధములగు రెండు లేఖలు రాధాకాంతుని చేతి కిచ్చెను. ఆయుత్తరముల జదువుకొని రాధాకాంతరావు తనమేలికతోఁ దల్లీ యీవ్రాఁత వామనభట్టుది వానిచేత వ్రాయించి గోమాజీ మిమ్ము మోసపుచ్చినాడు వామనభట్టువల్ల గొన్ని రహస్యములు బయటకు వచ్చునని పలికెను. తనచేతఁ జిక్కియున్న వామనభట్టును రప్పించి రాణి వెంటనే యాయుత్తరముల జూపి యది యెవరివ్రాతయని యడుగ నతఁడు గద్గదస్వరుఁడై యీవ్రాత తనదని యొప్పుకొనెను. అంతట శ్యామసుందరదత్తు భట్టు వాడిగొన్న యంగరకా జేబులు వెదకి యందుండి మఱియొక జాబును దీసి రాణికిచ్చెను. వింత తరువాత వింత బయలు డేమటచే రాణి కోపము నాపుకొని నవ్వుచు నాయుత్తరము నీక్రిందివిధముగ జదువసాగెను. "గోమాజీరావు భేతాళసింగునకు వ్రాయునదేమన, మీరునింబపురికోట స్వాధీనమగునట్లు నేను సకలసహాయములను జేసియుండ నాకీయవలసినసొమ్ము నిచ్చుట మీకింత కష్టముగ నున్నది. మీరు వచ్చునప్పటికి మహాధీరుఁడైన రాధాకాంతుని మంచియుపాయముచే దూరదేశమున కంపితిని. అవిశ్వాసమైన మీకు లేదు. ఈయుత్తరమందినతత్క్షణము నాసొమ్ము నాకంపుము" అని రాణి చదివిన యాలేఖనువిని తుకాజీ శివనాథాజీ మొదలగువారు,

నత్తు రాధాకాంతుడు నోరెత్తలేక కొంత్వాలు చేసిన ద్రోహమునకు సిగ్గుపడి యూరకుండిరి. రాణి గారిట్లనెను "నీ వింతకాలమును క్రూర భుజంగముల నడుమ కాపురముగా జేసితివి. ఇంతింత సంసర్గులుండ లేక నాడు కొట్లు సేయుచుం గర్గా. రాజపుత్రులు నిందుపురిపై వారివశా లుగా వచ్చినారు. ఈ భేకాళసింగు ప్రాణములు దీయుదలంచు టాలోచించి గోవిందాక్షియొక్క యాలోచన మెండవచ్చునని" యనెను. మంత్రి మెల్లగా, "అమ్మా! గోవిందరావు గారు సత్యామునకు పేర పెట్టి భేకాళసింగును వెంటబెట్టుకొని గట్టు లన్నియును చెప్పినారు. నేను గడుబీదవాడనై తిండికి కన్నము లేక యాతలేదు చెప్పినటుల చేసి పొట్టబోసికొనుచున్న. అది గాని నే నేలినవారి మీయెడ గత్తుబాముటకు పిరికిలోనై జేయలేదు. తమ పాదరక్షలు మోయుటకైన దగని బీదబ్రాహ్మణుడను. నేను దమరైన గత్తి గట్టుట కంతవాడను. నన్ను క్షమింపుము తల్లీ" యని వేడుకొనెను. ఇట్లనునప్పటికి జాముకోడి కూసెను. రాణి నిద్రాభారముచే నలసి యుండుటచేతను సెలవిచ్చి మంత్రితోగూడ దాను నిద్రింప నరిగెను. చిరకాలమునకైన వసంతసమాగమమునను రాధాకాంతుడును శ్యామసుందరదత్తుడు నానందభరితాంతరంగులై నిద్రపోవక తమ కష్టములు చెప్పుకొని యామినిసగ్రాత్రి కాలమును గడపిరి. ఆ రాత్రి భైరవసింగు తప్పించుకొని పారిపోయి కోటచేరి భేకాళసింగుయొక్క మరణవార్త రాణాగారికి విన్నవించెను. రాణా వా రావార్త విని భేకాళసింగుతో దనయునయుం దాదమట్టినను ఘొల్లుమని ప్రాణము లతో విడిచి యుదయపురమున బ్రవేశించుట యుక్తమని తలంచి మఱునాడు రాత్రి భేరిభాంకారధ్వనులు కట్టిపెట్టించి ఖుక్కరులు చుట్టించి చడిచప్పుడు లేకుండ హతశేషమైన సేనతో గోటవదలి పారిపోయెను. అర్ధరాత్రి శూరశిఖామణులగు రాజపుత్రులు చేసిన ఘోషమను సుదయమున యుద్ధాల్పము విని సంతసించి రణదుందుభినాదములు

తనకు జయవార్తలం జాటు, సమున్నతధ్వజములు దశ దిశాన్తవ్యాప్తముగ చెలువ రత్నాకరము చందమున మహాఘోషము మెసఁగు సేనతో నుభయపార్శ్వముల ముఖ్యసేనాధిపతులు గొల్వరా, నహల్య నింబ పురికోటఁ బ్రవేశించెను. అట మహాపురమున నానందబాయి యొకనాఁడు తనమేడమీఁద నింటఁ బ్రొద్దుపోక సేసికొనుచుండఁగ నుకున పోకసారివలె గుమ్మములో నొకపల్లకి దిగెను. ఆసమయమునఁ బల్లకి నెక్కి వచ్చువా రెవ్వరని సంశయము కలిగి యానంద సనుగత్తుగాని వచ్చి చూచునప్పటికి మెల్లగఁ బల్లకి దిగి యొక విలాసవతి యానంద కెదురుగ వచ్చి యామెను గౌఁగిలించుకొనెను. ఆనంద యామెను రాక కద్భుతమొంది "కమలా! నీవు బాగున్నావా? నిన్నుఁజూచి చాల కాల మయినది. నీవు మృతినొందితివని లోకులు చెప్పుకొనుచున్నారు. మాదత్తుని రాణి గృష్ణబాయినుండి వెళ్ళగొట్టినది. నాఁడు నీ వేమైనావో నే నెఱుఁగనమ్మా" యని కంటఁ దడిపెట్టుకొనెను. శ్యామసుందర దత్తునకు భయము లేదని కమల యామె నూరార్చి మాతమ్ముఁడు మార్గాయాసముచే డస్సినాఁడు. వానికిఁ గొంచెము అన్నమును పెట్టఁ గలవా యనుటయు నటుగ నానంద యానందమున వానికన్నము పెట్టెను. బాజీరావు భోజనము సేయుచుండఁగఁ గమలయు నానందయు నిట్లు మాటాడిరి.

ఆనంద—నీతమ్ముఁడు నిన్నెచటఁ గలిసికొన్నాఁడు? నీ వెం దుండి వచ్చినావు?

కమల—నా నిమిత్తము మాయమ్మ మాతమ్ముని నిటుకుఁ బంప వాఁ డదృష్టహీనుఁడై భిల్లులచేతఁ బడి రెండుసారులు చావు దప్పించు కొని యిట్టులుండఁగ నేను రాణిదగ్గఱ నీతి యను వేషముతో దాసిగ నుండి దైవయోగమున భిల్లులచేతఁ బడితిని.

ఆనంద—అయ్యో! ఆ దురాత్ములచేతినుండి యెట్లు తప్పించు కొన్నావు?

కమల—అక్కడ కాయజీవాలోల్కరను ననామధేయుఁ డొకండు నన్ను పెండ్లియాడవలయునని యత్నింప మేము వానిని మో

వనము చేసి యింటకు వచ్చినాము. శాజీరావు నాతమ్ముఁడు గాఁడనుకొని యీనాఁడు రాత్రులు తలకొట్టుట నన్ను నూర్చి విని ద్వారా ప్రయత్నించి నన్నుఁ దనకు నమస్కారించనట్టుగా నామాటవిన్నాఁడని జెలవిడిపించుచున్నట్లు వాగ్దానము చేసెను. నేను మగవేషము వేసికొని రాత్రి శాయాజీని దర్శించునట్లు నిర్ణయింపఁబడినందున నేను మగవానిలాగు నొడిగికొని యుంటిని. అప్పుడు మరాఠ్యుఁడగు శాహాజీ కుంగనుగ వారిన్నాఁడని జెలవిడిపింపఁబడలేదు పల్లకిఁ దెచ్చెను. నేను పల్లకిం గూరుచుంటిని. మగవేషముతో నుండు నాకు వారిన్నమ్మినను భేద మేర్పడుట కష్టమైనందున మాతమ్ముఁడే పోవుచున్నాఁడనుకొని యామాంత్రుఁడు నన్ను విడిచిపుచ్చెను. తరువాత మాతమ్ముఁడు వానియొద్దకరిగి వాని నొక్క పోటు పొడిచి యాస్థలమునుబాసి గుఱ్ఱము పయనము సేయుచు నన్నుఁ గలిసికొనెను. వింటివా మాయుపాయము? నీ యుపాయమున్ను ప్రకారముగ నేఁటివఱకు నేను వర్తించుటచే నాకు గూనహాని వాటిల్లలేదు.

ఇట్లు వారు పరస్పర ప్రేమచేఁ గష్టసుఖములఁ జెప్పుకొనుచు నా దినమును గడపిరి. కమల యప్పటిఁ గొన్నిదినము లుండెను.

ఇరువదినాల్గవ ప్రకరణము

మానసభట్టు రాణిశిబిరమునఁ జిక్కినాఁడనువార్త వినినతోడనే గోమాజీరావు తనకు ట్ట్రేః దాఁగ నేరదని తెలిసి రాజపుత్రాదుల విడిచి యుద్యోగము మానుకొని నాఁడగ్రాత్రి కుండు ఖండూరు నగరము బాసి పలాయనుఁడయ్యెను. ఎక్కడి కరిగినాఁడో వాని సేవకులుగాని దారాపుత్రాదులుగాని యెఱుఁగరు. గోమాజీ యుఫనముయిన యాకరము స్వల్పమైన ధైర్యము గల పిఱికి మహారాష్ట్రుఁడగుట పరిచు తనచర్యల ఫరింపనేరక దేశములపాలయ్యెను. జన్వంతరావు భిల్లుల సందఱ నాశనముచేసి కృతకృత్యుఁడయ్యె. గండాభిల్లు దానికి నిండారుసంతోష మొందక కొండలు, గుహాలు, నదులు

హాగులు సంచరింపసాగెను. దేశమునందు కొల్లగొట్టు భిల్లుజను శాయాజితోఁ జేరిన భిల్లులును నానావిధ హింసలకులోనై యితర భిల్లులు భయకంపితులై శోధించగ గలుంప్పు విడిచి స్వగ్రామములు చేసికొనుటయు విచ్చుమెత్తుకొనుటయు ప్రారంభించిరి. కొందఱు దొంగ తనములు మొదలగునాటిని మాని మాన్యసేవకులతో జనులవద్ద సేవకులుగాఁ బ్రవేశించి పొట్టపోసికొనసాగిరి. అందుచే గండాభిల్లు ఒక్కట యసాధ్యమని జనర్పంగరావు నిరాశనొంది తుదకిట్లే రాణికి లేఖవ్రాయగ వాని నప్పగించినఁ గాని యహల్యాబాయి విడ్చుటలేదని రాణి వాని కుత్తరమంపెను. అదివఱకు పడినశ్రమ యంతయు వ్యర్థమాయెనని గంగాధరుండు మఱలఁ బ్రయత్నము చేయుచు గోసాయీలను బైరాగులను రప్పించి యుపదేశములయందుఁ దిరుగునప్ప వారికి గండాభిల్లుఁ డుండైనఁ గానంబడు నేమోయని యడుగుచు నానాశ్రమ పొందు చుండెను. అతఁ డొకనాఁడు మాహేశ్వరనగరమున కేగ నచ్చటి జనులెల్ల నొక మహాత్ముఁడు గ్రామమునకు వచ్చినాఁడటంచు నాతఁడు గండాభిల్లుగతి నెఱిఁగింపవచ్చునటంచుఁ దెలిపిరి. "ఇట్టి మహాత్ముఁ నెందఱినో నే నిదివఱకు చూచినాఁడను. ఎవరును నాకు వానిజాడఁ దెల్పరైరి." అని తిరస్కారభావముగఁ బల్కి తన బసకుఁ జనియెను. అయినను మనసు తాళక మధ్యాహ్న మొకసారి యా మహాత్ముఁడను జయదేవునిమఠమున కేగి యాతని దర్శించెను, గాని యాతఁడు మౌన ముద్రాధారణ మొనర్చిన బయిరాగి యగుటచే వారిని నితఁడు పలుక రింపకయే యింటికి వచ్చెను. రాత్రి జపము ముగిసినతరువాత నాబయి రాగి వచ్చియుండి హిందీకీర్తనలు పాడుచు శ్రీకృష్ణుని యమునా విహారములు రాధాసరసమును స్తవమొనర్చి యానందించుచుండ నచ్చటికి మఱియొక బయిరాగివచ్చి తనకుండి నందు దింపుకొని యొకటి వాని నడిగి గంజాయి కొంచెము గ్రహించి పీల్చి మహారాష్ట్రభాషలో వల్లభాచార్య స్తవాదు లగు పాటలు పాడసాగెను. ఇట్లిరువురు వినుగు వచ్చువఱకు భగవద్ధ్యానము చేసి తమతమ కంబళములపైఁ

దారిని ప్రవేశించినగతి రెండవ బయిరాగి మొదటివానిని బలుకరింప మొదలుపెట్టె నాతఁడు మౌనభంగ మగునని కొంచెము పలుక నిష్టపడక పదిప్రశ్నల కొకటిగా నుత్తరము చెప్పుచు నిద్రింపఁజొచ్చెను. రెండవ వాఁడు విధివిరామము లేక ప్రశ్నలడుగఁజొచ్చుటచే నాతఁడు విసిగి లేచి కూర్చుండి నీ విన్ని ప్రశ్నలడుగఁదలఁచితివేని యన్ని యడుగు మని కోపముతోఁ బలికెను. అప్పుడు వారి కిట్లు సంభాషణ జరిగెను.

రెండ—మీరు నామీఁద కోపపడవద్దు. గోసాయీలము. మనలో మనము చేదోడు వాదోడుగ నుండకుండిన నన్ను నెవ్వ రరుగుదురు. నేను క్రొత్తగ నీయాశ్రమమును స్వీకరించితిని. మీరు మహాత్ములు. నా కుపదేశ మొకటి చేయుఁడు.

మొద—నాకు మంత్రములు రావు. రామా రామా యను మాట తప్ప నా కేమియు రాదు.

రెండ—మీ రేయే తీర్థములు తిరిగినారు. మి మ్మెక్కడనో చూచినట్లున్నది.

మొద—నేను ప్రయాగ, కాశి, గయ వెళ్ళినాను. నన్ను నీ వందుఁ జూచితివా?

రెండ—అయ్యా! యీదినములలో బైరాగులకు సన్యాసులకు దేశసంచారము కష్టముగ నున్నది.

మొద—అవును. ఈదేశమున మిక్కిలి కష్టము. జనులెంత రావు బ మయులు జేసి ప్రతిసన్యాసిని బిగిసి గండాభిల్లును నీ వెఱుఁగుదువా యని యడుగుచున్నారు. అందుచే ననేకులు తమకుఁ దెలియకపోయినను వానిబారినుండి తప్పించుకొనుటకు నేదియో యబద్ధము చెప్పుచుందురు.

రెండ—సన్న్యాసిమమువైన యొకఁ డడిగినాఁడు. నే నేమియుఁ జెప్పలేదు. కాని మీరు చాలా దేశములు తిరిగినారు. మీ రెక్కడనైన గండాభిల్లును జూచియుంటిరా? పాపము వానిజాడ కొంచెము నాకుఁ దెలుపఁగలరా?

మొదట—వాఁడు గండాభిల్లు కనఁబడలేదు. అతనివిషయమై నేను ప్రయత్నించుటకంటె మహారాజునకు రక్షకుఁడైన యీ ఋషిని బట్టు కొన్న నన్నిధానం తెలియును. ఆఋషియు గండాభిల్లుఁడును నొకటి. భిల్లుల కాళీచరణ మితఁడే చెప్పి వాని నింతదూరము తెచ్చినాఁడట

రెండ—అవును. ఆఋషియే వానిపక్షమును గొనుచున్న పక్షమున విహారకరముగ మొదట పట్టుబడినగండాభిల్లు వాని కుటీరమునుండి యెట్లు పారిపోవును? ఆఋషిని బట్టుకొని యురిదీయుటకుఁ బ్రయత్నింతము. కాని గండా యెట్లుపారిపోయెనో చెప్పఁగలరా?

మొద—అయ్యా! నా కెందుకు. గోడలకుఁ జెవు లుండును. ఈసంగతులు పైకిఁ బొక్కిన నేడియు నెఱుఁగని మనలఁబట్టి యహల్యాబాయియు జస్వంతరావుగారును బాధపెట్టుదురు. మన మాసంగతులు చెప్పుకొనవద్దు. రాజుతో నగ్ని పాముతో చెలగాటము.

రెండ—ఆమాట నిజమే కాని యీసంగతులు నే నెవరికిఁ జెప్పను. ఊరూరఁ దిరుగు సన్యాసులము. మాకు కీర్తియెందుకు? మనవారిచేత కొరకే నడిగితిని. మీకిష్టమైనచో జస్వంతరావుకు నే నెఱుఁగుదును గనుక వానితోఁ జెప్పి ఋషిని శిక్షించునట్లు చేసెదను. ఇష్టములేనిచో నదియు మానెదను.

మొద—దుర్మార్గుఁడైన యీఋషిని శిక్షించుట నాకిష్టమే. మన రాణివిషయమై మనకు పనిచేసి దొంగల నప్పగింపకపోయిన యెడల మన్నించుకొందురు. ఆమె సహాయ్యముచ్చి మనలను రక్షించుట యెందుకు? ఆఋషిసంగతి ప్రయాగలో నొకవాఁడు తులసీదాసు మఠములో నొకగోసాయి చెప్పఁగా విన్నాను. అది చెప్పెదను వినుఁడు. వాఁడు ఋషి కాఁడు. మహాదేవజానిపట్టు యుద్ధమున వీఁడు మహారాష్ట్రులలో నుండి సగము యుద్ధ మైనతరువాత తురకలపక్షమునకుఁ దిరిగిపోయి నాఁడు. తరువాత తురకలు గెల్చియు వీని నిరాకరించుటను మరాఠల పీష్వారాజ్యమునకు నరిగినచోఁ దనను చంపుదురని యీ హోల్కా-

రు రాజ్యమునందున్నాడు. వీనిపేరు మూలారిసింగు. మిక్కిలి వృద్ధుడవని చెప్పుకొనుట గాని యింతవయస్సున్నదనుట లేదు. తానెఱుంగని విద్య విషయము లనెఱుంగడు. వయస్సునుబట్టి వీనియందు గౌరవముగల్గి యేమాట లనుబట్టి భక్తిగలిగి ప్రజలీతనియెడ గాంభీర్యముగ వర్తమానవేదియని యనుకొని వానితో సర్వకార్యములలో నాలోచనలు సల్పుచు మోస పోవుచు వచ్చిరి. గాంధారాంతరావు కొందలగు బుద్ధిమంతులుగూడ వీనిచే మోసపోయిరి. వాడు భిల్లులకు నాయకుడై, దేశములు దోచించి వాడు కొడుకులు లేరని బిడ్డలు లేని వాడనని వాడు చెప్పుకొనునే కాని కొండదేశములలో వీని కండలు నున్నారు. భిల్లులతో స్నేహము జేసి వారిచే నూళ్ళు దోచించి యానాల్గు బిడ్డల కంపును.

కొండ—ఆహాహా! ఎట్టిచిత్రము నేడు వినుచుంటిమి. మీరు రాణికి నాప్తులుగదా కాని గండాభిల్లెటుపారిపోయినాడో తెలియఁ జెప్పినారు కారు.

మంద—ఆహా! అదే మఱచిపోయినాను. వాడు ఋషికుటీరము జేరి దత్తు దొంగ పక్కెడ విడిచి యొక్కడికో యరుగ ఋషియొక గొల్లనిచే దాపునకున్న భిల్లునకు వర్తమానమంపి ముప్పురను రప్పించి గండాభిల్లుని దోచుకొని పోవ్వాననెను. వారు కావలిగాను బంట్రౌతును బంపి గండాను వదలించుకొని పోవుచుండ ఋషి తనమీఁద దత్తున కనుమానము లేకుండఁ దన్నుగూడ కాలుసేతులు కట్టుమని కోరి తన యిష్టప్రకారమే బంధింపఁబడెను. అంతటి యుక్తి చేయుటబట్టి వాని దొంగతనము రాణియు దత్తును బట్టుకొనలేరైరి.

ఈపలుకులు విని కేశవయోగి యొందు చేతనో మితిములేని యానంద మొందుచు "మీరు సాక్షాత్తు విశ్వేశ్వరులు, రాణి మీయెడల మిగులఁ గృతజ్ఞతగ నుండును సూడీ" యని పలుక నాతఁడు "మీకు ఋషిని బట్టుకొనవచ్చును కాని యీసంబంధమున నాపేరు చెప్పఁబోకుఁడీ. నానిష్టలు తపములు చెఱుపుకొని నేను సాక్ష్యము

లకుఁ దిగఁగనేర" నని పలికి యప్పటికి రాత్రి యతిక్రమించుచుండుటచే గుఱ్ఱు పెట్టి గాఢముగా నిద్రపోయెను. రెండవయామమగు నప్పుడు రాణి రామ స్మరణ జేసికొనుచు మేలుకొనియుండి మొదటివాఁడు నిద్రించినదానిక వానిదగ్గఱ జేరి మొగముపై ముసుఁగు నెత్తి చక్కఁగ వానిని పరీక్షించి తలయూఁచి యనంతరము దూరముగ నున్న వానినుంచి గద్దఱుగఁ దీసి యది తనచంక నగిలించుకొని చప్పుడుగాకుండ మెల్లమెల్లగఁ దాని ముడులుఁ దీసికొని పరమ జాటి చనెను. తను వాని నాతఁ డాసంచిలో నున్న వస్తువుల నెల్ల వెలికిఁదీసి యందులో ముద్రటుంగరములు మిగుల విలువగల రత్నములు పొదగఁబడిన దానిని గని సంతసించి "యుంగరమా! నీవు ఏడిగానుండి నాహృదయమును దహించుచున్నావా? ఆమె దొం గరిగినది" యని కన్నుల నద్దుకొని ముద్దుపెట్టుకొని దానిని మూటగట్టు కొని తన యిచ్చవచ్చినట్లోవ నరిగెను. ఇంతలో మొదటి బైరాగి మఱికొంత గాఢముగ నిద్రించి "ఓ జసవ్వంతరావు రాకు రాకు" యని పలువరించి మరల నిద్రించెను. అనంతరము సరిగ నొక జాముగడచుటకు నిరువదుగురు దృఢదేహులగు భటులతో జసవ్వంతరావు జయదేవపుర ముదగ్గఱకు వచ్చి నిద్రించుచున్న యాబైరాగిని లేపి "స్వామీ! మిమ్ములఁ దోడుకొని రమ్మని రాణి సెలవయినది. భిల్లులసంగతియు ముఖ్యముగ గండాభిల్లుసంగతియు నెఱుఁగుదురని వారికిఁ దెలిసినది. అందుచే నీపాలకిలో నెక్కి మీరు రాణిగారియొద్దకు దయచేసి యుద్ధ విషయమై భిల్లులవిషయమై సాక్ష్య మీయవలయును. రండి" యని పలికెను. బైరాగి యామాటల నాశ్చర్యమునొంది యాశ్చర్యమువదలి తన్ను భయము దృఢముగా నావేశించుటచే నివ్వెరపడి తడబాటుతో "నే నెఱుఁగను. నేను సాక్ష్యము నీయఁజాల. నాజపము భగ్నమొం దును. నన్ను విడువు"మని వేఁడుకొనెను. కాని జసవ్వంతరావు తాను పట్టినపట్టు వదలక "మీ మూలమున రాజ్యమునకు మహోపకారము జరుగును. దయచేయుఁడు" యని వానిని పాలకిలో నెక్కించి తిన్నగా బిందూరునగరమునకుఁ గొనిపోయెను.

ఇరువదియైదవ ప్రకరణము

అట్లు నింబపురప్రుకోట నాక్రమించుకొని రాణి గంగాభిల్లు దొరక లేదను చింతదక్క తక్కిన సమస్తశత్రుసంహారమును దనచేసిన దని శ్రీకాళికా కాశీవిశ్వేశ్వరులకు నమస్కరించి పూర్వమాగంగ జేబుచే నాశనముచేయఁబడిన దేవునియాలయమును బాగుగట్టింతునని మ్రొక్కుకొని శాయాజీతోడను వామనభట్టుతోడను ముక్తతోడను బయలుదేఱి మహాసంతోషముతో నింబపురమును బాసి తుకాజీ,శివనానా, రాఘోకాంతరావు, శ్యామసుందరదత్తు మొదలగు సేనానాయకులు పరివేష్టింప నుభయపార్శ్వములఁ గొలువ [illegible]దూరుపురికి వచ్చెను. రాణిచేసిన యోధధర్మముచే శాయాజీ ధైర్యముఁబూని తనకాము కొన్ని జాగీరులున్నను సిచ్చెనను పేరాసగల్గి సముమునకు నేమిచేయునో యని సందేహముతోఁ దాను చేసిన పాపకార్యమునకు వగచుచు రాణితో నను డెండెను. రాణి వచ్చునప్పటికి జస్వంతరావు యోగినీకమందిరమున నుంచి తా నెప్పుడును పనిలేకున్న ప్రకలోపచారములు స్వయముగఁ జేయుచు నతిగౌరవముగ నాదరించి నగరమందంతట బచ్చుపందిళ్లు వేయించి తోరణములు గట్టించి యనంటికోడెలు నాటించి కలయం పులు జల్లించి ముగ్గులుపెట్టించి శృంగారించి తనసేనతో నామె నదు రొక్కని యామెచే గౌరవింపఁబడి యామెను నగరప్రవేశము చేయించి యామె సెలవుప్రకారముగ వామనభట్టును శాయాజీమహారాజును గారాగృహప్రవేశము చేయించెను. అప్పటికి తనకాలు దచ్చివవకు కొని శాయాజీ తాగుచు జిహ్వసక్తి యొంచుకొని చెఱసాలలోఁ గంటికి నేలకు నేకధారగా నాఁడుదానికంటె బసివానికంటె నన్యాయముగ రోదనము సేయఁ దొడఁగెను. సీత యొండును దన కగపడదయ్యెనని ముక్త వెంగఁగొని నింబపురి కరిగినదాది చిక్కి మతిల పలవగ చున్నం దున రాణి సీతవిషయమై మరలఁ బ్రయత్నము సేయ నిశ్చయించి తన పరివారములతో నామెను వెదకుమనెను. ఆరాత్రికి మురళీధరదాసును

నానందబాయియుఁ దనవెంట రా సోదరసమేతయయి సీత రాధా కాంతుని యింటికి వచ్చి చేరెను. రాధాకాంతరా వామె నాదరించి రోహిణీబాయికిం జూపె నామెయు సగౌరవముగ లోనికిఁ దోడ్కొని పోయి యామెకు నానందకు భోజనము పెట్టెను. మధ్యాహ్న మామెయు రోహిణియు నానందయు రాణి దర్శనమునకరుగ రాణియు ముక్తయు సీతరాక విని దిగ్గున లేచి యెదురుగ వచ్చిరి. అందు ముక్త పిచ్చిదానివలె పరుగువచ్చి సీతంగని కౌఁగిలించుకొని "యేమే నీవింతకాలము నన్ను వదలి యెట్లుంటివే? అయ్యో! నాకు నిజముగ నోటికన్నము పోలేదే సీతా. ఈవేళ నేనెంతయదృష్టవంతురాలనో సుమీ. నావే మాయున్నస్థితి తేలికపడుచున్నది" యని వారలనందఱ నంతిపురికిఁ దోడ్కొనిపోవ రాణి వారిని మిక్కిలి సగౌరవముగఁ గూర్చుండఁబెట్టి సీతంగని "యింతకాలము నీవెట్లుంటివి. భిల్లులు పాడువారు నిన్ను బ్రతుక నిచ్చిరా" యని యడిగి యామె భిల్లులవలన జరిగిన బాధనెల్లఁ గడు చమత్కారముగఁ దెలుప వినియెను. తరువాత నా స్త్రీమండలమునకు నిట్టి సంభాషణ జరిగెను.

అహల్య—చేయఁదలంచిన కార్యములన్నియు నైనవి. జస్వంతరావు లోఁబడినాఁడు. రాజపుత్రులు పరాజితులైరి. దౌలతరావు వారిచే నిహతుఁడయ్యెను. దుర్మార్గుఁడగు గోమాజి పలాయితుఁడయ్యెను. భిల్లులు నిర్మూలింపఁబడిరి. సీత దొరికినది. శాయాజీకూడఁ జేఁజిక్కెను.

ముక్త—ఇన్నిటిలో సీత దొరకుట ముఖ్యముగాదా అమ్మా!

అహ—కాని గంగాభిల్లు చిక్కలేదు. ఎప్పటికైన దొరకక పోఁడు. అన్నిటికంటె నాకొక్క పెద్దబాధ యొకటియున్నది. నేను కమలను రక్షింపలేనైతి ననువిచారము హృదయశల్యమై యున్నది.

రోహి—అమ్మా! ఆవిచారము నీకెందుకు? ఈసీతయే కమల. దౌలతరావుచే నీమె బాధింపఁబడునని మావారు సీత యను పేరుపెట్టి దాసిగ నిట కప్పగించిరి.

అహ—ఆమె చావలేదా? ఈమెయే యామెయా? ఇది నూతనముగా నున్నదే. కమలను గూడ దహనము చేసినారని చెప్పినారే!

రోహిణి—అమ్మా! ఆడినవచనమే మఱియొకస్త్రీ మాఱుదలి తో వివాదమాడి నల్లమందు మెట్టలోనికి నూతిలోబడి మృతినొం దినదట. ఆమెతండ్రి మొదలగువారు రాణి బలవన్మరణముచే దనకును మాట వచ్చునని యుండ దన యిల్లునకు మాట వచ్చునదియు నోరెత్తక యూరకుండుటచే వారేవరు కమలేశవమే యని పౌరులు భావించి నారు. ఇట్లు నావారు చెప్పినారు.

అహా—అలాగునా? ఇది మఱియు వింతగ నున్నది. పాపము విధవైన నీ మొగము నాడు చూచుటకు బదులు నేడు చూచి పరామర్శ చేయవలసివచ్చినది కదా! కమలా! నీ వింతకాలము నా యొద్దనున్నను నే నెఱుగనైతిని.

ఆనంద—అమ్మా! నాకును జ్ఞాపకమె లేదు. ఈమె విధవ కాదు. అవివాహిత యగు కన్యక.

అహా—(కోపముతో) ఈ యబద్ధములను గట్టిపెట్టి నిజము బలుకుడు.

రోహి—అమ్మా! అనుగ్రహించక యానిమయున్నది. యామె నడుగుట మంచిది.

ముక్త—కమలా! సత్వరముగ నీ చమత్కారవచనములతో నద్భుతమగు నీచరిత్రమును జెప్పి చాలకాలమునుండి త్రుప్పుపట్టిన మా చెవులను విందు చేయుము.

అహా—కమలా! నీచరిత్ర మామూలాగ్రముగ నెఱింగింపు.

కమల—తల్లీ! నాచరిత్రము నాలకించి న్యాయమైనరీతి నన్నా దరింపఁగోరెదను. శ్రీ మాధవరావుగారి పాలనమునందున్న పూనా నగరము నాజన్మపురము. కులమున గూర్జరస్త్రీ సంపదలతో విరు పొందయగు నీశ్వరచంద్రుని కొమార్తెను. మాతండ్రిగారి మరణానంత రమున మాతల్లి ధనాశకు లొంగి నారివాడపాండ్యాజీ యను బ్రాహ్మ ణయువని ప్రేరణచే నన్ను వృద్ధుఁడగు రాణోజీపల్యాడన కిచ్చెఁ

దలంచిన నేనెన్నిసారులు వివాహమునకు నిష్టత సూచించినను మా వారు నామాటలు సరకుగొనకపోవుటచే రెండు మూడుసారులు రాత్రివేళ నేనొంటరిగ భవానీమాత యాలయమున కరిగి నాకావివాహము దప్పింపుమని యామెను వేఁడుకొంటి. దేవి యప్పటికేమియుం బ్రత్యక్షత్వోపకారము నాకుఁజేయనందున నాతల్లి యొగాగ్నిధూమం జూచుకొని కొంతద్రవ్యము పల్లకిగుఱ్ఱమునుండి గ్రహించి పెండ్లినిశ్చయించి తాను బసవాలో వివాహమాడుటకు శక్తిగలది కానందున నిందూరునగరమునకు నన్నుదీసికొనిపోయి పెండ్లియాడుమని నన్ను వానికప్పగించెను. అతఁడు నన్ను బెండ్లియాడవలెనని బయలుదేరుటయు మార్గమధ్యమున వృషభముచే పడిఁబడుటయు మారెటుఁగుదును. తల్లిమాట తిమురుచెప్పఁదలఁచుకొనక యామెయాజ్ఞ నెఱవేర్చ నాసౌఖ్యమునకైన మానఁదలఁచుకొంటిని. కనుక నామెయిష్టప్రకారము నేను పల్లకిరును బెండ్లియాడుటకు నిష్టములేక యున్నను వాని వెంటవచ్చితిఁగాని వివాహమాడకముందే యాతఁడు మృతినొందెనాఁడు గాన నేను కన్యను.

అహ—ఏమీ! దైవయోగము నీమాటలయందు నాకత్య నమ్మకము గల్గుచున్నది. నిన్నాతఁడు పెండ్లియాడకపోయిన యెడమున నీవాల్యవ్వరితోడను నేలచెప్పవైతివి? పోనీ వైధవ్యమేల యనుభవించితివి?

కమల—ఆమాట కుత్తర మానందబాయి చెప్పవలయును.

ఆనంద—అమ్మా! అందు కుత్తరము నేను జెప్పెదను. ఈమెయు గాయమునుతగిలిన రాణోజీయు మాయింటికి వచ్చిననాఁటి రాత్రియన యవస్థనంతయు నాకుఁజెప్పి యామె తన బ్రతుకు తెరువునుగూర్చి నన్నడుగ నే నిట్లు చెప్పితిని. "రాణోజీ బ్రతికినచో నీవాతనిం బెండ్లియాడుట కర్తవ్యమే. అతఁడు పోయినచో నీవు దురాత్ముఁడైన దాలతరావునింట నుండువుగనుక వివాహమునకనికత్యకవని చెప్పవద్దు. కన్యవన్నచో నీవంటిదాని నతఁడు పెండ్లియాడక విడువఁడు. ఇదివఱకు రాణోజీ

యుండజాలోదను నన భార్యవని చెప్పుచున్నాఁడు గనుక జనుల నా యభిప్రాయములోనే యుంచుట మంచిది. లోకులు నిన్ను విధవ యను కొందురు కాఁబట్టి గాలితరాయని సార్జన్టును వారు వారించి నీసత్తువున నుంచుకొ. కన్నవని చెప్పినచో నిన్నతనికిఁ గట్టిపెట్టక మానరు. అందుచేతఁ గొంతకాలము గాలితరాయునియిల్లు విడుచు వఱకు భర్తృహీనవలె యుండు"మని యామాయురాఁ జెప్పితిని. దానిం బట్టి యీయమె వర్తించియున్నను

ఆమాటలువిని యమాల్యయు మున్నయుఁ బొందిన యాశ్చర్యము వారిమనస్సు తెలుఁగవలయు, తత్కథాశ్రవణము చేసినవారెఱుఁగ వలయు. ఎట్టిసారము లేని పోడిమాటలనైన గనవంతముగఁ జెప్ప నేర్చుగల కమలాబాయి సారస్యములతోఁ గూడిన స్వచరిత్రము నద్భుతముగ విన్నవింపఁదగిన సామర్థ్యముండుటచే నమాల్య నమ్రయా నిరుపమానలావణ్యరాశి మాధవకానందుల కమితానందమొంది "నీకు మామ్రకు నింక వివాహములు చేయుట యావశ్యకమే. నీ మనో హారుని నెఱుంగుదును. మిగుల శ్రమఁజెంది యేసుందరాకారుని ప్రాణములు నీవు నాతోఁజెప్పి రక్షించితివో యా శ్యామసుందరుఁ డని నేఁ దలంచెద"నని యానందమునఁ జూచి "నీతమ్మునకీమెనిచ్చి వివాహము సేయుట నీకిష్టమేనా? రోహిణీబాయీ! నీవు కుమారుని వలెఁ బెంచుకొనుచున్న మీఁదత్తున కీమెయును రూపవయగు నిల్లాలుకదా" యని యడుగ వారిరువురు నమకు సమ్మతమని నొక్కి చెప్పినది. అంతట నప్పటికులకు ముసిముసినగవులు నగి కమల ముఖకమలము వికసింపఁ జంగున నొక తెరచాటున కరిగి సిగ్గునఁ దలవంచుకొని చిరకాలము క్రింద నాటఁబడిన మనోరథబీజము లంకురించి శరీర మంతటను పులకాంకితనయన పులకలం పోడసూపు మనోనేత్రము దెఱచి భువనసుందరుఁడగు శ్రీ శ్యామసుందర సుందరముఖారవిందము నానం దమున ధ్యానించి చూచుచు నానందమహాంబుధి నోలలాడఁ దొడఁ

గెను. అంతట వారికిం దఱకు సెలవిచ్చి యహల్యాబాయి కోరిక ప్రకారము కనులను మందిరమునందే యుంచి రాణి జస్వంతరావును బిలువనంప నతఁ డూర లేఁడని చెప్పిరి. మధ్యాహ్నము బైరాగిదగ్గఱ న్యాయమును జరుపఁ గాఁపుంచి జస్వంతరావు తురంగమునెక్కి తన పరివారముతో ఋషికుటీరము బ్రవేశించెను. రాత్రి జాముగడచుటకు ఋషియు వెంటఁ బెట్టుకొని గూఢముగ తానొకఁడె వచ్చి రాణిదర్శనముచేసి భిల్లుల విషయమై యొంటిగనే బైరాగి వచ్చియున్నాఁడుటఁ దెలిపి విచారణసేయు మని యడుగ నగువాఁడు దయతోనుండఁ జేరుమన్నను వారించి రాణి నిద్రించెను. భిల్లుల బాధ యడఁగి రాజ్యము సౌఖ్యోదయమైన యట్లు చీఁకటిబాధ యడఁగి సూర్యోదయము గాఁగానే రాణి కార్యములం దీర్చి బైరాగిని వెంటఁబెట్టుకొని రమ్మని జస్వంతరావునకు వర్తమాన మంపెను. బైరాగిని సగౌరవముగఁ దీసికొనివచ్చి రాణియెదుట నొక పీఠముపైఁ గూరుచుండఁబెట్టి జస్వంతరా విట్లనెను. ఓయీ! పిరికి రితనపు ముద్దుటుంగర మెక్కడిది స్వామీ! అనఁ దెల్లఁబోయి బైరాగి ప్రత్యుత్తర మేమి యీయవలయునని యోచించుకొనుచు దిక్కులు చూచుచుండ రాణి యా యుంగరమును గొని చూచి "యిది మా మహల్యాబాయిది కాదు భిల్లులు దోఁచుకొన్నప్పుడు పోయినది ఈబైరాగియు భిల్లులలోనివాఁడా యేమి?"అని యడిగెను. ఆపలుకులు విని జస్వంతరావు "కాయాజీని రప్పించినచో దీనివిషయమై తెలియును. అట్లు చేయుఁడి!" యను శ్రీకుమార మహారాజాగారిని రాణి [illegible] రావించెను. రాజభటులు కాయాజీని పిలువఁబెట్టిన తరువాత జస్వంత రావు వానిఁజూచి బైరాగినిజూపి "ఇతఁ డెవ"రని యడిగెను. కాయాజీ రోదనధ్వనితో "నీతఁడు గండాభిల్లుగాఁడా"యని పలికెను. అంతనే రాణి యాశ్చర్యమొంది యిట్లనెను "అహల్యాబాయి హృదయశల్యమును జస్వంతరావునకుఁ జిరకాలప్రయత్నఫలమును దేశ సౌఖ్యమునకుఁ గారణభూతుఁడగు దురాత్ముఁడా యీ బైరాగివేషము

ధరించినవాఁడు. గండాభిల్లుపేరు విన్నచో నందూరు రాజ్యమున నున్న సుందరులకు గుండియలు అవిసెడుగదా! ఈసమయమునను నేను నాత్ర జలును నొక్కనాఁడైనఁ గడువారి బట్టుకొన్నను విడిపోవుఁగదా. కన్నార నిద్ర వోవుగదా. ఈతఁడు నా భాగ్యవశమునఁ జిక్కినాఁడు. భిల్లులందఱుఁ గూడ్చుట యొకవొత్తు, వీనిఁగూడ్చుట యొకవొత్తు సుమీ! నీబుద్ధికొలఁది నేను దీర్పించెదఁ గండా!" అని పలుకుచుండ భటులు గండాభిల్లునకు నమస్కారము చేసిరి. అంతట జస్వంతరావిట్లనియెను. "అమ్మా! నేనే స్వయముగ బైరాగివేషము దాల్చి జయదేవరమత మున వీనిం గలిసికొని యనుమానపడి ముక్తాబాయియొక్క యుంగరము వీని నంచిలోఁ జూచి వీఁడే గండాయని పట్టుకొంటిని. ఋషిని గూడ బట్టుకొనవలెనని నేనాకుటీరముఁజేరి వానిని బట్టుకొంటిని కాని వెంటనే వాఁడు మనసమ్మదిని యక్కడనే మృతినొందినాఁడు. గండాభిల్లు ఋషికుటీరములో నుండి తలదాఁచుకొనఁ బ్రయత్నింప నాఋషి తనకు నాటువచ్చునని యందులకు సమ్మతింపఁడయ్యెనఁట. అందుచే గండాభిల్లు కోపించి బైరాగివేషము దాల్చిననాతో ఋషిపై నేరములు చెప్పినాఁడు. అందుచే నీతఁడు చిక్కినాఁడు చచ్చె. ఇక్కడికి శత్రుశేషముగూడ నిర్మూలమైనదిగదా" ఆపలుకులు విని రాణి భిల్లునకు మరణదండన విధించెను తరువాత శాయాజీనిగని "నీవు మొదట నూర్ఖాతియగు శాయాజీ నేనని యనుకొంటిని అతఁడు మృతినొందినాఁడఁట. నీ నిజనామము నీయునికి నీ నీచజన్మము నాకుఁ దెలిసినవి. నీకును మరణదండన విధించినాను గా" అని మహారాణి యనఁ దనసుందరకాయము నేలగూల వాఁడు మూర్ఛిల్లి "అమ్మా! బిచ్చమెత్తుకొని బ్రతుకకుండ దౌలతరావు నాకొంపఁ దీసినాఁడు. ఎముకలు మిగిలినవి మాయమ్మ జీవించి యున్నది. చచ్చిచచ్చి నేనొక్కఁడను బ్రతిక క్షమింపుతల్లీ" అని ప్రార్థించి యాతఁ డేడ్చెను. కాని యామె వానిని క్షమింపదయ్యె. వెనుకటి యాఁకల దగుల్చుకొని నవలినవి చెప్పుకొను

మాలకాకినలె శాయాజీ యను పేరు బెట్టుకొని రాణికి సన్నిహితజ్ఞాతి యని స్వల్పకాలము మహారాజభోగ మనుభవించి దౌలతరావు చేతి లోని కీలుబొమ్మయై దేశద్రోహకుఁ గాగణుఁడైన మహారాజాగారును మన్సుల్లాసాహేబగు గండాభిల్లునా నేకకాలముననే యురిదీయుటకు జెట్లకుఁ గట్టబడిరి. పాపము దుండిరావున కెంతకష్టము వచ్చినది? దుండిరావును గండాభిల్లును నేకకాలముననే యురిదీయఁబడిరి. పాపమున ఫలమును తమియుంచి రాణి వానిని రెండు సంవత్సరములు చెఱసాల నుంచెను. వికలాంగుడైన కృష్ణరావునకుఁ బనిసేయుటకు శక్తిలేకయే నెలకు నేఁబదిరూకలు జీవితమిర్పఁబడెను. కమల తమ్ముఁడగు బాజీ రావునకు నెలకు ముప్పదిరూకలు జీవితమేర్పరచి యుద్యోగ మొసఁగెను. తరువాత పెక్కటి యుద్ధములలో విశ్వాసపాత్రులగు వారికి బహుమానముగా బిరుదాలు నొసంగుచు శ్యామసుందరునకుఁ గొత్వాలుపని నొసంగెను. తరువాత వివాహములు సేయ నిశ్చయించి దత్తయు గమలయు సమానశాఖలోఁ జేరిన శూద్రుతేయని తెలిసి శుభముహూర్తమున వారిరువురకును మున్ను ప్రతిజ్ఞాసముద్రమున ధైర్యమును తెప్పచే నీదిన జస్వంతరావునకు వివాహములు చేసెను. శ్యామసుందర దత్తామన్మథసామ్రాజ్యలక్ష్ముని వారికి నేఁడు కన్నులు కలవుడీలా వీక్షించునప్పుడును శరీరమునోఁ దాఁకి నిలుచునప్పుడును వానికంటె వామొకటి నామొకంకు నలిఁచును ననుభవించిన యానంద మును మన్మథవాక్త్రాపార వారీణులును నిండుజవ్వనయునైనట్టి ద్రవమ సంయోగము గలవారును నూహించు కొందురుగాక! అట్లు వివాహితులై కమలాశ్యామసుందరులు మహానందములోఁ జిరకాలము సకల సౌఖ్యములు ననుభవించిరి.

సమాప్తము.

న వ ల లు

	రు	అ
అవినీతి	0	6
త్రాచుపగ	0	8
కోమ్మనాపరి	0	6
మార్గ్యురెట్ క్వీన్	0	6
చిన్నత్త	0	6
దిల్ కుష్	0	6
కులతిప్పు	0	6
[illegible]	0	6
మిడ్ వైఫ్	0	6
మొదట్లేసు	0	6
ఆటబొమ్మ	0	6
లేడీస్ క్లబ్	0	6
మొగమాటానికి కడితే...?	0	6
మనసులేని కాపురము	0	6
...పెళ్ళెందుకు?	0	6
ఇల్లాలు	0	6
పుకార్	0	6
వేగబాండ్ (త్రిప్స్)	0	6
ఫిలిసాఫ్	0	6
విరహతాపము	0	6
పిత్రుకండము	0	6
నగ్నపతి	0	6
పోయి_పోయి	0	6
కులట	0	6
భ్రాతృసంగమము	0	6
పిచ్చిపుల్లయ్య	0	6
వ్యభిచారిణి	0	6
మరదలుపిల్ల	0	6
సినిమాపిచ్చి	0	6
మళ్ళీపెళ్ళి	0	6
డి. జి. రాంపాళ్యరి	0	6
తోటికోడలు	0	6

	రు	అ
తప్పనిసరి	0	6
గుడ్ బై	0	6
ఈర్ష్యసంభవము	0	6
డబ్బుల్ జీరో	0	6
జంపన చంద్రశేఖరరావు బి.ఏ. హానర్స్ లిట్ గారి నవలలు.		
బావమరదళ్ళు	0	6
సిలిండరకర్తు	0	6
శవజీవి	0	6
ప్రేమపూజ	0	6
ధర్మపత్ని	0	6
కర్మ	0	6
కాలమహిమ	0	6
షేక్స్పియర్	0	6
యాక్సిడెంట్	0	6
కొల్లేపర వెంకటేశ్వరరావు బి.ఏ. గారి		
అక్కాంబి మెంబరు	0	6
రాజేశ్వరి బి. ఏ. 1 భా	0	8
ప్రేమోపాసి 2 భా	0	6
టు డే లవర్స్	0	6
వెయిటింగ్ రూమ్	0	6
ఆడబ్రతుకు	0	6
కొత్తల్లుడు	0.	6
ప్రయివేట్ గర్ల్	0	6
కొ త్త న వ ల లు		
అవధూతం	0	6
మానభంగం	0	6
యంగ్ విడో	0	6
క్రిస్టియన్ డాక్టర్స్	0	6
నంటుబర్	0	6
సీక్రెట్ లవర్	0	6
దొంగపెళ్ళి	0	6

శ్రీ సత్యనారాయణ బుక్ డిపో, రాజమండ్రి.

న వ ల లు

కళాప్రపూర్ణ బ్రహ్మశ్రీ చిలకమర్తి లక్ష్మీనరసింహం పంతులుగారి

		రు	అ
కర్పూరమంజరి	1 భా	1	4
డిటో	2 భా	1	4
నవ్వులగని	1 భా	1	4
డిటో	2 భా	1	0
సిద్ధార్థచరిత్ర		1	0
రఘుకులచరిత్ర		0	12
గురుగోవిందచరిత్ర		1	0
గణపతి	1 భా	1	0
డిటో	2 భా	1	0
రామచంద్రవిజయం		1	0
రామకృష్ణపరమహంస లైఫ్ అండ్ టీచింగ్స్		1	0
సౌందర్యతిలక		1	0
అహల్యాబాయి		1	0

		రు	అ
[illegible]		1	0
కృష్ణవేణి		1	0
హేమలత		1	0
ప్రహసనములు		0	8
Tit-Bits అను వినోదములు			
డిటో	1 భా	0	10
డిటో	2 భా	0	10
[illegible]	1 భా	1	0
డిటో	2 భా	1	0
సుధాశరచ్చంద్రము 800 పే॥		1	4
రాజస్థానకథావళి	1 భా	1	4
డిటో	2 ,,	1	4
[illegible] 800 పే॥		1	4
నానక్ చరిత్ర		0	12

డి టె క్టి వ్ న వ ల లు

		రు	అ
ఏది దారి?		0	12
[illegible]		0	12
అగ్గిరాముడు		0	12
[illegible]		0	12
[illegible]		0	12
[illegible]	1 భా	0	12
[illegible]	2 భా	0	12
[illegible]		0	12
[illegible]		0	12
మిస్. [illegible]		0	12
[illegible]		0	12
[illegible]		0	12
14 వ నెంబరు గది		0	12

		రు	అ
[illegible]		0	12
[illegible]		0	12
[illegible]		0	12
[illegible]		0	12
[illegible]	1 భా	0	12
[illegible]	2 భా	1	0
డిటో	3 భా	1	0
పై నవలలన్నియు [illegible]			
ఇంద్రజాలము		1	8
రక్త [illegible]		1	0
[illegible]	1 భా	1	0
డిటో	2 భా	1	0

నవలలు

కళాప్రపూర్ణ బ్రహ్మశ్రీ చిలకమర్తి లక్ష్మీనరసింహం పంతులుగారి

	రూ	అ		రూ	అ
కర్పూరమంజరి 1 భా	1	4	రాజరత్నం	1	0
డిటో 2 భా	1	4	కృష్ణవేణి	1	0
నవ్వులగని 1 భా	1	4	హేమలత	1	0
డిటో 2 భా	1	0	ప్రహసనమంజరి	0	8
సిద్ధార్థచరిత్ర	1	0	Tit-Bits అను వినోదములు		
రఘుకులచరిత్ర	0	12	డిటో 1 భా	0	10
గురుగోవిందచరిత్ర	1	0	డిటో 2 భా	0	10
గణపతి 1 భా	1	0	చమత్కారమంజరి 1 భా	1	0
డిటో 2 భా	1	0	డిటో 2 భా	1	0
రామచంద్రవిజయం	1	0	సుధాశరచ్చంద్రము 800 పే॥	1	4
రామకృష్ణపరమహంస లైఫ్ అండ్ టీచింగ్సు	1	8	రాజస్థానకథావళి 1 భా	1	4
			డిటో 2 ,,	1	4
సౌందర్యతిలక	1	0	శాపము 800 పే॥	1	4
అహల్యాబాయి	1	0	నానక్ చరిత్ర	0	12

డిటెక్టివ్ నవలలు

	రూ	అ		రూ	అ
నీవేనా?	0	12	వజ్రాపహరణము	0	12
అఘోరి	0	12	మృత్యుమందిరము	0	12
అగ్నిరాముడు	0	12	ఖాండవుడు	0	12
బకేపెండ్లి	0	12	శక్తికుమారి	0	12
సాహసికుడు	0	12	కన్నపుదొంగ 1 భా	0	12
భయంకరుడు 1 భా	0	12	పగటిచుక్క 2 భా	1	0
నరేంద్రుడు 2 భా	0	12	డిటో 3 భా	1	0
రివాల్వరు	0	12	పైమూడును వరుసగ చదివినచో కథ		
శాంతారాం యం. ఏ.	0	12	పూర్తియగును.		
మిస్. మధురిక	0	12	ఇంద్రజాలము	1	8
సర్క్యూలర్ రంగనాథన్	0	12	రక్తవాహిని	1	0
ఆనందభవనము	0	12	రమాసుందరి 1 భా	1	0
14 వ నెంబరు గది	0	12	డిటో 2 భా	1	0

శ్రీ సత్యనారాయణ బుక్ డిపో, రాజమహేంద్రి.